


www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శనివారం 3 ఫిబ్రవరి 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 06 సంచిక : 318 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## 15 రోజుల్లో 15 వేల కానిస్టేబుల్ పోస్టుల భర్తీ..



● 2లో

## కేసీఆర్ జీవితంలో మళ్లీ
# ఎప్పటికీ సీఎం కాలేడు

ప్రజా ప్రభుత్వాన్ని పడగొడితే ప్రజలు ఊరుకుంటారా!?
తెలంగాణ ఎవరి చేతుల్లో భద్రమో ఆలోచించండి
త్వరలోనే ప్రియాంక సమక్షంలో 500కు సిలిండర్
తెల్లకార్డుదారులందరికీ 200 యూనిట్ల కరెంటు
15 రోజుల్లో 15 వేల కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీ
ఇంద్రవెల్లి సభలో సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 2 (అక్షరం న్యూస్):**
తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చే ప్రయత్నం చేస్తే రాష్ట్ర ప్రజలు ఊరుకోరని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విపక్షాలను హెచ్చరించారు. అలాంటి ఆలోచన చేసిన వాళ్లను వేప చెట్లకు కట్టేసి, కొట్టి లాగుల్లో తొండలు వదలాలని యువతకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలుస్తామని, మరో ఆర్నెల్లలో కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతాడని కొంతమంది నేతలు ప్రగల్భాలు పలుకుతున్నారని ప్రస్తావిస్తూ, "ఎవడ్రా ప్రభుత్వాన్ని పడగొట్టేది? ఇది ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం.. ప్రజలు ఆశీర్వదించిన ప్రభుత్వం.. ప్రజల కోసం పని చేస్తున్న ప్రభుత్వం... ప్రభుత్వాన్ని పడగొడితే యువత చూస్తూ ఊరుకుంటారా?" అని ప్రశ్నించారు. శుక్రవారం ఆయన ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లిలో నిర్వహించిన తెలంగాణ పునర్నిర్మాణ సభలో పాల్గొన్నారు. సభకు






## ప్రతి పోలీస్‌స్టేషన్‌లో
# సైబర్ వారియర్స్

తెలంగాణలో 870 మంది
ఏ సమస్యలైనా వారికి చెప్పొచ్చు
మీడియా ప్రతినిధులే అంబాసిడర్లు
'సైబర్ క్రైమ్స్ అవగాహన'లో డీజీపీ



**హైదరాబాద్, ఫిబ్రవరి 2 (అక్షరం న్యూస్) :** తెలంగాణలో 870 మంది కానిస్టేబుళ్లను సైబర్ వారియర్స్‌గా తీర్చిదిద్దామని, రాష్ట్రంలోని ప్రతి పోలీస్‌స్టేషన్‌లో ఒక సైబర్ వారియర్ ఉన్నాడని, సైబర్ నేరాలకు సంబంధించిన ఏ సమస్యలైనా వారితో చెప్పుకోవచ్చని డీజీపీ రవిగుప్తా వెల్లడించారు. హైదరాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో శుక్రవారం తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో క్రైమ్ రిపోర్టర్లకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించేందుకు వర్క్‌షాపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీజీపీ రవిగుప్తా మాట్లాడుతూ.. మీడియా ప్రతినిధులే సైబర్ అంబాసిడర్లని అభివర్ణించారు.వారి ద్వారానే సైబర్ నేరాలపై ప్రజల్లో బాగా అవగాహన పెరుగుతుందని చెప్పారు. కేవలం స్వీయ అవగాహన ద్వారానే 60 శాతం సైబర్ నేరాలను


## 350కు పైగా ఎంపీ సీట్లను
# బీజేపీ గెలవబోతోంది

### పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 2 (అక్షరం న్యూస్) :**
పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ 350కు పైగా ఎంపీ సీట్లను గెలవబోతోందని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ అన్నారు. బీజేపీ కార్యాలయంలో ఆయన శుక్రవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. ఆరు గ్యారంటీల అమలుపై కాంగ్రెస్ చేతులెత్తేసిందన్నారు. రైతుబంధు 15వేలు ఇస్తారా? ఇవ్వరా? కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీల కాదు.. తెలంగాణ ప్రజల ఏకైక గ్యారంటీ ప్రధాని మోదీ అని తెలిపారు. ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం ప్రత్యామ్నాయం చూపాలని కోరారు. ఆదాయం లేక ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వంద రోజులు.. ఎన్నికల కోడ్ పేరుతో ప్రభుత్వం గ్యారంటీలను తప్పించే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. అలా చేస్తే కాలం ప్రభుత్వాన్ని ప్రజలు తప్పిస్తారన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావటం కల్ల అని బండి సంజయ్ ఎద్దేవా చేశారు.

**బండి సంజయ్, ఈటల మధ్య సయోధ్య**

ఎంపీ బండి సంజయ్, మాజీమంత్రి ఈటల రాజేందర్‌తో బీజేపీ సంస్థాగత ప్రధానకార్యదర్శి చంద్రశేఖర్ తివారి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి పాల్గొన్నారు. గత కొంతకాలంగా ఈటల, బండి సంజయ్ ఎడమోహం పెడమోహంగా ఉంటున్నారు. ఇద్దరి మధ్య చంద్రశేఖర్ తివారీ సయోధ్య కుదిర్చే ప్రయత్నం చేస్తున్నారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో విభేదాలను పక్కన పెట్టే ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది.



## చంద్రబాబు, వైఎస్‌తోనే కాలేదు

వారి శిష్యులైన మీతోటి ఏమైతది?
బీఆర్ఎస్‌ను భూస్థాపితం చేయడం అసాధ్యం
మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్



2లో..

## ఈ నెల 4న తెలంగాణ
# కేబినెట్ భేటీ

బడ్జెట్ సమావేశాలపై చర్చ!



## లోక్‌సభ ఎన్నికల్లో అక్రమాలకు
# కాషాయ పార్టీ స్కెచ్

అరవింద్ కేజ్రీవాల్




# రైల్వే ఉద్యోగాలన్నీ ఉత్తరాది వారికే!



# 15 మంది బలైనా స్పందించరా ?

-ప్రజాభవన్ ముందే ఆటో తగలబెట్టుకున్నా కనికరించరా?
-ఉపాధి కోల్పోయిన ఆటోడ్రైవర్లకు నెల నెలా రూ. 10 వేలు ఇవ్వాలి
-మృతుల కుటుంబాలకు10 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి
-సీఎంకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ లేఖ

**హైదరాబాద్, ఫిబ్రవరి 2 (అక్షరం న్యూస్) :**
ఆటోడ్రైవర్ల ఆత్మహత్యలకు ఇకనైనా అడ్డుకట్ట వేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు డిమాండ్ చేశారు. 15 మంది ఆత్మహత్య చేసుకున్నా ప్రభుత్వం స్పందించదా? అని మండిపడ్డారు. పూట గడవక ఓ ఆటోడ్రైవర్ ఆటోను ప్రజాభవన్ ముందే తగలబెట్టుకున్నా కనికరించరా? అని నిలదీశారు. వెంటనే ప్రభుత్వం స్పందించాలని, ప్రతి ఆటోడ్రైవర్ కుటుంబానికి




మిగతా 2లో..

# సైబర్ నేరగాళ్లు కొత్త దందా

## జాగ్రత్తగా ఉండాలని సజ్జనార్ హెచ్చరిక

**హైదరాబాద్, ఫిబ్రవరి 2 (అక్షరం న్యూస్) :**
సైబర్ నేరగాళ్లు కొత్త నేరాలకు తెరలేపారని, ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలని తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ ఎండీ సజ్జనార్ హెచ్చరించారు. పార్సిళ్ల పేరుతో వారు మోసాలకు పాల్పడుతున్నారన్నారు.
దర్యాప్తు సంస్థల పేరుతో సైబర్ నేరగాళ్లు కొత్త దందాను మొదలెట్టారని మీ పేరిట ఫెడెక్స్‌లో డ్రగ్స్ పార్సిల్ ఉందంటూ బెదిరింపులకు దిగుతున్నారని హెచ్చరించారు.నకిలీ ఐడీ కార్డులు, పార్సిళ్ల ఫొటోలను వాట్సాప్ చేసి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. భయపడినవారి నుంచి అందినకాడికి దండుకుంటున్నారని హెచ్చరించారు. ఇలాంటి మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ పార్శిల్ అనగానే భయపడిపోయి అడిగినంత డబ్బులు సమర్పించుకోవద్దన్నారు



# కేసీఆర్ జీవితంలో మళ్లీ ఎప్పటికీ సీఎం కాలేడు

ముందు కేస్లాపూర్ నాగోబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మహిళా సంఘాల ప్రతినిధులతో మాట్లాడారు. ఇంద్రవెల్లి అమరవీరులకు నివాళులు అర్పించి, స్మృతివనం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రేవంత్‌రెడ్డి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఇంద్రవెల్లి అమర వీరుల స్థూపం సాక్షిగా ఆదిలాబాద్ జిల్లాను దత్తత తీసుకుంటామని ప్రకటించారు. గతంలో ఇచ్చిన మాట ప్రకారమే ఇంద్రవెల్లి గడ్డ నుంచే అభివృద్ధికి శ్రీకారం చుట్టామని తెలిపారు.

ఆనాడు తప్పిదం జరిగింది

సమైక్యాంధ్ర పాలకులు 1981లో అమాయక ఆదివాసీ బిడ్డలను తుపాకీలతో కాల్చి చంపుతుంటే, నాటి తెలంగాణ నేతలందరం నిస్సహాయులై చేతులు ముడుచుకుని కూర్చున్నామని, నాడు జరిగిన తప్పుకు మన్నించాలని రేవంత్ విజ్ఞప్తి చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో ఆదివాసీ బిడ్డలను గుండెల్లో పెట్టి చూసుకుంటామని గతంలోనే మాటిచ్చామని గుర్తుచేశారు. నాడు అమరులైన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లతోపాటు ఇళ్లు కట్టుకునేందుకు రూ.5లక్షల నిధులు మంజూరు చేస్తామన్నారు. సమైక్య రాష్ట్రంలో జరిగిన పొరపాట్లను సరిదిద్దేందుకే సోనియా తెలంగాణ ఇచ్చారని చెప్పారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో ఏనాడైనా అడవిబిడ్డల కోసం ఇంద్రవెల్లి అమరవీరుల గురించి ఆలోచించారా?అని రేవంత్ ప్రశ్నించారు. చెరుకు తోటలో అడవి పందులు పడ్డట్లుగా బీఆర్ఎస్ నేతలు పదేళ్ల పాటు రాష్ట్రాన్ని విధ్వంసం చేశారన్నారు. కేసీఆర్ నాయకత్వంలో ఏడు లక్షల కోట్ల రూపాయలు అప్పు తెచ్చారని, అందులో ఎప్పుడో కట్టిన కడెం ప్రాజెక్టు మరమ్మతులకు, సదర్మాట్ ప్రాజెక్టు నిర్మాణానికి డబ్బులు ఇవ్వడానికి చేతులు రాలేదని ప్రస్తావించారు. అడవి బిడ్డలు నివసించే గూడేలకు రోడ్లు వేశారా? రూ.40వేల కోట్లతో చేపట్టిన మిషన్ భగీరథ నుంచి తాగునీరు ఏమైనా అందించారా?అని ప్రశ్నించారు. అదే చేస్తే తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రూ.60 కోట్లు ఇవ్వాల్సిన అవసరం ఎందుకు వచ్చిందని అడిగారు. ట్రైకార్ ద్వారా తరగతి గదుల నిర్మాణానికి రూ.10 కోట్లు మంజూరు చేశామని చెప్పారు. ఏ రోజైనా ఆదివాసీ బిడ్డల సంక్షేమం గురించి కేబినెట్‌లో సమీక్షించారా? అని ప్రశ్నించారు. ఎంత సేపు నీ బిడ్డలు, ఫాంహౌజ్ కట్టుకోవాలనే ధ్యాస తప్ప ప్రజల గురించి ఆలోచించలేదన్నారు. గత ప్రభుత్వం పది సంవత్సరాలు ఉద్యోగాలు ఇవ్వక పోవడంతో తాము ఒకేసారి ఏడువేల మంది స్టాఫ్ నర్సుల ఉద్యోగాలను ఇచ్చామని చెప్పారు. నిరుద్యోగ యువత ఇబ్బందుల్లో ఉంటే కోర్టు కేసులను పరిష్కరించకుండా కేసీఆర్ సర్కారు నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా15 రోజుల్లోనే 15 వేల కానిస్టేబుల్ పోస్టులను భర్తీ చేస్తామన్నారు. ఎవరి చేతుల్లో తెలంగాణ భద్రంగా ఉంటుందో ప్రజలే ఆలోచించాలని రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు.

కేసీఆర్ పాపాల భైరవుడు

కేసీఆర్ జీవితంలో మళ్లీ ఎప్పటికీ ముఖ్యమంత్రి కాలేరని రేవంత్ అన్నారు. నిత్యానందస్వామి మాదిరిగా ఒక దీవిని కొనుక్కొని రాజుగా ప్రకటించుకోవాలని కేసీఆర్‌కు సూచించారు. గిరిజనులను, మహిళలను, మైనార్టీలను, దళితులను నిలువు దోపిడీచేసిన కేసీఆర్ మళ్లీ పదవి కోసం ప్రయత్నాలు చేస్తున్నారని, ఆరు ఏడు సీట్లను గెలిపించుకుని మోదీకి అమ్ముకుందామని పథకం వేశారని ఆరోపించారు. ఇక్కడ ఎంపీలను గెలిపించుకుని ఢిల్లీకి వెళ్లి మోదీకి అమ్ముకోవడం కేసీఆర్‌కు అలవాటైన వ్యవహారమేనని చెప్పారు. దేశంలో రెండే కూటములు ఉన్నాయని ఇండియా కూటమిలోకి కేసీఆర్‌ను రానిచ్చే ప్రసక్తే లేదన్నారు. బీఆర్ఎస్ ఇంటి మీది పిట్ట కాంగ్రెస్ ఇంటి మీద వాలినా కాల్చిపడేస్తామని స్పష్టం చేశారు. పేదవాడి ఖాతాలో రూ.15 లక్షలు, పేదలకు ఇళ్లు, ఏటా రెండు కోట్ల ఉద్యోగాలని చెప్పిన మోదీ ఎవరికి ఇచ్చారో చెప్పాలన్నారు. ఆదివాసీ బిడ్డ సోయం బాపురావుకు కనీసం మంత్రి పదవి కూడా ఇవ్వలేదని ప్రస్తావించారు. మోదీ, కేడీ ఇద్దరూ కలిసి కాంగ్రెసను అడ్డుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. ఆదిలాబాద్‌ను దత్తత తీసుకుని అభివృద్ధి చేయడంతో పాటు వర్సిటీ ఏర్పాటు బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని చెప్పారు. రాష్ట్రంలో 2లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు. రాహుల్ ప్రధాని కావాలంటే ఆదిలాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండాను ఎగుర వేయాలని పిలుపునిచ్చారు.

ఇంద్రవెల్లి జనసంద్రం

సభకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా నుంచి భారీగా జనం తరలివచ్చారు. పార్టీ శ్రేణుల్లో జోష్ నెలకొంది. మధ్యాహ్నం 1.30గంటలకు ప్రత్యేక హెలిక్యాప్టర్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, కొండ సురేఖ, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, వెంకట్‌రెడ్డి కోమట్‌రెడ్డిలు నాగోబా ఆలయానికి చేరుకున్నారు. కేస్లాపూర్ నాగోబా ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళ సంఘాలతో ప్రత్యేకంగా సమావేశమై మేస్రం వంశీయుల ఆశీస్సులు తీసుకున్నారు. ఇంద్రవెల్లి అమరవీరుల స్మృతివనం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. సభా వేదిక పైనుంచే రేవంత్ గంట కొట్టి పార్లమెంట్ ఎన్నికల శంఖారావాన్ని పూరించారు. సాయంత్రం 4 గంటల వరకు రేవంత్ కోసం ఎండలో ప్రజలు ఓపికగా ఎదురు చూశారు. సీఎం ఆలస్యంగా రావడంతో ఈలోగా భట్టి, సీతక్కలు ప్రసంగించారు.

త్వరలోనే రూ.500కుగ్యాస్ సిలిండర్

ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు కూడా పూర్తి కాకుండానే ఆరు గ్యారెంటీలను అమలు చేయలేదంటూ విపక్ష నేతలు పిల్లి శాపనార్థాలు పెడుతున్నారని రేవంత్ ఎద్దేవా చేశారు. త్వరలోనే లక్ష మంది మహిళలతో సభను ఏర్పాటు చేసి, ప్రియాంకగాంధీ చేతుల మీదుగా రూ.500కే గ్యాస్ సిలిండర్లను అందజేస్తామని ప్రకటించారు. తెల్లరేషన్ కార్డు ఉన్న వారందరికీ నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్‌ను ఇచ్చే బాధ్యతను తమ ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. గత ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకాన్ని నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. ప్రగతిభవన్ పేరు మీద పెద్ద గడీలను నిర్మించుకుని కష్టాలు చెప్పుకునేందుకు గద్దరన్న వెళ్తే ఎర్రటి ఎండలో 3 గంటల పాటు గేటు వద్ద నిల్చోబెట్టిన పాపం కేసీఆర్‌దని చెప్పారు. బీఆర్ఎసకు గద్దరన్న ఉసురే తగిలిందని, ఎన్నికల్లో ప్రజలు బొక్కలు విరగొట్టి గుణపాఠం చెప్పారని వ్యాఖ్యానించారు. తుమ్మిడిహెట్టి, సదర్మాట్ ప్రాజెక్టులను నిర్మించడంతో పాటు కడెం ప్రాజెక్టుకు మరమ్మతులు చేపడతామని ప్రకటించారు. రాష్ట్రంలో నీళ్ల కోసం ఇంకా బావులు తవ్వుకుంటున్నారని, ఎక్కడ కోటి ఎకరాలకు నీళ్లిచ్చారో కేసీఆర్ చెప్పాలని నిలదీశారు.

# రైల్వే ఉద్యోగాలన్నీ ఉత్తరాది వారికే!

### రాత పరీక్షలన్నీ హిందీ, ఇంగ్లిష్‌లోనే
### తెలుగు యువతకు తీవ్ర అన్యాయం
### ఎంత మొత్తుకున్నా స్పందించని కేంద్రం

**హైదరాబాద్, ఫిబ్రవరి 2 (అక్షరం న్యూస్) :**

రైల్వే ఉద్యోగాల భర్తీలో కేంద్ర ప్రభుత్వం చాలా ఏండ్ల నుంచి తెలుగు రాష్ట్రాల యువతకు తీవ్ర అన్యాయం చేస్తున్నది. దేశంలో అత్యుతున్నత సర్వీసులైన ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ లాంటి ఉద్యోగాల భర్తీకే 13 ప్రాంతీయ భాషల్లో రాత పరీక్షలు నిర్వహిస్తుంటే.. రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు (ఆర్ఆర్‌బీ)ల ద్వారా భర్తీచేసే ఉద్యోగాలకు మాత్రం కేవలం ఇంగ్లిష్, హిందీ భాషల్లోనే పరీక్షలు నిర్వహిస్తున్నారు. దీంతో ఆ ఉద్యోగాలన్నీ ఉత్తరాదివారికే లభిస్తున్నాయి. రైల్వే ఉద్యోగాల్లో స్థిరపడాలన్న తెలుగు యువత ఆశలు నెరవేరడం లేదు. దీనిపై ఎన్ని విజ్ఞప్తులు చేసినా కేంద్ర ప్రభుత్వం గానీ, రైల్వే శాఖ మంత్రి గానీ పట్టించుకున్న పాపాన పోలేదు.

అసిస్టెంట్ లోకో పైలెట్ల భర్తీకి భారీ నోటిఫికేషన్

దేశవ్యాప్తంగా అన్ని రైల్వే జోన్ల పరిధిలోని ఆర్ఆర్‌బీల ఆధ్వర్యంలో 5,696 అసిస్టెంట్ లోకో పైలెట్ ఉద్యోగాల భర్తీకి ఇటీవల భారీ నోటిఫికేషన్ విడుదల చేశారు. డిప్లొమా, ఇంజినీరింగ్ లాంటి టెక్నికల్ విద్యలు నేర్చుకున్న నిరుద్యోగ యువతను ఈ పోస్టుల్లో భర్తీ చేయనున్నట్టు నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. వీటిలో దాదాపు 750 పోస్టులు సికింద్రాబాద్ ఆర్ఆర్‌బీ పరిధిలో భర్తీ చేయనున్నారు. మెరిట్‌తోపాటు కంప్యూటర్ బేస్డ్ టెస్టులు, ఇంటర్వ్యూల ద్వారా ఈ పోస్టులను భర్తీ చేయనున్నప్పటికీ అసలైన రాత పరీక్షలను మాత్రం హిందీ, ఇంగ్లిష్‌లోనే నిర్వహిస్తున్నారు. అంటే హిందీ, ఇంగ్లిష్ భాషలు నేర్చుకున్నవారికే ఆర్ఆర్‌బీ ప్రాధాన్యమిస్తున్నది. దేశంలోని ఎన్నో మాతృ భాషలు ఉన్నప్పటికీ తప్పనిసరిగా హిందీ, ఇంగ్లిష్ భాషలను నేర్చుకోవాల్సిన పరిస్థితిని కల్పిస్తున్నది. తద్వారా దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని తెలంగాణ, ఏపీ యువతకు రైల్వే ఉద్యోగాలు ఎన్నటికీ లభించవని కేంద్ర ప్రభుత్వం చెప్పకనే చెప్తున్నది.

అంతా కేంద్రం చేతుల్లోనే: అరుణ్‌కుమార్ జైన్

ప్రస్తుతం దేశవ్యాప్తంగా మొత్తం 19 రైల్వే జోన్లు ఉన్నాయి. వాటిలో 21 ఆర్ఆర్‌బీలు పని చేస్తున్నాయి. రైల్వే ఉద్యోగాల భర్తీకి ఈ బోర్డులన్నీ కేవలం హిందీ, ఇంగ్లిష్ భాషల్లోనే పరీక్షలు నిర్వహిస్తున్నాయి. దీంతో కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ఎక్కడ రైల్వే ఉద్యోగాలను భర్తీ చేసినా అవన్నీ ఉత్తరాదివారికే దక్కుతున్నాయి. తెలుగు యువతకు తీవ్ర అన్యాయం జరుగుతున్నది. దీనిపై దక్షిణ మధ్య రైల్వే జోనల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్‌ను 'నమస్తే తెలంగాణ' ప్రశ్నించగా.. రైల్వే ఉద్యోగ పరీక్షలను తెలుగులో నిర్వహించే అంశం కేంద్రం చేతుల్లోనే ఉంటుందని చెప్పారు. ఈ విషయాన్ని తప్పకుండా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. దీంతో ప్రస్తుతం అసిస్టెంట్ లోకో పైలెట్ ఉద్యోగాల భర్తీకి సంబంధించిన రాత పరీక్షలను తెలుగులో రాసేందుకు అనుమతించాలన్న డిమాండ్లు గట్టిగా వినిపిస్తున్నాయి. అయినా రైల్వే బోర్డు మాత్రం దిగిరావడం లేదు. దీనిపై తెలుగు ఎంపీలు, ఎమ్మెల్యేలు, రాజకీయ నాయకులు వెంటనే స్పందించి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని చాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# 15 మంది బలైనా స్పందించరా ?

రూ.10 వేలు ఆర్థికసాయం అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డికి ఆయన బహిరంగ లేఖ రాశారు. ఆ లేఖ సారాంశం యథావిధిగా.. 'ప్రజాపాలన తెస్తామని అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చిన మీ ప్రభుత్వం ప్రజావ్యతిరేకిగా మారిపోయింది. అనాలోచిత విధానాలతో, ఒక హామీ అమలుచేసే హడావుడిలో మరో వర్గాన్ని తీవ్రంగా దెబ్బతీస్తున్న తీరు మీ పాలన వైఫల్యాన్ని కండ్లకు కడుతున్నది. అందుకు నిదర్శనమే.. రోజురోజుకూ తీవ్రమవుతున్న ఆటోడ్రైవర్ల సంక్షోభం. గత పదేండ్లు తెలంగాణలో సబ్బండ వర్గాలు సంతోషంగా ఉంటే.. మీ 55 రోజుల పరిపాలనలోనే అనేక వర్గాలు ఆగమవుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నిరుపేద బడుగు, బలహీనవర్గాలకు చెందిన ఆటోడ్రైవర్లు రోడ్డున పడ్డారు. ఇంతకాలం చెమటోడ్చి తమ కుటుంబాలను పోషించుకున్న ఆటోడ్రైవర్ల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. అన్నమో రామచంద్రా అంటూ ఆవేదన చెందుతున్నారు.

15 మంది ఆటోడ్రైవర్ల ఆత్మహత్య

ఆటోలకు గిరాకీ లేకపోవడంతో కుటుంబాలను ఎలా పోషించుకోవాలో తెలియక ఇటీవలి కాలంలో ఏకంగా 15 మంది ఆటోడ్రైవర్లు రాష్ట్రవ్యాప్తంగా ఆత్మహత్యలు చేసుకున్నారు. అంటే.. పరిస్థితి ఎంత చేజారిపోయిందో అర్థమైపోతున్నది. ఆటోలు ఎకే వాళ్లు లేక కుటుంబం గడవని పరిస్థితిని ఎదురొంటున్నారు. పిల్లల ఫీజులు ఎలా చెల్లించాలో అర్థంకాక మానసిక వేదన అనుభవిస్తున్నారు. కిరాయి ఆటోలు నడుపుకునే డ్రైవర్ల పరిస్థితి మరింత దుర్భరం. అద్దెకు తెచ్చిన ఆటో కిరాయి పైసలు కూడా రాకపోవడంతో.. ఇక బతుకు బండిని లాగేదెలా? అని లక్షల మంది ఆందోళనలో ఉన్నారు. అప్పు తెచ్చి ఆటోలు కొని నడుపుతున్న డ్రైవర్ల పరిస్థితి చెప్పాల్సిన అవసరం లేదు. ఇవన్నీ ఒక ఎత్తయితే గురువారం ఒక గిరిజన ఆటోడ్రైవర్ సోదరుడు బేగంపేటలోని ప్రజాభవన్ ముందు తనకు ఇంతకాలం బువ్వపెట్టిన ఆటోను చేతులారా తగలబెట్టుకున్న సంఘటన చూసి రాష్ట్రంలోని ప్రతి ఒకరి గుండె బరువెకింది. ఆత్మహత్య చేసుకున్న ఆటోడ్రైవర్ల కుటుంబాలు దికుతోచని పరిస్థితిని ఎదురొంటున్నాయి. సమస్య తీవ్రరూపం దాలుస్తున్న తరుణంలోనే మా పార్టీ కార్మిక విభాగం ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక కమిటీని వేశాం. ఆటోసంఘాలు, డ్రైవర్లతో వ్యక్తిగతంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నాం. వాటన్నంటినీ ఒక నివేదిక రూపంలో తయారుచేసి మా పార్టీ కార్మిక విభాగం ఆధ్వర్యంలో ప్రభుత్వానికి పంపించాం. కానీ ఇప్పటివరకు మీ ప్రభుత్వం దానిపై స్పందించిన పాపాన పోలేదు.6.50 లక్షల మంది ఆటోడ్రైవర్ల పక్షాన..

అన్నం పెట్టిన ఆటో ఆకలి మంటల్లో కాలిపోయిన ఉదంతాన్ని చూసిన తరువాతైనా.. పరిస్థితి తీవ్రతను ప్రభుత్వం అర్థం చేసుకోవాలని, 6.50 లక్షల మంది ఆటోడ్రైవర్ల పక్షాన కోరుతున్నాను. మీ అనాలోచిత విధానాల వల్ల రెండు నెలలుగా ఉపాధి లేక రోడ్డున పడ్డ ఆటోడ్రైవర్ల కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదే. అందుకే రాష్ట్రంలో ఉన్న ఆరున్నర లక్షల మంది డ్రైవర్లకు ప్రతి నెల రూ.10 వేల చొప్పున ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలని బీఆర్ఎస్ పక్షాన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. 15 మంది ఆటోడ్రైవర్ల ఆత్మహత్యలకు కారణమైన ప్రభుత్వం వెంటనే వారి కుటుంబాలను ఆదుకునేందుకు ఒక్కో కుటుంబానికి రూ.10 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని కోరుతున్నాను.

ఫొటోలకే రాహుల్‌గాంధీ పోజులు

ఎన్నికల ప్రచారం సందర్భంగా రాహుల్‌గాంధీ ఆటోలో ప్రయాణిస్తూ డ్రైవర్ల సమస్యలు తనకు తెలుసు అంటూ ఫొటోలకు పోజులిచ్చారు. ఆటోడ్రైవర్లతో సమావేశం పేరిట సీఎం రేవంత్‌రెడ్డి మీడియాలో వార్తలకు చూపిన తాపత్రయం, వారి సమస్య పరిషారానికి చూపలేదు. ఈ సమావేశం తర్వాత ఆటోడ్రైవర్ల సమస్యలపై ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటో తెలియజేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఆటోడ్రైవర్లను విస్తృతంగా వాడుకున్న కాంగ్రెస్ పార్టీ, తీరా గట్టెకాక వారి జీవితాలతో ఇలా చెలగాటమాడటం అత్యంత దుర్మార్గమైన చర్య. ప్రజాభవన్ అని పేరు మారిస్తే సరిపోదు. ఆచరణలో చిత్తశుద్ధి ఉంటేనే ప్రజలు హర్షిస్తారు. ప్రజల సమస్యలు విని పరిషరిస్తామని ఆర్భాటపు ప్రకటనలు చేసిన ప్రజాభవన్ ముందే ఆటోకు ఒక డ్రైవర్ నిప్పుపెట్టుకున్నా.. సీఎం ఇప్పటివరకు స్పం దించకపోవడం దురదృష్టకరం. అందుకే ప్రధాన ప్రతిపక్షంగా ప్రజల గొంతుక వినిపిస్తున్నాం. ఆటోడ్రైవర్లను అన్నివిధాలా ఆదుకోవాలని మా పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. లేకపోతే ఆరున్నర లక్షల మంది ఆటోడ్రైవర్లతో కలిసి ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తాం. ప్రభుత్వం మెడలు వంచి ఆటోడ్రైవర్లకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తాం' అని పేర్కొన్నారు.

క్రెడిట్ కొట్టేయడం కాంగ్రెస్‌కు అలవాటే: కేటీఆర్

'ఇప్పటికే 7 వేల ఉద్యోగాలిచ్చాం.. 15 రోజుల్లో 15 వేల కానిస్టేబుల్ ఉద్యోగాలను భర్తీ చేసే బాధ్యతను మా మంత్రివర్గం తీసుకుంటుంది' అన్న సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై కేటీఆర్ ఫైర్ అయ్యారు. ఎక్స్ వేదికగా సీఎం రేవంత్‌ది తప్పుడు ప్రచారమని తిప్పికొట్టారు. '6,956 స్టాఫ్‌నర్సులు, 15,750 పోలీస్ కానిస్టేబుళ్ల రిక్రూట్‌మెంట్‌ను కేసీఆర్ ప్రభుత్వం పూర్తిచేసింది. ఎన్నికల కోడ్ కారణంగా ఫలితాలను విడుదల చేయలేకపోయాం. రిక్రూట్‌మెంట్‌తో ఏమాత్రం సంబంధం లేని కాంగ్రెస్ ప్రభుత్వం అంతా తామే చేశామని ప్రజలను మోసం చేయాలనుకుంటున్నది. మరి సిగ్గులేకుండా కొత్త సీఎం నోటి నుంచి ఇలాంటి అవాస్తవాలు మాట్లాడటం సిగ్గుచేటు. క్రెడిట్ కొట్టేయడంలో చోర్ కాంగ్రెస్ పార్టీకి ఇది మొదటిసారికాదు. చివరిది కూడా కాదు' అని రేవంత్‌పై వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

## హైదరాబాద్ లో జార్ఖండ్ ఎమ్మెల్యేలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 2 (అక్షరం న్యూస్) :**

జారండ్ కొత్త ముఖ్యమంత్రిగా చంపై సోరెన్ బాధ్యతలు స్వీకరించార ఆయన ఈ నెల అయిదో తేదిన అక్కడ అసెంబ్లీలో బల పరీక్షను ఎదుర్కొనున్నారు.. ఈ నేపథ్యంలో ఎంఎంఎం , కాంగ్రెస్ కు చెందిన 43 మంది ఎమ్మెల్యేలతో చంపై క్యాంప్ రాజకీయాలకు తెరతీశారు.. అధికార జెఎంఎం కూటమిలో కాంగ్రెస్ కూడా ఉండటంతో ఎమ్మెల్యేలను హైదరాబాద్ క తరలించారు.. ఎమ్మెల్యేలు బేగంపేట్ ఎయిర్ పోర్టులో దిగారు. రెండు ప్రత్యేక విమానాల్లో బేగంపేట్ కు చేరుకున్నారు. జార?ండ్ ఎమ్మెల్యేలు వీరికి తెలంగాణ కాంగ్రెస్ నేతలు, మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జీ దీపదాస్ మున్షీ స్వాగతం పలికారు.అనంతరం జార?ండ్ ఎమ్మెల్యేలను బేంగపేట్ నుంచి శామీర్ పేట్ లోని రిసార్ట్స్ కు తరలించారు. శామీర్ పేట్ లోని లియోనియో హెూటల్, గచ్చిబౌలిలోని ఎల్లా హెూటల్లో జార?ండ్ ఎమ్మెల్యేలకు వసతి ఏర్పాటు చేశారు. కాగా, ఇక్కడకు వచ్చిన ఎమ్మెల్యేలు చేజారకుండా కాంగ్రెస్ పార్టీ భాధ్యతలు తీసుకుంది. ఈ క్యాంప్ కు మంత్రి పొన్నం ప్రభాకర్, సంపత్ కుమార్ లకు కోఆర్డినేషన్ బాధ్యతలు అప్పగించారు.

### ఈ నెల 4న తెలంగాణ

# కేబినెట్ భేటీ

ఈ నెల 4వ తేదీన తెలంగాణ కేబినెట్ సమావేశం కానుంది. రాష్ట్ర బడ్జెట్ సమావేశాల నిర్వహణతో పాటు కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీల్లోని రెండు స్కీమ్‌ల అమలుపై ఈ భేటీలో చర్చించనున్నారు. ఈ సమావేశంలోనే రాష్ట్ర బడ్జెట్ సమావేశాల నిర్వహణ తేదీని అధికారికంగా నిర్ణయించనున్నారు. ఈ నెల 8వ తేదీ నుంచి రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. 9వ తేదీన గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానం చేయనున్నారు.

ఇక 10వ తేదీన ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టనున్నట్లు తెలుస్తోంది. 11వ తేదీ ఆదివారం సెలవుదినం వదిలేస్తే.. 12వ తేదీ నుంచి ఐదు రోజుల పాటు బడ్జెట్ సమావేశాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది.

# ప్రతి పోలీస్‌స్టేషన్‌లో సైబర్ వారియర్స్

అరికట్టవచ్చని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (టీ4సీ) ఇప్పటివరకు 1930 ఫోన్ నంబర్ ద్వారా వచ్చిన 90వేలకు పైగా కాల్స్‌ను నిర్వహించి.. ఎంతోమంది బాధితులకు బాసటగా నిలిచిందని కొనియాడారు. సరికొత్తగా రోజుకొక కొత్త రూపంలో నమోదవుతున్న సైబర్ నేరాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్, ఏడీజీ శిఖాగోయెల్ పిలుపునిచ్చారు. సైబర్ సెక్యూరిటీ బ్యూరో ద్వారా ఇప్పటివరకు రూ.128 కోట్లు ఫ్రీజ్ చేశామని, రూ.8 కోట్లను బాధితులకు అప్పగించామని ఆమె వెల్లడించారు. ఈ వర్క్‌షాపులో సైబర్ నేరాలు జరుగుతున్న తీరు, డార్క్‌వెబ్ మోసాలు, ఏఐ పోకడలు, అప్రమత్తంగా ఉండాల్సిన తీరును సైబర్ నిపుణుడు సన్నీ క్షుణ్ణంగా వివరించారు. కార్యక్రమంలో సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఎస్పీలు దేవేందర్‌సింగ్, విశ్వజిత్, డీసీపీ ప్రసాద్ పాల్గొన్నారు.

### లోక్‌సభ ఎన్నికల్లో అక్రమాలకు

# కాషాయ పార్టీ స్కెచ్

ప్రపంచంలో అతిపెద్ద పార్టీ చండీఘఢ్ మేయర్ ఎన్నికల్లో ఓట్ల చోరీకి తెగబడిందని బీజేపీపై ఢిల్లీ సీఎం, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ విరుచుకుపడ్డారు. మేయర్ ఎన్నికల్లో బీజేపీ అక్రమాలను నిరసిస్తూ శుక్రవారం ఢిల్లీలో ఆప్ నిర్వహించిన ర్యాలీని ఉద్దేశించి కేజ్రీవాల్ మాట్లాడారు. రానున్న లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లోనూ గందరగోళం సృష్టించేందుకు బీజేపీ వెనుకాడదని ఆరోపించారు.

చండీఘఢ్ మేయర్ ఎన్నికల్లో ఓట్లు దొంగిలిస్తూ ప్రపంచంలో అతిపెద్ద రాజకీయ పార్టీ పట్టుబడిందని ఎద్దేవా చేశారు. అక్రమాలకు పాల్పడుతూ బీజేపీ నేతలు వీడియోకు అడ్డంగా దొరికారని అన్నారు. బీజేపీ కార్యకర్తను ప్రిసైడింగ్ అధికారిగా నియమించారని అన్నారు. మేయర్ ఎన్నికల్లోనే అవకతవకలకు పాల్పడిన బీజేపీ ఇక అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో ఎలా వ్యవహరిస్తుందో ఊహించుకోవచ్చని చెప్పారు.

బీజేపీ దేశ ప్రజాస్వామ్యానికి ముప్పని హెచ్చరించారు. కాగా చండీఘఢ్ మేయర్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి మనోజ్ సోంకర్‌కు 16 ఓట్లు పోలవగా, ఆప్ అభ్యర్థి కుల్దీప్ కుమార్‌కు 12 ఓట్లు వచ్చాయి. 8 ఓట్లు చెల్లుబాటు కాలేదని ప్రకటించారు. ప్రిసైడింగ్ అధికారి బ్యాలెట్ పేపర్లను బీజేపీకి అనుకూలంగా తారుమారు చేశారని ఆప్ ఆరోపిస్తోంది.

# చంద్రబాబు, వైఎస్‌తోనే కాలేదు

కొత్తపల్లి, ఫిబ్రవరి 2: బీఆర్ఎస్‌ను భూస్థాపితం చేయడం చంద్రబాబు, వైఎస్సార్ వల్లనే కాలేదని, వారి శిష్యులైన రేవంత్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో ఏమవుతుందని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఎస్టీ సెల్ నాయకులతో శుక్రవారం కొత్తపల్లి మండలం చింతకుంటలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. వినోద్‌కుమార్ మాట్లాడుతూ.. పోడు భూములకు పట్టాలు, తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని చెప్పారు.తెలంగాణ ఉద్యమంలో బంజారాలు ముందున్నారని, వారి అభివృద్ధి కోసం కేసీఆర్ 10% రిజర్వేషన్లు కల్పిస్తే, కేంద్రం కుట్రపూరితంగా అడ్డకున్నదని విమర్శించారు. అబద్ధాల పునాదుల మీద కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని ప్రజలకు చేరవేయడంలో నాయకులు విఫలమయ్యారని పేర్కొన్నారు. కాంగ్రెస్ హామీలు నెరవేర్చకుంటే ప్రజల పక్షాన పోరాటం చేస్తామని స్పష్టంచేశారు. తెలంగాణలో కేసీఆర్ ఇచ్చిన 1,60,083 మంది ఉద్యోగులకు రేవంత్‌రెడ్డి గత రెండు నెలలుగా వేతనాలు వేస్తున్నారో లేదో చెప్పాలని సవాల్ చేశారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఎగిరేది బీఆర్ఎస్ జెండాయేనని ధీమా వ్యక్తంచేశారు.

# 15 రోజుల్లో 15 వేల కానిస్టేబుల్ పోస్టుల భర్తీ..

**హైదరాబాద్, ఫిబ్రవరి 2 (అక్షరం న్యూస్) :**

తెలంగాణలో నిరుద్యోగులకు సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం 15 రోజుల్లో 15 వేల కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. పోస్టుల భర్తీ బాధ్యత తమ మంత్రివర్గం తీసుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లిలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. తమ ప్రభుత్వం ఏర్పడి ఇంకా రెండు నెలలు కూడా కాలేదన్నారు. ఆరు గ్యారంటీలు ఎందుకు అమలు చేయడం లేదని ప్రతిపక్షాలు అప్పుడే ఎగిరిపడుతున్నాయంటూ మండిపడ్డారు.త్వరలోనే 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందించే గ్యారంటీలను అమలు చేస్తామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 7 వేల స్టాఫ్ నర్స్ పోస్టులను భర్తీ చేశామన్నారు. ఇటీవల వారికి నియామక పత్రాలు అందించారని చెప్పారు. బిల్లా రంగాలు ఎన్ని అడ్డంకులు సృష్టించినా 15 రోజుల్లో 15 వేల కానిస్టేబుల్ ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నారు. కేసీఆర్ కుమార్తె కవిత ఎంపీగా ఓడిపోతే ఆమెను ఎమ్మెల్సీగా జాబ్ ఇచ్చారని సెటైర్లు వేశారు. కానీ ఈ పదేళ్లలో అశోక్ నగర్, ఆర్టీసీ క్రాస్ రోడ్డులో ఉద్యోగాల కోసం శ్రమిస్తున్న నిరుద్యోగులు మీకు గుర్తురాలేదా అని గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై, కేసీఆర్‌పై మండిపడ్డారు.

# మేడిగడ్డపై మీ వైఖరి ఏమిటి?

### సీబీఐ దర్యాప్తునకు ఆదేశించడంపై ప్రభుత్వ వివరణ కోరిన హైకోర్టు

**తెలంగాణ కేసరి హైదరాబాద్, ఫిబ్రవరి 2,**

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బరాజ్ కుంగుబాటుపై సీబీఐ దర్యాప్తునకు ఆదేశించాలన్న విజ్ఞప్తిపై ప్రభుత్వ వైఖరి ఏమిటో చెప్పాలని హైకోర్టు ఆదేశించింది. దీనితోపాటు కాళేశ్వరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ కార్పొరేషన్ లిమిటెడ్ సేకరించిన నిధులపై దర్యాప్తు విషయంలోనూ ప్రభుత్వ వైఖరి ఏమిటో చెప్పాలని, ఆ విషయాలను రాతపూర్వకంగా తెలియజేయాలని స్పష్టం చేసింది.మేడిగడ్డ బరాజ్ కుంగుబాటుపై ప్రస్తుతం జరుగుతున్న దర్యాప్తు ఏ దశలో ఉన్నదో వివరిస్తూ నివేదిక సమర్పించాలని ఆదేశించింది. కాంగ్రెస్ నేత జీ నిరంజన్ దాఖలు చేసిన పిల్‌పై హైకోర్టు సీజే అలోక్ అరాధే, జస్టిస్ అనిల్‌కుమార్ ధర్మాసనం శుక్రవారం విచారణ జరిపింది. దర్యాప్తు తీరుతెన్నులపై నివేదిక ఇవ్వాలంటూ ప్రభుత్వాన్ని ఆదేశించిన హైకోర్టు.. తదుపరి విచారణను 2 వారాలకు వాయిదా వేసింది.

# గిరిజన మహిళలను చైతన్యవంతులుగా తీర్చిదిద్దాలని ఐటిడిఏ పి ఓ ప్రతీక్ జైన్

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం / ఫిబ్రవరి 2/ అక్షరం న్యూస్ :**
మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాలలోని నిరుపేదలైన గిరిజన మహిళలకు సఖి-వన్ స్టాప్ కేంద్రం ద్వారా స్త్రీలపై ప్రస్తుత సమాజంలో జరుగుతున్న, అన్యాయాలు మరియు అవమానాల గురించి కులం కుశంగా అర్థమయ్యే రీతిలో సఖి సెంటర్ కౌన్సిలర్లు తెలియజేసి గిరిజన మహిళలను చైతన్యవంతులుగా తీర్చిదిద్దాలని, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ సఖి సెంటర్ మహిళలకు సూచించారు. శుక్రవారం నాడు తన చాంబర్లో సఖి- వన్ స్టాప్ సెంటర్ వాల్ పోస్టర్ను ఆయన ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ ఏజెన్సీ ఏరియా పరిధిలోని మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాలలో నివసిస్తున్న, నిరక్షరాస్యులైన ఆదివాసి గిరిజన మహిళలు, ఆచార వ్యవహారాలు, సాంస్కృతిక ,సాంప్రదాయాలు, కులం కట్టుబాట్లు, పాటించడంలో ముందుంటారని, కానీ కొన్ని గ్రామాలలో మహిళలు ముఖ్యంగా నిరక్షరాస్యులు బయట ప్రపంచాన్ని అర్థం చేసుకోకుండా చాలా అవమానాలకు గురి అవుతూ ఉంటారని, అటువంటి వారిని గుర్తించి వారికి సఖీ ద్వారా చేస్తున్న కార్యక్రమాలు వారికి తెలియజేసి, వారిలో స్ఫూర్తి నింపి సమాజంలో జరుగుతున్న అన్యాయాలను, అక్రమాలను ఎదుర్కొనే విధంగా వారిలో స్ఫూర్తి నింపాలని ఆయన అన్నారు. ముందుగా మారుమూల ప్రాంత ఆదివాసి గిరిజన గ్రామాలకు వెళ్ళినప్పుడు గ్రామంలోని పెద్దలను మరియు యూత్ కు సంబంధించిన యువకులను కలిసి, వారికి ఈ సఖి కేంద్రం ద్వారా చేపట్టబోయే అవగాహన కార్యక్రమాలు గురించి వారికి తెలియజేసి, వారి ద్వారా గ్రామంలోని మహిళలకు అవగాహన కల్పిస్తే తప్పకుండా ఆ మహిళలు చైతన్యవంతులు అవుతారని అన్నారు. అనంతరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సఖి-వన్ స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ మాట్లాడుతూ 2015 వ సంవత్సరం ఏప్రిల్ 01వ తేదీన సఖి కేంద్రాలను, రాష్ట్రంలోని జిల్లాలలో ప్రారంభించారని ,ఈ కేంద్రాల ద్వారా ప్రస్తుత సమాజంలో స్త్రీలు అనేక రకాలుగా కుటుంబ హింస, వరకట్న వేధింపులు, పరువు హత్యలు, యాసిడ్ దాడులు, బాల్య వివాహాలు, లైంగిక వేధింపులు, వ్యాపారపరమైన లైంగిక దోపిడీ, ఆడపిల్లల అమ్మకం మరియు అక్రమ రవాణా వంటి హింసల నుండి స్త్రీలను కాపాడుకునే ప్రయత్నంలో కుల, మత, వర్గ, విద్య, ఆర్థిక స్థితి, వివాహ, జాతి విభేదములకు అతీతంగా సఖి కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని, ముఖ్యంగా సఖి కేంద్రం నందు



అత్యవసర పరిస్థితులలో బాధిత మహిళలకు వైద్య సేవలు, పోలీస్ సేవలు, న్యాయ సేవలు, కౌన్సిలింగ్ సేవలు, మరియు తాత్కాలిక వసతి కల్పిస్తున్నామని, అత్యవసర పరిస్థితులలో ఉచిత వాహన సదుపాయం కూడా కలదని, ప్రత్యేక పరిస్థితులలో వీడియో కాన్ఫరెన్స్ సదుపాయం కూడా కలదని, బాధిత మహిళలు హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1 8 1 ఫోన్ చేసి సఖి కేంద్రం ద్వారా సదుపాయాలని పొందుటకు అవకాశం కల్పించామని, ప్రస్తుతం జిల్లా కలెక్టర్ మరియు మహిళ అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ భద్రాద్రి కొత్తగూడెం వారి సహకారంతో జాగృతి సంస్థ ద్వారా నిర్వహిస్తున్నామని ఆమె పిఓకి తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి శుభశ్రీ సఖి కేంద్రం అడ్మినిస్ట్రేటర్, మరియు శ్రీమతి రాజమణి ఫిజికల్ కౌన్సిలర్ తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్‌లో తెలంగాణాకు మొండిచేయి

## డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల



**భద్రాద్రి జిల్లా /పాల్వంచ/ ఫిబ్రవరి.02/ అక్షరం న్యూస్**
కేంద్రం గురువారం పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణాకు ఎలాంటి నిధులు కేటాయించకుండా మొండిచేయి చూపిందని ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. కేంద్ర బడ్జెట్ పై ఆయన స్పందిస్తూ బడ్జెట్ లో ఎలాంటి కొత్త సంక్షేమ పథకం గురించి ప్రస్తావించలేదన్నారు. పేద బడుగు బలహీన వర్గాల ప్రజల నడ్డివిరిచేలా ఉందన్నారు. వ్యవసాయానికి, రైతులకి ఎలాంటి ప్రయోజనాలు చేర్చలేదన్నారు. ఏ వర్గాన్ని సంతృప్తి పరచలేదన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల కోసమే ప్రవేశపెట్టిన బడ్జెట్ అని కొత్వాల అన్నారు.

# గ్రామాల్లో ప్రత్యేక అధికారుల బాధ్యతలు స్వీకరణ



**కరీంనగర్ చిగురుమామిడి ఫిబ్రవరి 2 (అక్షరం న్యూస్)**
సర్పంచుల పదవీకాలం ముగియడంతో ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమైంది. చిగురు మామిడి మండలంలోని 17 గ్రామపంచాయతీలో ప్రత్యేక అధికారులు శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. చిగురుమామిడి, గునుకుల పల్లె గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారిగా ఎంపీడీవో నరసయ్య, ముది మాణిక్యం, సుందరగిరి, తహసిల్దార్ ఇప్ప నరేందర్, ఇందుర్తి, లంబాడి పల్లె, ఎంపీ ఓ శ్రావణ్, గాగి రెడ్డి పల్లె, సూపరింటెంట్ ఖాజా మైనుద్దీన్, కొండాపూర్, పశు వైద్య అధికారి శ్రీధర్, రేకొండ, నవాబుపేట్, వ్యవసాయ అధికారి కేతిరెడ్డి రంజిత్ రెడ్డి, ఉల్లంపల్లి, ఐసిడిఎస్ సూపర్వైజర్ రాజశ్రీ, చిన్న ముల్కనూర్, అసిస్టెంట్ రిజిస్టర్ జమునారాణి, సీతారాంపూర్, నయా బ్ తహసిల్దార్ పార్థి సారథి, బొమ్మన పెల్లి, ఏ ఈ ఆర్డబ్ల్యూఎస్ వినయ్ సాయి, పీచుపల్లి, ఓగులాపూర్ పశువైద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక అధికారులుగా బాధ్యతలు చేపట్టారు.

# పీఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సాహిస్తున్నాం

**-ఇప్పటికే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వాలీబాల్ క్రికెట్ కిట్లను అందించాం.**

**- పీఎస్ఆర్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో తుంబూరు దయాకర్ రెడ్డి**



ఖమ్మం జిల్లా / ఖమ్మం రూరల్/ ఫిబ్రవరి 2/ అక్షరం న్యూస్ :/గ్రామీణ క్రీడాకారుల్లోని ప్రతిభ వెలికితీసేందుకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా క్రీడాకారులను ప్రోత్సాహించడం జరుగుతుందని, ఇప్పటికే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లోని గ్రామీణ క్రీడాకారులకు వాలీబాల్ క్రికెట్ కిట్లను అందించడం జరిగిందని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని కరుణగిరిలో పీఎస్ఆర్ యూత్ నాయకుడు ఏనుగు మహేష్ ఆధ్వర్యంలో పీఎస్ఆర్ క్రికెట్ టోర్నమెంట్ పేరిట పాలేరు నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను దయాకర్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ క్రీడాలపై మక్కువ, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మీద అభిమానంతో క్రీడలను ప్రోత్సాహించాలనే సద్దుదేశ్యంతో పోటీలకు శ్రీకారం చుట్టిన ఏనుగు మహేష్ ను ప్రత్యేకంగా అభినందించారు. పీఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా భవిష్యత్తులోనూ క్రీడాకారులకు మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. మంత్రి పొంగులేటి కూడా తనవంతు క్రీడాకారులకు సహాయ సహకారాలను అందిస్తారని తెలిపారు. పోటీలో పాల్గొన్న క్రీడాకారులందరూ క్రీడాస్ఫూర్తి చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా అధికారి తుంబూరు సునీల్ రెడ్డి ప్రముఖ చిన్నపిల్లల వైద్యులు కూరపాటి ప్రదీప్ కుమార్ కాంగ్రెస్ నాయకులు మద్ది శ్రీనివాస్ రెడ్డి ఏనుగు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డి ను కలిసిన గోపాల్ రెడ్డి



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / ఫిబ్రవరి 2 / అక్షరం న్యూస్ :/**
శుక్రవారం సచివాలయంలో రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన రాంరెడ్డి గోపాల్ రెడ్డి ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా రాజకీయాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు రాంరెడ్డి చరణ్ రెడ్డి పాల్గొన్నారు.

# గవర్నర్‌కు శుభలేఖను అందజేసిన మంత్రి పొంగులేటి దంపతులు



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / ఫిబ్రవరి 2/అక్షరం న్యూస్ :/**
గవర్నర్ తమిళిసై ని రాజ్ భవన్ లో ని ఆమె నివాసంలో కలిసి తన తమ్ముడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి కుమారుడు లోహిత్ రెడ్డి వివాహానికి రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచారమంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాధురి దంపతులు ఆహ్వానించారు. వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాలని కోరారు.

# బాలికలు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

## డిప్యూటీ సీఈఓ నాగలక్ష్మి




**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఫిబ్రవరి 2/ అక్షరం న్యూస్ :**
బాలికలు క్రమశిక్షణగా మెలిగి చక్కని పరీక్ష ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని డిప్యూటీ సీఈవో, భద్రాచలం మండల స్పెషల్ ఆఫీసర్ బి.నాగలక్ష్మి పిలుపునిచ్చారు. భద్రాచలం గిరిజన గురుకులంలో శుక్రవారం నిర్వహించిన వాయిస్ ఫర్ గర్ల్స్ ముగింపు వేడుకకు ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. బాలికలు ఇప్పటి నుంచే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని సూచించారు. తద్వారా సమాజాన్ని అర్థం చేసుకొని ముందుకు సాగుతారని తెలిపారు. తాను కూడా మారుమూల ఏజెన్సీ ప్రాంతం వెంకటాపురం మండలంలో జన్మించి గ్రూప్ - 1 సాధించినట్లు పిల్లలకు వివరించారు. సాధన చేస్తే సాధించలేనిది ఏమీ లేదని వెల్లడించారు. భద్రాచలం గిరిజన గురుకుల కళాశాల పాఠశాల ప్రిన్సిపాల్ ఎం దేవదాసు మాట్లాడుతూ.... పది రోజులపాటు నిర్వహించిన వాయిస్ ఫర్ గర్ల్స్ ప్రోగ్రాం తమ పాఠశాల పిల్లలకు ఎంతగానో ఉపకరించిందని తెలిపారు. ఇటువంటి ప్రోగ్రామ్స్ పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీసేందుకు దోహదపడతాయని వెల్లడించారు. భద్రాచలం గిరిజన గురుకుల చరిత్ర అధ్యాపకులు తోటమల్ల బాలయోగి ఈ సందర్భంగా పాడిన ఎక్కడమ్మా నీవు లేనిది..? ఏమిటి నువ్వుసాధించలేనిది..? అన్న పాట పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎల్. సరస్వతి, వాయిస్ ఫర్ గర్ల్స్ ప్రోగ్రామ్ కౌన్సిలర్లు వంశీక, శైలజ, హారిక, చైత్రిక, జాహ్నవి,ప్రియ, మనోజ, స్వాతి, కాత్యాయని, సోనాలి, సాయి శృతి తదితరులు పాల్గొన్నారు

# శిశువు విక్రయం అవాస్తవం

ఐఎంఏ నిర్ధారణ

ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆస్పటల్ లో పూర్తిస్థాయి విచారణ చేసిన ఐఎంఏ బృందం



**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /ఫిబ్రవరి 2 /అక్షరం న్యూస్ :**
గత రెండు రోజులుగా పట్టణంలోని ఒక ప్రైవేట్ హాస్పిటల్ మగ శిశువు విక్రయించబడిందని సోషల్ మీడియాలో కథనాలు ప్రచారం కావటం తో పాటు కొన్ని పత్రికలలో వార్తలు రావడంతో అట్టి కథనాలపై భద్రాచలం ఐఎంఏ బృందం విచారణ చేపట్టింది..ఆరోపణలు ఎదుర్కొంటున్న సదరు ప్రైవేటు వైద్యశాలను ఐఎంఏ బృందం క్షుణ్ణంగా విచారణ చేపట్టి ప్రచారంలో ఉన్నటువంటి20 23 ఆగస్టు12 వ తేదీ నాడు మహిళ ఆడ శిశువుకి జన్మనిచ్చిందని తల్లి బిడ్డలు క్షేమంగా ఉండడంతో 14వ తారీఖున పట్టి తల్లి బిడ్డలను డిశ్చార్జ్ చేసి నిబంధన ప్రకారం జనన ధ్రువీకరణ పత్రం గ్రామపంచాయతీకి కావలసిన నమూనాలో అందించడం జరిగిందని విచారణలో తేలింది. గత రెండు రోజులు నుండి సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్నట్టుగా మగ బిడ్డ నో విక్రయించారన్న ఆరోపణలు అవాస్తమని తేలింది. గత రెండు రోజుల నుండి జరుగుతున్న ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదని ఐఎంఏ బృందం ప్రకటించింది. సంఘటన ఉద్దేశించి ఐఎంఏ అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ కొన్ని ప్రచార మాధ్యమాలలో భద్రాచలం పట్టణానికి చెందిన ప్రైవేట్ ఆస్పత్రిలో మగ శిశు విక్రయం అనే కథనాలలో ఏమాత్రం వాస్తవం లేదని అది పూర్తి కల్పిత కథనులని స్పష్టం చేశారు. వైద్య సేవలు అందిస్తున్న వైద్యశాలలపై ఇటువంటి అసత్య ప్రచారాలు చేయటం సరైనది కాదని ఈ అసత్య ప్రచారాన్ని ఐఎంఏ ఖండిస్తుందని స్పష్టం చేశారు. విచారణ చేపట్టిన వారిలో ఐఎంఏ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ ఆది మోహన్ రావు డాక్టర్ ముదిగొండ రామకృష్ణ ట్రెజరర్ డాక్టర్ సురేష్ కుమార్ తో పాటు ఐఎంఏ వైద్యుల బృంద సభ్యులైన డాక్టర్ కె రవికుమార్ డాక్టర్ రమేష్ చంద్ర తదితర వైద్య బృందం పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా కల్పవృక్ష నారసింహ సన్నిధిలో లక్ష కుంకుమార్చన

ప్రతి ఇల్లు లక్ష్మీ కటాక్షంతో వర్ధిల్లాలి

అమ్మవారి అనుగ్రహం కొరకు లక్ష కుంకుమార్చన లో పాల్గొన్న భక్తులు





**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /ఫిబ్రవరి 2/ అక్షరం న్యూస్ :**
శ్రీ నృసింహ సేవా వాహిని ఆధ్వర్యంలో ఈరోజు స్వాతినక్షత్రం సందర్భంగా లక్ష కుంకుమార్చన కార్యక్రమాన్ని కల్పవృక్ష నారసింహుని సన్నిధిలో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఆశ్రమం నిర్వాహకులు డా. కృష్ణ చైతన్య స్వామి మాట్లాడుతూ లోకమంతా సుభిక్షంగా ఉండాలని అమ్మ అనుగ్రహం ఉంటే అన్నీ ఉన్నట్లేనని అలానే జగములనేలే జగన్మాత వనదేవతలగా పూజల%శీ%దుకుంటున్న ఈ రోజుల్లో అమ్మవారికి లక్ష కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించి జగన్మాతల అనుగ్రహం ప్రతి గడపలో ఉండాలనే సంకల్పం తో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినదని అన్నారు. అంతే కాకుండా లోకంలో ముక్తికి ఏకైక మార్గం భక్తి అని ఆ భక్తి మార్గంలో కొంతమందినైనా నడిపించాలని భగవంతుడు ఇచ్చిన ఈ జన్మను సమాజ సేవకు ఉపయోగించాలని ఇదే మా గురుదేవులు మాకు సూచించిన మార్గమని అందుకే ప్రతినిత్యం దైవ సేవతో పాటు సమాజ సేవలో మా వంతు సేవలందించడం మా అదృష్టం గా భావిస్తున్నామని అన్నారు. ఇంత మంచి కార్యక్రమం చేసిన నృసింహ సేవా వాహిని బృందానికి పలువురు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కల్పవృక్ష నారసింహ సాలగ్రామ ఆశ్రమం నిర్వాహకులు డా. కృష్ణ చైతన్య స్వామి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపార కేంద్రాల ఎదుట యజమానులు తప్పకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

## ఎస్ఐ మహేష్...

**హుస్నాబాద్ /సిద్దిపేట ఫిబ్రవరి 02(అక్షరం న్యూస్ )**
వ్యాపార సముదాయాలు దుకాణల ఎదుట యజమానులు సిసి కెమెరాలు తప్పకుండా అమర్చుకోవాలని హుస్నాబాద్ ఎస్సై మహేష్ సూచించారు. హుస్నాబాద్ పట్టణంలో వాణిజ్య వ్యాపార కేంద్రాలు దుకాణాలను ఎస్సై మహేష్ శుక్రవారం రోజున సందర్శించారు. ఈ సందర్భంగా సీసీ కెమెరాలు సరైన భద్రత చర్యలు పాటించని యజమానులకు నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధ్య చట్టం 2019 ప్రకారం వర్తక వ్యాపార కేంద్రాల ఎదుట యజమానులు తప్పకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, ఏదైనా నేరం జరిగితే నేరస్తులను గుర్తించడానికి సీసీ కెమెరాలు ప్రత్యక్ష సాక్షులుగా ఉపయోగపడతాయన్నారు. అదేవిధంగా ఇంటి యజమానులు కూడా సీసీ కెమెరాలు పెట్టుకుంటే భద్రతపరంగా బాగుంటుందని సూచించారు.



# జీవో 55 ను వెంటనే రద్దు చేయాలి

**– బీఆర్ ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్**





**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఫిబ్రవరి 02/ అక్షరం న్యూస్ :**
ఇరవై రోజులుగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు చేస్తున్న ఆందోళన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కనిపించకపోవడం దురదృష్టకరమని బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ అన్నారు. జీవో 55 ను రద్దు చేయాలని రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో కొనసాగుతున్న విద్యార్థుల ఆందోళనకు గెల్లు శ్రీనివాస్ యాదవ్ పాల్గొని మద్దతు ప్రకటించారు. అందులో భాగంగా పరీక్ష రాస్తున్న రెండవ సంవత్సరం విద్యార్థులను ఆందోళన కారులు అడ్డుకున్నారు. ఆందోళనకారులకు విద్యార్థుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. వ్యవసాయ విశ్వవిద్యాలయంకు విద్యార్థులు తాళాలు వేశారు. హైదరాబాద్ రాజేంద్రనగర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ భూములను కాంగ్రెస్ ప్రభుత్వం హైకోర్టు నూతన భవన నిర్మాణానికి ఇవ్వడాన్ని నిరసిస్తూ యూనివర్సిటీ విద్యార్థులు చేస్తున్న ధర్నాలో పాల్గొని వారికి సంఘీభావం తెలిపారు. అనంతరం యూనివర్సిటీ వీసీ కి వినతిపత్రం అందజేశారు. ఆందోళన చేస్తున్న వ్యవసాయ వర్సిటీ విద్యార్థులకు మద్దతుగా వారు కూడా ఆందోళనలో పాల్గొన్నారు. హైకోర్టు భవన నిర్మాణం కోసం అవసరమైతే హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో వందలాది ఎకరాల భూములు ఉన్నాయని వ్యవసాయ భూములు హైకోర్టు భవన నిర్మాణానికి కేటాయిస్తే ఊరుకోమని టిఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ హెచ్చరించారు. దశాబ్దాలుగా వేలాది మొక్కలకు నెలవైన బయోడైవర్సిటీ పార్కును హైకోర్టు నూతన భవన నిర్మాణం కోసం కేటాయించడం సరికాదని అన్నారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం తన మార్కును చూపించుకోవడం, నూతన శిలాఫలకం వేయడం కోసమే హైకోర్టు నూతన భవన నిర్మాణం కోసం 55 జీవోను విడుదల చేసిందని అన్నారు. ప్రస్తుతం ఉన్న హైకోర్టు భవనం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు సరిపోయిందని కానీ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం కోసమే నూతన హైకోర్టు భవన నిర్మాణం చేపడుతున్నాం అనడం సరికాదన్నారు. వ్యవసాయ వర్సిటీ భూములను హైకోర్టుకే కాదు మరే ఇతర నిర్మాణాల కోసం ఇవ్వకూడదని వర్సిటీ విద్యార్థులు స్పష్టం చేస్తున్నారు. గతంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏర్పడినప్పుడు ఎంత భూమి సేకరించిందో అట్టి భూమి పూర్తిగా వ్యవసాయ వర్సిటీ పేరు మీదనే ఉండాలని పేర్కొన్నారు. ఇతరత్రా నిర్మాణాలు ఏమైనా ఉంటే తక్షణమే వాటిని తొలగించి వ్యవసాయ వర్సిటీ ఆ భూములను స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ బీ.ఆర్ఎస్వి ఇంచార్జి శ్రావణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## మన పర్యావరణ పరిరక్షణకు చొరవ చూపాలి: మంత్రి కొండా సురేఖ







**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఫిబ్రవరి 02/ అక్షరం న్యూస్ :**
మన పర్యావరణ పరిరక్షణకు మనమే చొరవ చూపాలని రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. పర్యావరణ పరిరక్షణ శిక్షణ, పరిశోధనా సంస్థ, తెలంగాణ రాష్ట్ర జీవవైవిధ్య బోర్డు, ధ్రువాల్ష్ సంస్థ సహకారంతో ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవాన్ని రంగారెడ్డి జిల్లా నెక్నాంపూర్‌లో నిర్వహించారు. చిత్తడి నేలలు, జీవవైవిధ్యం యొక్క ప్రాముఖ్యత, మానవ శ్రేయస్సు గురించి కమ్యూనిటీలు, పాఠశాల, కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి హాజరయ్యారు. ఈ ఈవెంట్ లో కార్యకలాపాలు చిత్తడి నేలల వాక్, మానవ సంక్షేమంపై పోస్టర్ పోటీ, ప్రాజెక్ట్ ఎగ్జిబిషన్, జీవవైవిధ్యంపై ఫోటో ఎగ్జిబిషన్ మేరీ లైఫ్, పర్యావరణానికి జీవనశైలి థీమ్ పై స్వాగత నృత్యం నిర్వహించారు. అనంతరం నెక్నాంపూర్ చెరువు వద్ద మానవ నిర్మిత అతిపెద్ద ఫ్లోటింగ్ బర్డ్ ఐలాండ్ ఆఫ్ ఇండియాను ప్రారంభించారు. ప్లాంటేషన్ డ్రైవ్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. చిత్తడి నేలలు వాటి ద్వారా ప్రవహించే నీటి నుండి కాలుష్య కారకాలను ఫిల్టర్ చేయగల అధిక, దీర్ఘకాలిక సామర్థ్యం కారణంగా వాటిని భూమి యొక్క కిడ్నీలు అని పిలుస్తారన్నారు. కాబట్టి వాటి ఆవశ్యకతను నొక్కి చెప్పారు. విద్యార్థులను చిత్తడినేలల మిత్రలో చేరాలని మరియు వ్యర్థాలు, ప్లాస్టిక్‌లు, డ్రైనేజీలో వేయకుండా చిత్తడి నేలలను రక్షించే బాధ్యత తీసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పర్యావరణం, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రధాన ముఖ్యకార్యదర్శి, డైరెక్టర్ జనరల్ ఏ. వాణీ ప్రసాద్, కార్యదర్శి కాళీచరణ్ ఎస్. ఖర్తాడే, తెలంగాణ రాష్ట్ర జీవవైవిధ్య మండలి, కె. శశాంక్, రోనాల్డ్ రోస్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సంక్షేమ సంఘం ఏర్పాటు





**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /ఫిబ్రవరి 2 /అక్షరం న్యూస్ :**
పట్టణంలో ముస్లింల సంక్షేమం కొరకు అహ్లె సున్నత్ వల్ జమాత్ వెల్ఫేర్ సొసైటీని శుక్రవారం జుమా నమాజ్ అనంతరం ఏర్పాటు చేయడం జరిగింది. అధ్యక్షులుగా షేక్ రబ్బాని, ఉపాధ్యక్షులుగా ఎండి. ఖాజా మస్తాన్, ప్రధాన కార్యదర్శిగా ఎండి. సర్వర్ మియా, ఉప కార్యదర్శిగా షేక్. జాకీర్ హుస్సేన్, కోశాధికారిగా ఎండి. ఇలియాస్ పాషా, వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎండి. ఇబ్రహీం, సభ్యులుగా యండి. రహీం, అహమద్ హుస్సేన్, సరాదిన్ ఖాన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం అధ్యక్ష, కార్యదర్శి షేక్. రబ్బాని, షేక్. సర్వర్ మియా మాట్లాడుతూ..స్థానిక ముస్లిం నాయకుల సూచనలు సలహాల మేరకు. పట్టణంలో గల ముస్లిం సమస్యల పరిష్కారానికి పాటుపడుతూ, ఆధ్యాత్మిక కార్యక్రమాలను కూడా చేపట్టడమే లక్ష్యంగా కమిటీ పనిచేస్తుందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో పలువురు ముస్లింలు పాల్గొన్నారు..

## షాపింగ్ మాల్స్ నిర్వాహకులు, సినిమా థియేటర్స్ నిర్వాహకులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : ఇన్ స్పెక్టర్ బోసు కిరణ్

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఫిబ్రవరి 02/ అక్షరం న్యూస్ :**
షాపింగ్ మాల్స్ నిర్వాహకులు, సినిమా థియేటర్స్ యాజమాన్యాలు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బోసు కిరణ్ సూచించారు. అత్తాపూర్ లోని సౌత్ ఇండియా షాపింగ్ మాల్, ఏషియన్ థియేటర్స్ ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. పండుగలు ఇతర ప్రత్యేక సందర్భాల్లో ప్రజలు ఎక్కువగా వస్తుంటారని, వారి సౌకర్యార్థం అదనంగా సిబ్బందిని నియమించుకొని ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఈ విషయంలో సహకరించకపోతే చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. పివిఎన్ఆర్ ఎక్స్ప్రెస్ వే సర్వీసు రోడ్డుపై వాహనాలు నిలిపివేయకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు.




## ఆర్టిజన్ కార్మికులకు డ్యూటీ డ్రెస్ లను అందించాలి

**టిఆర్.వీకే. ఎస్ రాష్ట్ర సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్, జెన్కో కార్యదర్శి చారుగుండ రమేష్ ఆధ్వర్యంలో సి.ఈ కు వినతి**



**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ /ఫిబ్రవరి.02/ అక్షరం న్యూస్**
కేటిపిఎస్ 7వ దశలో పని చేస్తు ఆర్టిజన్ కార్మికులకు డ్యూటీ డ్రెస్ అందించాలని శుక్రవారం టిఆర్.వీకే. ఎస్ రాష్ట్ర సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు జెన్కో కార్యదర్శి చారుగుండ్ల రమేష్ ఆధ్వర్యంలో కేటిపిఎస్ 7వ దశ చీఫ్ ఇంజనీర్ పి.వెంకటేశ్వరరావు ను కలిసి వినతి పత్రం అందజేయడం జరిగినది . సానుకూలంగా స్పందించిన చీఫ్ ఇంజనీర్ అతి త్వరలో కేటిపిఎస్ 7వ దశలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులందరికి డ్యూటీ డ్రెస్ క్లాత్ ఇస్తామని హామీ ఇచ్చారు. తదనంతరం కేటిపిఎస్ సి.హెచ్.పి సూపరింటెండెంట్ ఇంజనీర్ గుర్రం రాజకుమార్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కేటిపిఎస్ 7వ దశ రీజనల్ అధ్యక్ష, కార్యదర్శులు తోట కోటేశ్వరరావు, ముత్యాల రాంబాబు , రాష్ట్ర నాయకులు దంచనాల రాంబాబు, ఆర్ శ్రీనివాస్, ఎస్.కె. సాధిక్ పాష, జెన్కో నాయకులు ధర్మపురి నాగేశ్వరరావు, ఎస్.కె. మల్సూర్ , కేటిపిఎస్ రీజనల్ నాయకులు కాలువ రవికుమార్ యాదవ్, నారందాసు వెంకటేశ్వర్లు, ఖదీర్ ఆర్టిజన్ నాయకులు జగదీష్, పోతురాజు, ప్రవీణ్, చావా వెంకటేశ్వర్ రావు , భూక్యా రవి , తేజావత్ హుస్సేన్ , రామకృష్ణ, సత్యనారాయణ, రాజశేఖర్, లక్ష్మయ్య, అవినాష్, కిరణ్, అజయ్, ప్రభాకర్ రెడ్డి, పౌలు , ఉపేందర్ , వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

## అనారోగ్యంతో బాధపడుతున్న మిత్రునికి ఆర్థిక సహాయం

**కరీంనగర్ /చిగురుమామిడి /ఫిబ్రవరి 02 (అక్షరం న్యూస్)**
సహచర మిత్రుడు గత కొన్ని రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతుండడం చూసి మిత్రులు చలించిపోయి తమ వంతు సహాయంగా ఆర్థిక సహాయం అందించి మానవత్వం చాటుకున్నారు. చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామానికి చెందిన దోబ్బుల మల్లేశం గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న మిత్రులు 1987- 88 పదవ తరగతి బ్యాచ్ కి చెందిన మిత్రులు తమ వంతు సహాయంగా 30 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో చింతపూల అంజయ్య, లక్ష్మయ్య, బుర్ర కుమారస్వామి, శ్రీరాముల మహేందర్, అంబటి బిక్షపతి, బుర్ర జితేందర్, గుమ్మడి బాలయ్య, సాదా శ్రీలత, కొమురయ్య, విశ్వపతి అంజయ్య, చింతం రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.



## బడ్జెట్ లో అంగన్వాడీలను మోసం చేసిన కేంద్రం

**– కేంద్ర బడ్జెట్ పై ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్ విస్మయం**
**–మినీ అంగన్వాడీ పదోన్నతి పై విజయోత్సవ సభలో అంగన్వాడీలు సిఎం రేవంత్ కు సీతక్క కు ధన్యవాధాలు**




**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం /ఫిబ్రవరి.02/ అక్షరం న్యూస్**
కేంద్రం ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతరామన్ ఐసిడిఎస్ నడ్డి విరిచేలా ఏకంగా 321 కోట్లు రూపాయలు నిధులు కోతవిధించడం దారుణమని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి సింగ్ నర్సింహా రావు ఆరోపించారు. శుక్రవారం కొత్తగూడెం శేషగిరి భవన్ లో పదోన్నతి పొందిన మినీ అంగన్వాడీ టీచర్స్ విజయోత్సవ సభలో మాట్లాడుతూ దేశంలో మహిళా శిశు సంక్షేమం ప్రధాన లక్ష్యంగా మాతా శిశు మరణాలు లేని భారత్ ను ప్రపంచంలో నెంబర్ 1 గా నిలబెట్టే ప్రయత్నం కేంద్రంలో మోడీ ప్రభుత్వం చెయ్యకుండా గత బడ్జెట్ లో 21,521 కోట్లు కేటాంచగా. ఈ ఏడాది 321 కోట్లు తగ్గిచ్చి బడ్జెట్ లో 21,200 కోట్ల రూపాయలు కేటాంచారని, జనాభా పెరుగుతుంటే బడ్జెట్ పెంచాలి అనే సోయి లేకుండా బడ్జెట్ తగ్గించి ఐసిడిఎస్ ను నీరు గార్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.49 ఏళ్ళు గా ఐసిడిఎస్ లో పనిచేస్తున్న అంగన్వాడీ లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు ఇవ్వకుండా గౌరవ వేతనం పేరుతో వెట్టి చాకిరీ చేపిస్తున్నారని, అంగన్వాడీ టీచర్స్ ,హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నరాటి ప్రసాద్ ఆరోపించారు . పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచకుండా శ్రమ దోపిడీ చేపిస్తున్నారని ,కేంద్ర ప్రభుత్వం ఐసిడిఎస్ ను ప్రవేట్ పరం చేసేందుకు కుట్ర లో భాగంగా నే నిధులు తగ్గింపు అని ఆరోపించారు. తెలంగాణా ప్రభుత్వంలో దగా పడ్డ మినీ అంగన్వాడీ లను మెయిన్ టీచర్ గా పదోన్నతి కోసం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో 2015 సంవత్సరనుండి చేస్తున్న పోరాటం కు నేటి సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క ప్రజా పాలనలో మొదటి సంతకం ఐసిడిఎస్ మంత్రి గా మినీ అంగన్వాడీ లను మెయిన్ టీచర్ గా పదోన్నతి ఫైల్ పై సంతకం చేయటం అభినందనియమని, రాష్టంలో 3,999 మంది ఈ రోజు ఈ సంతకం వలన 7,650 వేతనం నుండి 13,650 వేతనం పొందటం కేవలం ఏఐటీయూసీ పోరాటం వలన సాధ్యమైందన్నారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి ,మంత్రి సీతక్క ఏ.యు. టీయూ పక్షాన ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ , హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర డిప్యూటీ కార్యదర్శి సిహెచ్. సీతా మహాలక్ష్మి ఆద్యక్షత న జరగగా ఈ కార్యక్రమంలో అంగన్వాడీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గోనె మణి, ప్రధాన కార్యదర్శి రెడ్డి అరుణ, భూక్యా లలిత ,జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి వేల్పుల మల్లికార్జున్, కె. జమలయ్య ,ఈసం రమాదేవి, పాయం శ్రీ లత, పోడెం అనిత, పండుగ వెంకట రమణ, సోయం రాజ్య లక్ష్మి. దేవి, సుశీల, నాగశ్రీ, సునీత తదితరులు పాల్గొన్నారు.

## డిఎస్పీ రాఘవేందర్ ను సన్మానించిన రాష్ట్ర ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు



**భద్రాద్రి జిల్లా /మణుగూరు/ ఫిబ్రవరి. 02/ అక్షరం న్యూస్**
తెలంగాణ రాష్ట్ర ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో భాగంగా మణుగూరు డిఎస్పీ ఎస్.వి.రాఘవేందర్ రావు ను మర్యాద పూర్వకంగా కలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు డైరీని అందించి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు బానోత్ కృష్ణ నాయక్, బిటిపిఎస్ నాయకులు శంకర్, ఎండి. కీమత్ మియా తదితరులు ఉన్నారు.

## పదవ తరగతి ప్రేరణ తరగతులు జడ్పీహెచ్ఎస్ ఓదెల




**ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 02(అక్షరం న్యూస్ )**
శుక్రవారం రోజున జిల్లా కలెక్టర్ . ఆదేశానుసారం జడ్పీహెచ్ఎస్ ఓదెల పాఠశాలలో ఓదెల మండలంలోని ఆరు హై స్కూల్ లలో గల 120 మంది పదవ తరగతి విద్యార్థులకు మార్చి 18వ తేదీ నుండి జరిగే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధం చేయుటకై ప్రేరణ తరగతులను ఏర్పాటు చేశారు ఈ ప్రేరణ తరగతులు మండల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల తహసిల్దార్ మరియు ప్రత్యేక ఆహ్వానితులుగా ఎంపీడీవో హాజరైనారు విద్యార్థులకు ప్రేరణ తరగతులను శ్రీ సిహెచ్ ఆగయ్య హెచ్ఎం మరియు ఎస్ పురుషోత్తం హెచ్ఎం నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మార్వో బి యాకన్న మాట్లాడుతూ విద్యార్థులు అందరూ పరీక్షలు బాగా రాయాలని విద్యార్థులందరూ 10 జీపీఏ సాధించాలని మరియు పెద్దపల్లి జిల్లాలో ఓదెలను ఉత్తీర్ణతలో ప్రథమ స్థానంలో ఉండేలా కృషి చేయాలన్నారు
అదేవిధంగా ఎంపీడీవో సత్తయ్య మాట్లాడుతూ విద్యార్థులు అందరూ 100% ఉత్తీర్ణ పొందాలని కోరారు ఓదెల మండల ఎంఈఓ ఆరెపల్లి రాజయ్య మాట్లాడుతూ విద్యార్థులందరూ ప్రతిరోజు ప్రత్యేక తరగతులకు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు విద్యార్థులు వేకప్ కాల్స్ కు స్పందించాలన్నారు
ఈ కార్యక్రమంలో వై రమేష్ ఎంఎన్ఓ జడ్.పి.హెచ్.ఎస్ ఓదెల హెచ్ఎం వి పద్మ పోత్కపెల్లి హెచ్ఎం బి సాంబయ్య కొలనూరు హెచ్ఎం శ్రీ ఎన్ ఏసుదాసు మరియు గుంపుల హెచ్ఎం శ్రీమతి సిహెచ్ నిర్మల మరియు కేజీబీవీ ఉపాధ్యాయుని అష్రఫ్ జహానా మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ట్రైకార్ ఖాతాలు కోసం ప్రత్యేక శిబిరం

**భద్రాద్రి జిల్లా ఫిబ్రవరి.02/ అక్షరం న్యూస్**
దుమ్ముగూడెం మండలంలో 2020-21 , 2021-22 ఆర్థిక సంవత్సరంలో ట్రైకార్ రుణాలు మంజూరు అయి లోన్ ఎకౌంట్ , నాన్ ఆపరేటివ్ ఎకౌంట్స్ నేటి వరకు తీసుకోలేని లబ్ధిదారుల కోసం ఈ నెల 5,6, 7 తేదీలలో మండల పరిషత్ కార్యాలయం నందు ఎకౌంట్స్ చేసుకునేందుకు ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీవో ముత్యాలరావు శుక్రవారం తెలిపారు. ఉదయం 10 గంటల నుండి ప్రారంభమయ్యే ప్రత్యేక శిబిరంలో ఎకౌంట్స్ తీసుకోని లబ్ధిదారులు సంబంధిత డాక్యుమెంట్స్ తో కార్యాలయంలో సంప్రదించవచ్చు అన్నారు. ట్రైకర్ రుణాలు మంజూరు అయి నేటికీ ఎకౌంట్స్ తెరవని లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

# వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రికి ఎన్క్వాస్ సర్టిఫికేట్...!

- **అత్యుత్తమ వైద్య సేవలు అందించడం, విభాగాల మెరుగైన నిర్వహణకు గానూ గుర్తింపు**
- **హర్షం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఫిబ్రవరి - 02 (అక్షరం న్యూస్):

ఆసుపత్రికి వచ్చే రోగులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించడం, ఆసుపత్రిలోని అన్ని విభాగాల మెరుగైన నిర్వహణకు గానూ వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రికి కేంద్ర ప్రభుత్వం నుండి శుక్రవారం నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్స్ (ఎన్క్వాస్) సర్టిఫికెట్ అందింది. కార్పోరేట్ ఆసుపత్రులకు ధీటుగా అత్యాధునిక పరికరాలు, మౌలిక సదుపాయాలు, వసతులతో జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల వైద్యులు, సిబ్బంది రోగులకు నాణ్యమైన వైద్య సేవలను అందిస్తున్నారు.

కేంద్ర బృందం గత సంవత్సరం అక్టోబర్ లో వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రిని సందర్శించగా, ఫార్మసీ, ఓపీడీ, అడ్మిన్, రేడియాలజీ, ఎమర్జెన్సీ, ఆక్సిలరీ సర్వీసెస్, ఐపీడీ, ఓటీ, ల్యాబ్, మెటర్నిటీ వార్డ్ లలో అందిస్తున్న సేవలకు గానూ

### ఎన్ క్వాస్ సర్టిఫికేషన్

లేబర్ రూమ్ మెరుగైన నిర్వహణకు గానూ లిలక్ష్య ప్రోగ్రామ్ లో భాగంగా సర్టిఫికేషన్‌లి ను, అలాగే పిడియాట్రిక్ విభాగంలో ఉత్తమ వైద్య సేవలు అందించినందుకు గానూ లిముస్కాన్ సర్టిఫికేషన్‌లి ను వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రి కైవసం చేసుకుంది.

### హర్షం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్

వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రి ఎన్ క్వాస్ గుర్తింపు పొందినందుకు గానూ జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి హర్షం వ్యక్తం చేశారు. జిల్లాలో వైద్య ప్రమాణాలు మెరుగయ్యాయని చెప్పడానికి మరో నిదర్శనమిదేనని, ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు నాణ్యమైన, అత్యుత్తమ వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఇందుకు కృషి చేసిన వైద్య సిబ్బందికి జిల్లా కలెక్టర్ అభినందనలు తెలియజేశారు.

# పోలీసుశాఖలో క్రమశిక్షణ, సమయపాలన చాల ముఖ్యం... పోలీస్ కమిషనర్



ఖమ్మం/తల్లాడ ఫిబ్రవరి 2 (అక్షరంన్యూస్)

పోలీసు శాఖలో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందికి వ్యక్తిగత క్రమశిక్షణ, సమయపాలన చాల ముఖ్యమని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. శుక్రవారం ఉదయం పోలీసు పెరేడ్ మైదానంలో సిటీ ఏఆర్ సిబ్బంది 15 రోజుల మొబలైజేషన్ ముగింపు కార్యక్రమంలో నిర్వహించిన పెరేడ్‌కు పోలీస్ కమిషనర్ హాజరై పరిశీలించారు. అనంతరం సిబ్బందిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ...శాంతి భద్రతల సమస్య తలెత్తినప్పుడు సహాయకారిగా ఉండే ఆర్మూడ్ రిజర్వ్ పోలీస్ విభాగానికి సమస్య నిలువరించే సమయస్ఫూర్తి ఉండాలన్నారు. ప్రజలకు ఏదైనా సమస్య వస్తే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెనువెంటనే ఆశ్రయించేది పోలీస్ శాఖనే... అలాంటి పోలీస్ వ్యవస్థలో పనిచేసే సిబ్బంది మరింత ఉత్సాహంగా విధులు నిర్వర్తించాలంటే నిరంతర శిక్షణ అవసరమని అన్నారు. సిబ్బందికి శారీరక వ్యాయామం, ఆయుధాల పనితీరు, ఉపయోగాలు, స్క్వార్డ్ డ్రిల్ మొదలైన అంశాలపై 15 రోజులుగా ఏఆర్ పెరేడ్ గ్రౌండ్ లో శిక్షణ ఇవ్వడం ద్వారా సిబ్బందిలో క్రమశిక్షణ భరితమైన విధి నిర్వహణ అలవరుచుకొని, ఆరోగ్యంగా ఉండటమే కాక, శారీరిక,మానసిక సమస్యలు కూడా దూరమవుతాయని, శారీరక సామర్థ్యం మరింత మెరుగు పడుతుందన్నారు. అదేవిధంగా నిరంతర వీధులతో సిబ్బంది ఒకరికొకరు దూరంగా ఉంటారు కనుక ఈ మొబలైజేషన్ డ్రిల్ వలన అందరూ ఒకచోట కలవడంతో వారి మధ్య స్నేహ సంబంధం పెరిగి, ఒకరికొకరు సమన్వయం కలిగి ఉంటారని, అధికారులతో కూడా పరస్పర సంబంధం పెరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా శాఖపరమైన సమస్యలు నేరుగా తెలుసుకునేందుకు పోలీస్ సిబ్బందితో ముఖాముఖి కార్యక్రమం ఏర్పాటు చేసి సమస్యలు తెలుసుకున్నారు. సీపీ కార్యాలయంలో పరిధిలో పరిష్కరించే పదోన్నతి, ఇంక్రిమెంట్స్,ఇతర సమస్యలను వెంటనే పరిష్కారిస్తామని, ప్రభుత్వ పరంగా రావలసిన బెన్ఫిట్స్ ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కారిస్తామని పోలీస్ కమిషనర్ అన్నారు. మొబలైజేషన్ సందర్భంగా నిర్వహించిన ఫైరింగ్ ప్రాక్టీస్ లో ఉత్తమ ప్రతిభ చూపిన పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా%డ%ఆర్డర్ ప్రసాద్ రావు, ఏఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి, ఏఆర్ ఏసీపీలు నర్సయ్య, సుశీల్ సింగ్, ఆర్ ఐ లు కామరాజు, శ్రీశైలం, సురేష్, తిరుపతి, అప్పలనాయుడు పాల్గొన్నారు.

# రెండు రోజుల దుబ్బ రాజన్న జాతరను తిలకించండి....!

**జాతర మహోత్సవ పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్.**



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఫిబ్రవరి - 02 (అక్షరం న్యూస్):

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం నాగయ్యపల్లి గ్రామంలో ఈ నెల 8, 9 లలో శ్రీ దుబ్బ రాజేశ్వరస్వామి జాతర మహోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం జాతర మహోత్సవ పోస్టర్ ను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆవిష్కరించారు. 8 వ తేదీన మాఘ అమావాస్య రోజున పోచమ్మ బోనాలు నిర్వహించనున్నారు. 9 న శివ కళ్యాణం, రథోత్సవం భక్తులకు దర్శనం ఉంటుందని కమిటి సభ్యులు తెలిపారు. భక్తులు ఈ మహోత్సవంలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బండి కొండయ్య. అచ్చ శంకర్. గుంటి కొమురయ్య. మాసం విష్ణు బండి రజినీకాంత్. తదితరులు ఉన్నారు.


# సింగరేణి కార్మికుల సమస్యలపై జిఎంకు వినతి పత్రం ఇచ్చిన ఐఎన్టీయూసీ



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 2/అక్షరం న్యూస్:**

ఐ ఎన్ టి యు సి ఆర్ జి 1ఏరియా వైస్ ప్రెసిడెంట్ కచ్చకాయల సదానందం ఆధ్వర్యంలో ఆర్ జి 1 ఏరియాలో కార్మికులు,ఉద్యోగులు మహిళాఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై ఆర్ జి జిఎం 1 కి వినతి పత్రం అందజేశారు. అలాగే డీజిఎం పర్సనల్ కి కూడా పలు సమస్యలపై వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా జిఎం కార్మిక సమస్యలనుఎప్పటికప్పుడు పరిష్కరించుటకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ తరఫున నీరటి సాగర్,పోతరవేన సమ్మయ్య,కందికట్ల సమ్మయ్య,కోరే శ్రీనివాస్,సుధాకర్ రెడ్డి,ఎల్ ఆంజనేయులు,తాటికొండ అంజయ్య, కుమార్,గంగాధర్,సివిల్ డిపార్ట్మెంట్ తరఫున ఇతర నాయకులు పాల్గొన్నారు.

# అజ్మీరా కిషోర్ నాయక్‌కు దయాకర్ రెడ్డి పరామర్శ...



ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 2 (అక్షరంన్యూస్)

ఖమ్మం రూరల్ : ఇటీవలె కాళ్లకు సర్జరీ చేయించుకుని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న కాంగ్రెస్ పార్టీ రూరల్ మండల నాయకులు అజ్మీరా కిషోర్ నాయక్ ను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు. త్వరగా గాయం బారి నుంచి కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అజ్మీరా అశోక్ నాయక్, మద్ది వీరా రెడ్డి, మద్ది కిషోర్ రెడ్డి, ఏనుగు వెంకట్ రెడ్డి, బానోత్ రాందాస్ నాయక్, బానోత్ భాస్కర్, మెండె వెంకటేష్ యాదవ్, బానోత్ బాబురావు, రానేరు మురళి, బట్టు మహేష్, ధారవత్ నారాయణ, భూక్యా సర్వర్ సింగ్ , రంజిత్ నాయక్ , బానోత్ మోహన్ తదితరులు ఉన్నారు.


# ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య

రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/ఫిబ్రవరి-02(అక్షరం న్యూస్)



ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ముస్తాబాద్ మండలం మొఱ్ఱయి పల్లి గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. ఎస్ ఐ శేఖర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మొఱ్ఱయి పల్లి గ్రామానికి చెందిన గూడసాగర్ రెడ్డి (18) అనే యువకుడు ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతూ కంప్యూటర్ కోర్స్ నేర్చుకుంటున్నాడని, ఉద్యోగం వస్తుందో లేదో అని బాధపడుతూ ఉండేవాడని, తెలిపారు శుక్రవారం తన వ్యవసాయ పొలం వద్ద ఉరివేసుకొని చనిపోయినాడు అని తెలిపారు. మృతుని తండ్రి గూడ సంజీవరెడ్డి ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు తెలిపారు

# కనగర్తి రోడ్డు నాణ్యత పై సీఎం కార్యాలయం విచారణకు ఆదేశం



ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 02(అక్షరం న్యూస్)

ఓదెల మండలం కనగర్తి గ్రామంలో జె ఎస్ ఆర్ సంస్థ నిర్మాణ%శీ% వేసిన తారు రోడ్డు నిర్మాణంలో జరిగిన అనేక అవకతవకలపై కనగర్తి గ్రామానికి చెందిన చిటికేసి సతీష్ కుమార్ హైదరాబాదులో సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించిన ప్రజావాణిలో 22 డిసెంబర్ రోజున ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుకు స్పందించిన సీఎం కార్యాలయం వెంటనే విచారించి తగు చర్యలు చేపట్ట వలసిందిగా ఆదేశించడంతో.. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం తదుపరి చర్యలో భాగంగా , కనగర్తి రోడ్డు నాణ్యతను పరిశీలించి వారం రోజులలోపు నివేదిక సమర్పించమని జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీరును కోరుతూ హెచ్3/1659-41/2023 తేదీ:12 జనవరి 2024 ద్వారా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారుడు చిటికేసి సతీష్ కుమార్ మాట్లాడుతూ...కనగర్తి గ్రామంలో రోడ్డు నిర్మాణంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించలేదని ,రోడ్డుకు అడ్డంగా మధ్యలో నిలబడిన ఎలక్ట్రిక్ స్తంభాలను సైతం తొలగించకుండానే నిర్మాణం చేశారని ఆయన ఆరోపించారు. అంతేకాకుండా సైడ్ డ్రెయిన్లు నిర్మించకుండానే రోడ్డు వేసినందున వర్షపు నీరు పలువురు ఇండ్లలోకి ప్రవేశించి నష్టం జరిగిందని తెలిపారు.

గతంలో ఇసుక క్వారీల కారణంగా రోడ్డు విధ్వంసం పై గ్రామస్తులు ఆగ్రహిస్తే టీఎస్ఎండిసి వారు అరకొరగా మరమ్మత్తులు నిర్వహించిన రోడ్డుపైనే ఒక్క లేయర్ మాత్రమే కాంక్రీట్ వేసి నాణ్యతలేని రోడ్డు నిర్మించారని ఆయన ఆరోపించారు. ఇట్టి నాణ్యతలేని అక్రమ రోడ్ నిర్మాణంపై తాము గతంలో జిల్లా కలెక్టర్, క్వాలిటీ కంట్రోల్ మరియు విజిలెన్స్ వారికి ఫిర్యాదు చేశామని అయినా ఎలాంటి స్పందన లేనందున ఇటీవల హైదరాబాద్ ప్రజావాణిలో ఫిర్యాదు చేశామని తెలిపారు. ఇప్పటికైనా విచారణ అధికారులు ఎంబి రికార్డులలో నమోదు చేసిన మేరకు నాణ్యత ఉందో లేదో తెలుసుకోవడానికి గ్రామస్తుల సమక్షంలో విచారించాలని ఆయన కోరారు. ఒకవేళ రోడ్డు నిర్మాణంలో వినియోగించిన కంకర పరిమాణం, రోడ్డు ఎత్తు తదితర వివరాలు ఇప్పటికే నమోదైన ఎంబి రికార్డుల ప్రకారం లేదని విచారణలో తేలితే అట్టి మొత్తం కాంట్రాక్టర్ నుండి జరిమానాలతో సహా వసూలు చేసి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులపై కఠిన చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఉత్తమ ప్రతిభ చూపిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు



హనుమకొండ/భీమదేవరపల్లి/ఫిబ్రవరి 2 (అక్షరం న్యూస్):

మండలంలోని ముల్కనూర్ ఆదర్శ పాఠశాలలో గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్ లో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. శుక్రవారం మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల పదవ తరగతి విద్యార్థులకు ముల్కనూర్ ఆదర్శ పాఠశాలలో గంగిశెట్టి జగదీశ్వర్ (రిటైర్డ్ టీచర్) ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ పోటీల్లో ముల్కనూర్ మోడల్ స్కూల్ లో చదువుతున్న ఏ.స్పందన మొదటి బహుమతి గెలుచుకోగా, వంగర రెసిడెన్షియల్ పాఠశాలలో చదువుతున్న బి. శ్రీవల్లి రెండో బహుమతి గెలుచుకుంది. ఈ సందర్భంగా టాలెంట్ టెస్ట్ లో గెలుపొందిన విద్యార్థులకు మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ బండి కుమార్ చేతుల మీదుగా నగదు బహుమతి అందించారు. అనంతరం ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ మాట్లాడుతూ విద్యార్థులను చదువులో ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు స్పష్టం చేశారు. ప్రిన్సిపల్ బండి కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ట్రస్టు ద్వారా చేపడుతున్నటువంటి కార్యక్రమాలు అభినందనీయమన్నారు.

# కల్లూరు మండలానికి దక్కిన అరుదైన గౌరవం

**స్టాఫ్ నర్స్ ఉద్యోగం సాధించిన నరాల మౌనిక దేవి**



ఖమ్మం/కల్లూరు ఫిబ్రవరి 2 (అక్షరంన్యూస్)

కల్లూరు పట్టణంలోని బాలాజీ నగర్ కు చెందిన నరాల మౌనిక దేవి సాఫ్ట నర్స్ ఉద్యోగం సాధించింది ఈ మేరకు హైదరాబాదులో ఆమె ఉన్నతాధికారుల నుండి నియామకు పత్రాలను అందుకున్నారు. మౌనిక దేవి తల్లిదండ్రులు వ్యవసాయం చేసేవారు. ఖమ్మం మమత మెడికల్ కళాశాలలో చదివిన ఆమె మూడువేల ర్యాంకు సాధించి ఈ ఉద్యోగం పొందింది. ఈ సందర్భంగా మౌనిక దేవి మాట్లాడుతూ తన తల్లిదండ్రులు నరాల శ్రీనివాస్, వసుంధర పాటు భర్త గోపికృష్ణ సహకారంతో ఉద్యోగం సాధించినట్లు తెలిపారు. పేదలకు తన సహాయ సహకారాలు, సేవా కార్యక్రమాలు చేపడతానని ఆమె తెలిపారు. తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

# వయసు పైబడిన వీఆర్ఏలకు ఉద్యోగ భద్రత కల్పించండి

**అదనపు కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించిన వీఆర్ఏల వారసులు**



హనుమకొండ/భీమదేవరపల్లి/ఫిబ్రవరి 2 (అక్షరం న్యూస్):

రాష్ట్ర వ్యాప్తంగా గత ప్రభుత్వం వీఆర్ఏలను రెగ్యులర్ చేస్తూ వారి విద్యా అర్హతలను బట్టి వివిధ శాఖలకు బదిలాయించారు.వయసు పైబడిన వీఆర్ఏల వారసులను విధుల్లోకి తీసుకొని వారిని క్రమబద్ధీకరించి వారి అర్హతలను బట్టి వివిధ శాఖల్లోకి బదిలీ చేయాలని శుక్రవారం రోజు భీమదేవరపల్లి తహాసిల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న వీఆర్ఏల వారసులు హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జి కి వినతిపత్రం సమర్పించారు. భీమదేవరపల్లి తహాసిల్దార్ కార్యాలయంలో 30 మంది వీఆర్ఏలకు గాను 21 మంది ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం వివిధ శాఖలకు పంపించగా, వయసు పైబడిన వీఆర్ఏలు 9 మంది ఉన్నారు.కాగా వయసు పైబడిన వీఆర్ఏలను తీసుకోవడానికి నాటి ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నంబర్ 81,85,98 లను అమలు చేసి తమ కుటుంబాలకు న్యాయం చేయాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏ. సునీల్, బి. సతీష్, కె.రాజు,వి.సతీష్, ఎన్. ప్రణయ్,బి. సతీష్,బి. శ్రీనివాస్, పి.యుగంధర్, ఎం. మాలతి లు పాల్గొన్నారు.

## సింగరేణి ఉద్యోగ సంఘం కార్యవర్గం ఎన్నిక...




గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 2/అక్షరం న్యూస్:

ఆర్ జీ1 డివిజన్ వైస్ ప్రెసిడెంట్ గామీర్జా ఫయాజ్ బేగ్ బ్రాంచ్ సెక్రటరీగా,ఇందారం రాయపోషం ప్రచార కార్యదర్శిగా పోగుల శేఖర్ లను నియమించారు.ఆర్ జి త్రీ.వైస్ ప్రెసిడెంట్ గా ఔరగొండ బీరయ్య, బ్రాంచ్ సెక్రటరీగా మాదరబోయిన వెంకటేశం ను ఎన్నిక చేశారు.ఎన్నికైన కమిటీని ఏరియా హాస్పిటల్ రామగుండం1డివైసిఎంఓ డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్ కి పరిచయం చేశారు.సింగరేణి అధికారుల సంఘం జాయింట్ సెక్రెటరీగా ఎన్నికైన సందర్భంగా శాలువా బొకేతో శుభాకాంక్షలు తెలిపారు.సింగరేణి కార్మికులు ఆరోగ్యరీత్యా ఎదుర్కొంటున్న కారణాల వలన సూపర్ స్పెషాలిటీ డాక్టర్లచే ఇక్కడ వైద్య సేవలు అందించాలని కోరారు.అందుకుగాను జిఎం ద్వారా సీఎండి కి విన్నవించి ఆర్జీ1 ఏరియా హాస్పిటల్ సూపర్స్పెషాలిటీ హాస్పిటల్ గా మార్పు చెందాలని కోరడమైనది.ఈ కార్యక్రమంలో ఆర్జీ 1,3 నాయకుల పరిచయం చేసిన తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి కుమారస్వామి పాల్గొని పరిచయం చేయించారు.

# ఆపరేషన్ స్మైల్ లో భాగంగా 21 మంది బాలకార్మికులకు విముక్తి

- **బాలకార్మికులు కనబడితే డయల్100 కి కానీ 1098కి ఫోన్ చేసి పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలి**
- **బాలబాలికలను పనిలో పెట్టుకున్న యాజమానులపై కేసులు నమోదు జిల్లా ఎస్పీ : రోహిత్ రాజు**




భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఫిబ్రవరి.02/ అక్షరం క్రైమ్ న్యూస్‌బీ బాలబాలికలను పనిలో పెట్టుకున్న యాజమానులపై కేసులు నమోదు చేసినట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. బాల కార్మిక వ్యవస్థని నిర్మూలించడంలో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ స్మైల్-ఎక్స్ లో భాగంగా 01.01.2024 నుండి 01.02.2024 వరకు జిల్లా వ్యాప్తంగా ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయ్ బాబు ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ పరిశ్రమలు, వ్యాపార సముదాయాలలో దాడులు నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఒక ప్రకటనలో వెల్లడించారు. జిల్లా మొత్తం ఐదు బృందాలను ఈ దాడులను నిర్వహించడానికి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ దాడులలో భాగంగా మొత్తం 21 మంది బాలకార్మికులను పట్టుకొని వారికి విముక్తి కలిగించడం జరిగిందని తెలిపారు. ఇందులో 07గురు బాలికలు ఉండగా 14 మంది బాలురు ఉన్నారన్నారు. ఇందులో ఇతర రాష్ట్రాలకు చెందిన నలుగురు బాలురు మరియు నలుగురు బాలికలను గుర్తించినట్లు తెలిపారు. బాలబాలికలను పనిలో పెట్టుకున్న యాజమానులపై కేసులు నమోదు చేశామన్నారు. జిల్లాలో మొత్తం 15 కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఆపరేషన్ స్మైల్ ఎక్స్ బృందం పట్టుకున్న వారిని గుర్తించి వారి తల్లిదండ్రులకు సురక్షితంగా అప్పగించి పిల్లల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని వెల్లడించారు. జిల్లాలో ఎక్కడైనా బాలకార్మికులు కనబడితే వెంటనే డయల్100 కి కానీ 1098కి కానీ ఫోన్ చేసి పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు . ఆపరేషన్ స్మైల్ బృందంలో పనిచేసి బాల కార్మికులకు విముక్తి కలిగేలా బాధ్యతలు నిర్వర్తించిన ఆరెఎస్సై రమాదేవి, ఎస్సై శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ నాగయ్య, పీసీలు మల్లికాంబ, శిరీష, రాంబాబు లను ఎస్పీ అభినందించారు.

# పురపాలక సంఘంపై బురదజల్లే ప్రయత్నంలో కాంగ్రెస్ నిరాధారణమైన ఆరోపణలు

### సిరిసిల్ల పురపాలక సంఘం అధ్యక్షురాలు జిందం కళా-చక్రపాణి



రాజన్న సిరిసిల్ల/ ఫిబ్రవరి- 2 (అక్షరం న్యూస్ )

రాజన్న సిరిసిల్ల జిల్లా పురపాలక సంఘంపై కాంగ్రెస్ నాయకులు బురదజల్లే ప్రయత్నం చేస్తూ నిరాధారణమైన అరోపణలు చేస్తున్నారని పురపాలక సంఘం జిందం కళా చక్రపాణి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు కాంగ్రెస్ పార్టీ నాయకులు సిరిసిల్ల పురపాలక సంఘం పై గురువారం రోజు చేసిన వ్యాఖ్యలను ఖండించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కొంతమంది కాంగ్రెస్ నాయకులు పనిగట్టుకుని సిరిసిల్ల పురపాలక సంఘ పాలకవర్గంపై బురదజల్లే ప్రయత్నంలో భాగంగా నిరాధారమైన ఆరోపణలు చేయడం జరిగింది అన్నారు..

ఈ ఆరోపణలు చేసిన వారు గతంలో పురపాలక సంఘ పాలకవర్గ సభ్యులుగా ప్రజలకు సేవలు అందించిన వారే కావడం పురపాలక సంఘ సేవల పట్ల అవగాహన లేకుండా మాట్లాడడం చాలా బాధాకరమని అన్నారు..గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి మంత్రి ప్రస్తుత శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు కృషి వల్ల అప్పటి తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు లు కార్మిక క్షేత్రమైన సిరిసిల్లను అభివృద్ధి చేసే క్రమంలో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడం లక్ష్యంగా దాదాపు రు. 40 కోట్ల రూపాయలను , కొత్తచెరువు వద్ద కాలువ నిర్మాణం కోసం రు. 15 కోట్ల రూపాయలను కేటాయించారని అన్నారు..

దీనిలో భాగంగా పట్టణ అభివృద్ధి కోసం విలీన గ్రామాలను పట్టణాలను కలుపుతూ లింక్ రోడ్లను ఏర్పాటు చేయడం కోసం వివిధ జంక్షన్ లను అభివృద్ధి పరచడం కోసం ప్రజలకు అత్యవసరమగు మౌలిక సదుపాయాలను కల్పించాలని ఉద్దేశంతో నిధులను విడుదల చేసారని తెలిపారు.వచ్చిన నిధులు ప్రజలకు ఉపయోగపడేలా దుర్వినియోగం కాకుండా ఆయా వార్డు కౌన్సిలర్లతో అధికారులతో ప్రత్యేకంగా సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలకు చేయవలసిన అత్యవసర పనులుగా 254 పనులను గుర్తించి తదుపరి చర్యగా పనులను చేపట్టుటకు అధికారిక ఆమోదం అభివృద్ధి పనులు నిర్వహించుటకు ఆమోదం ను జిల్లా కలెక్టర్ తెలిపారని అన్నారు.. తదుపరి టెండర్ ప్రక్రియ కొనసాగించడం కొరకై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సాంకేతిక అనుమతుల కోరుతూ హైదరాబాదులోని ఇంజనీరింగ్ విభాగ అధికారులకు ( ఈ ఎన్ సి కి) పంపించమని25వ తేదీ నాటికి అధికారుల నుండి సాంకేతిక పరమైన అనుమతులు రాగ పనుల్లో ఎక్కడ కూడా అలసత్వం వహించకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా అభివృద్ధి పనుల కోసం టెండర్లను పిలిచామని..

తెలిపారు టెండర్ ప్రక్రియ పూర్తి చేసి ,టెండర్లు ఓపెన్ చేసి అభివృద్ధి పనులను ప్రారంభించేలోపే ఊహించని విధంగా ఎలక్షన్ కోడ్ రావడం వల్ల పనులు ప్రారంభించకపోయామే తప్ప ఇందులో మేము చేసిన అలసత్వం ఎక్కడుంది అన్నారు.. ఈ విషయాన్ని విమర్శిస్తున్న కొంతమంది కాంగ్రెస్ నాయకులలో గతంలో పురపాలక సంఘ పాలకవర్గ సభ్యులుగా కొనసాగిన వారు ఉన్నారు వారికి తెలియదా అని ప్రశ్నించారు..

ఎలక్షన్ల అనంతరం రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు అయిన కాంగ్రెస్ ప్రభుత్వం గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం కేటాయించిన ఈ 40 కోట్ల రూపాయల పనులను తాత్కాలికంగా నిలిపివేయమనడం వాస్తవం కాదా అని అన్నారు..

సిరిసిల్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో చేపట్టవలసిన 40 కోట్ల రూపాయల పనులను నిలిపివేసి ఈరోజు ప్రజలను పక్కదోవ పట్టించేలా కేవలం 2 కోట్ల రూపాయలను సిరిసిల్ల పురపాలక సంఘానికి కేటాయించడం కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎంతవరకు సమంజసం అని అన్నారు ప్రజలందరూ అన్ని విషయాలను గమనిస్తూనే ఉన్నారని అన్నారు... సిరిసిల్ల పురపాలక సంఘం లో విలీన గ్రామాలు కలిసి పట్టణ విస్తీర్ణం పెరగడం వల్ల ప్రజలకు మెరుగైన సేవలు అందించడం కోసం పారిశుధ్య కార్మికులైన ఇతర కార్మికులైన సిబ్బంది ఎక్కువ ఉన్న ఆదాయ వనరులను సృష్టించుకుని పురపాలక సంఘ అభివృద్ధికి పాటుపడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడం కోసం మేము మా పాలకవర్గ సభ్యులం కేటీఆర్ ఆలోచనల ప్రకారం మా వంతు కృషి చేస్తూనే ఉంటున్నామని అన్నారు..


ఇలాంటి కారణాలవల్ల జనరల్ ఫండ్ లో కొంత లోటు ఉన్న మాట వాస్తవమే అని అంతమాత్రాన మున్సిపల్ లో అవినీతి జరుగుతుందని నిరాధారణమైన వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. మున్సిపల్ కు సంబంధించిన అన్ని విషయాల పై బహిరంగ చర్చ కైనా మేము సిద్ధమేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇలా ఏదైనా విమర్శ చేసే ముందు ఆ విమర్శలకు కూడా కట్టుబడి ఉండాలని నిజా నిజాలు తెలుసుకొని మాట్లాడాలని అంటూ రాజకీయ పబ్బం గడుపుకోవడం కోసం అనవసరపు విమర్శలు చేస్తే సహించేది లేదని ఘాటుగా విమర్శించారు.

కాంగ్రెస్ పార్టీ నాయకులు సిరిసిల్ల అభివృద్ధి నీ కోరుకున్నట్లయితే గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరై ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిలిపివేయబడిన దాదాపు 55 కోట్ల అభివృద్ధి పనులకు అనుమతి తీసుకురావాలని మరిన్ని ప్రత్యేక నిధులు తీసుకువచ్చి గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కంటే ఎక్కువ అభివృద్ధి పనులు జరిగేలా గత బిఆర్ఎస్ ప్రభుత్వంతో అభివృద్ధిలో పోటీ పడాలి తప్ప అనవసరమైన విమర్శలను చేస్తూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం పైన బిఆర్ఎస్ నాయకుల పైన బురద జల్లేల చూస్తూ ప్రజలు ఉరుకోరని అన్నారు..

ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్ , కౌన్సిలర్ సభ్యులు దార్నం అరుణ లక్ష్మీనారాయణ , ఆడపు సౌజన్య మహేందర్ , భూక్య రెడ్డి నాయక్ , లింగంపల్లి సత్యనారాయణ మరియు కోఆప్షన్ సభ్యులు ఎండీ ఆస్మా మునీర్ పాల్గొన్నారు.

## పార్లమెంట్ అభ్యర్థిగా అవకాశం ఇవ్వండి..

**ఉట్ల వర ప్రసాద్.**



సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), ఫిబ్రవరి 2, అక్షరం న్యూస్.

పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించాలని సుల్తానాబాద్ కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు,మాజీ జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ట్రైనింగ్ సభ్యులు ఊట్ల వర ప్రసాద్ గాంధీభవన్ లో దరఖాస్తు చేసుకున్నారు, అనంతరం మాట్లాడుతూ గత 25 సంవత్సరాల నుంచి పార్టీలో సేవ చేస్తూ, ఎన్నో ఒడి దుడుకులను ఎదుర్కొని ప్రజలకు అందుబాటులో ఉన్న తనకు ఈ సారి పెద్దపల్లి పార్లిమెంట్ అభ్యర్థి గా అవకాశం కల్పించాలని పార్టీ పెద్దలకు విన్న వించుకున్నారు.ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు,అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దళితుల భూమి ఆక్రమణకు గురి

**తాసిల్దార్ కు వినతి పత్రం అందజేత**



రాజన్న సిరిసిల్ల జిల్లా/గంభీరావుపేట/ఫిబ్రవరి 2(అక్షరం న్యూస్)

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నాగంపేట గ్రామానికి చెందిన అక్రమానికి గురైన దళిత భూమి సర్వే నెంబర్92/%ూ% గల భూమి 12 ఎకరాల 36 గుంటలు భూమిని 1980బి96 లో ప్రభుత్వం దళితులకు ఇంటి స్థలాల కోసం కేటాయించిది ఇట్టి భూమిని. నర్ర రాజిరెడ్డి,మహిపాల్ రెడ్డి, నర్ర మంజుల, అనే వీరు, ప్రభుత్వంమాకు పట్టాలు ఇచ్చిన ధరణిలో అధికారుల అండతో ఆక్రమించుకున్నారు.మాపై అక్రమకేసులు పెట్టి బెదిరింపులకు గురి చేస్తున్నారు. మాభూమి మాకు ఇప్పించేంతవరకు జిల్లా స్థాయిలో దళిత సంఘాల ను కలుపుకొని రస్తారోకోలు ధర్నాలు చేస్తామని హెచ్చరించారు.

## ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత


**రోడ్డు భద్రత నియమాలపై ప్రతిజ్ఞ చేయించిన ఎస్సై శేఖర్ రెడ్డి**



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/ఫిబ్రవరి-02(అక్షరం న్యూస్)

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ఆదేశాల మేరకు రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ముస్తాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులతో రహదారి భద్రత పై అవగాహన కార్యక్రమం ఏర్పటు చేసారు అనంతరం విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ముఖ్యంగా రహదారి భద్రత పట్ల ప్రతి ఒక్కరూ అంకిత భావంతో కృషి చేస్తూ రోడ్డుపై డ్రైవింగ్ చేసే ముందు భద్రతకు సంబంధించిన అన్ని విషయాలపై శ్రద్ధ చూపిస్తూ రోడ్డు మరియు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ, సొంత భద్రతతో పాటు రోడ్డుపై ఉన్న తోటి ప్రయాణికులు అందరికీ కూడా భరోసా ఇస్తూ, ఇతరులకు కూడా రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పించేలా కృషి చేస్తామని, అలాగే రోడ్డు ప్రమాదాల వల్ల గాయపడ్డ వ్యక్తులకు సహాయం చేయడానికి ఎల్లప్పుడూ ముందుంటు స్వచ్ఛమైన ఆరోగ్యకరమైన మరియు సురక్షితమైన రహదారి సంస్కృతి అభివృద్ధికి నిరంతరం సహకరిస్తామని విద్యార్థుల తో ప్రతిజ్ఞ చేయించడం జరిగిందని తెలిపారు.పరిమితికి మించిన వేగంతో వాహనాలు నడపొద్దని సూచించారు. మద్యం సేవించి, సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ, ఓవర్‌టేక్ డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్ వంటి ఉల్లంఘనలతోనే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని వీటి వల్ల జరిగే అనర్థాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## నిర్మలమ్మ బడ్జెట్ లో బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఉసేలేదు: నయీామ్ ఖురేషి



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఫిబ్రవరి.02/ అక్షరం న్యూస్ బీకేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలమ్మ బడ్జెట్ లో బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఉసేలేదని రాష్ట్రా మైనారిటీ నాయకులు నయీామ్ ఖురేషి విస్మయం వ్యక్తం చేశారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన 47.65 లక్షల కోట్ల బడ్జెట్ ఎన్నికల స్టెంట్ ను తలపించిందని ఆరోపించారు. బడ్జెట్ లో తెలంగాణ కు మొండి చెయ్యి చూపించిదని , తమకు మద్దతిచ్చే బడా బాబులకు అనుకూలంగా బడ్జెట్ ను రూపొందించినవారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కు జాతీయ హోదా ప్రకటించలేదని నయీామ్ ఖురేషి పేర్కొన్నారు.

## బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులను అందించిన కాంగ్రెస్ నాయకులు



కొడకండ్ల, జనవరి02(అక్షరం న్యూస్):

పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే హనుమండ్ల యశస్విని రెడ్డి మరియు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఝాన్సీ రెడ్డి ఆదేశానుసారం కొడకండ్ల టౌన్ లో ఎస్సి కాలనీలో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి బొమ్మెర బోయిన.కృష్ణ కిరణం షాప్ సహాయంతో బియ్యం,నిత్యావసర సరుకులను అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నూనెముంతల.సోమనర్సయ్య, మండల ఎస్సిసెల్ అధ్యక్షులు ధర్మారపు బిక్షపతి,సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ బత్తుల వెంకన్న, మండల మహిళఅధ్యక్షురాలు శ్రీవర్ణ,ఎఫ్ఎస్ సిఎస్ డైరెక్టర్ వీరదాసు శ్రీనివాస్,మండల ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు రాయపురం ఉప్పలయ్య, సీనియర్ నాయకులు అందె పెద్ద చంద్రయ్య,శశి కుమార్, యూత్ నాయకులు గుంటుక శ్రీకాంత్,గఫూర్,పల్లె అనిల్ కుమార్, దేవేందర్,సందిప్ తదిరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సులో పాట పాడి అలరించిన "బలగం" ఫేమ్



వరంగల్ జిల్లా/ నర్సంపేట డివిజన్ ఫిబ్రవరి 2 అక్షరం న్యూస్/ :కుటుంబంలోని బంధుత్వాలను, ప్రేమానురాగాలను కళ్ళకు కట్టినట్లు చూపించి సంచలనం సృష్టించి అందరికీ స్ఫూర్తిగా నిలిచిన తెలుగు సినిమా "బలగం" లోని తోడుగా మాతోడు ఉండి...నీడగా మాతో నడిచి...కొడుకులాను మర్చినావా...బిడ్డలను మరచినావా....అంటూ తన గానంతో రెండు తెలుగు రాష్ట్రాలలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్న బలగం గాయకురాలు దుగ్గొండి మండల కేంద్రానికి చెందిన పస్తం కొమురమ్మ శుక్రవారం ఆర్టీసీ నర్సంపేట డిపోకి చెందిన బస్సులో ఎక్కి బలగం సినిమాలోని తోడుగా మాతో ఉండి... నీడగా మాతో నడిచి...అనే పాట పాడి ప్రయాణీకులను అలరించింది. వరంగల్ నుండి నర్సంపేటకు వస్తున్న నర్సంపేట డిపోకి చెందిన ఆర్టీసీ అద్దె బస్సు %ూ03ఖూ% 9918లో కొమురమ్మ గొర్రెకుంట క్రాస్ వద్ద బస్సెక్కి లక్నెపల్లి వరకు ప్రయాణం చేసింది. ఈ సందర్భంగా విధులు నిర్వర్తిస్తున్న కండక్టర్ గొలనకొండ వేణు ప్రయాణీకుల కోరిక మేరకు బలగంలోని తను పాడిన పాట పాడి బస్సులోనున్న ప్రయాణీకులను అలరించింది.

## విద్యార్థులను బెదిరించి దురుసుగా ప్రవర్తించిన ఆర్టీసీ డిపో మేనేజర్

- డిపో మేనేజర్ బేషరతుగా విద్యార్థులకు క్షమాపణ చెప్పాలి
- లేకుంటే విద్యార్థులతో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతాం
- హెచ్చరించిన బిఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్



రాజన్న సిరిసిల్ల/ సిరిసిల్ల అర్బన్/ ఫిబ్రవరి 2 (అక్షరం న్యూస్):

సిరిసిల్ల పాత బస్టాండ్ లో అధిక బస్సులు నడపాలనే విషయములో విద్యార్థులు అడుగగా సిరిసిల్ల ఆర్టీసీ డిపో మేనేజర్ విద్యార్థులపై దురుసుగా మాట్లాడుతూ ఉన్న బస్సులలో అడ్జస్ట్ చేసుకుంటూ వెళ్లాలని ధర్నాలు రస్తారోకోలు చేస్తే మీపై పోలీస్ కేసులు పెడతామని బెదిరించారని బిఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు కంచర రవి గౌడ్ ఆరోపించారు. ఈ సందర్భంగా రవి గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు అంటే అంత చులకనగా కనబడుతున్నారా అని మండిపడ్డారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని సరియైన సమయంలో అధిక బస్సులు నడపాలని గతంలో డిపో మేనేజర్ కు విన్నవించామని అన్నారు. ఇప్పుడు ఎక్కిన బస్సును విద్యార్థులను దింపడం తో ఆర్టీసీ డిపో మేనేజర్ కు విద్యార్థులకు విద్యార్థి నాయకులకు వాగ్వివాదం ఏర్పడింది. దురుసుగా మాట్లాడిన ఆర్టీసీ డిపో మేనేజర్ విద్యార్థులకు బే షరతుగా క్షమాపణ చెప్పాలని లేకుంటే ఐదు వందల మంది విద్యార్థులతో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఇట్టి విషయముపై జిల్లా కలెక్టర్ కు, ఆర్టీసీ ఎండి కి, ఆర్ ఎం కు ఫిర్యాదు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్, నాయకులు జగన్, నవీన్, సందీప్, స్వామి, నరేష్ పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.


# పగలు ఎండ.. రాత్రి చలి

రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/ఫిబ్రవరి-02(అక్షరం న్యూస్)

వాతావరణంలో ఒక్కసారిగా మార్పులు చోటు చేసుకుంటున్నాయి. మొన్నటి వరకు చలితో గజగజ వణికిన జిల్లా ప్రజలకు ఉక్కపోత షురూ అయ్యింది. గత వారం రోజులుగా పగటి పూట ఉష్ణోగ్రతలు పెరుగుతుండగా.. రాత్రి మాత్రం చలి యథాతథంగా ఉంటున్నది. వాతావరణంలో సంభవించే మార్పులతో వృద్ధులు, చిన్న పిల్లలు అనారోగ్యం బారిన పడే అవకాశం ఉన్నందున పలు జాగ్రత్తలు పాటించాలని వైద్యులు చెబుతున్నారు. దంచి కొడుతున్న ఎండలు సాధారణంగా జనవరి నెలాఖరులో చలి తీవ్రంగానే ఉండాలి కానీ వాతావరణం మార్పు వలన పగలు ఎండ రాత్రి చలి గాలులు విస్తున్నాయి

### ఎండలు మొదలయ్యాయి

సాధారణంగా జనవరి నెలాఖరులో చలి తీవ్రంగానే ఉంటుంది. శివరాత్రి వండుగలో శివశివ అనుకుంటూ చలి పోతుందనే నానుడి ఉంది. కానీ ఈ యేడు వేసవి ప్రారంభం కాకముందే జిల్లాలో వేసవికి ముందే ఎండలు మండుతున్నాయి. గత వారం రోజులుగా పగటి ఉష్ణోగ్రత 29-30 డిగ్రీలు నమోదవుతుంది. ఈ ఉదయం వేళ కొద్దిగా చలి అనిపించిన ఉదయం 9 దాటిందంటే సూర్యుడు సుర్రుమంటున్నాడు. వేసవి ప్రారంభంలోనే ఉష్ణోగ్రతలు ఇలా ఉంటే మే మాసం నాటికి 45 డిగ్రీలకు చేరోచ్చని అంచనా వేస్తున్నారు



### చలి చలి

పగటి పూట ఉష్ణోగ్రతలు పెరిగినప్పటికీ రాత్రి వేళలో చలి మాత్రం అలాగే కొనసాగుతున్నది. సాయంత్రం 6.30 గంటల సమయంలో చీకటి పడుతుండగా.. రాత్రి 8-9 గంటల నుంచి ఉదయం7 గంటల వరకు చలి ప్రభావం కనిపిస్తున్నది. గత వారం రోజులుగా రాత్రి వేళ 15-19 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్లు వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు.

### వాతావరణ మార్పులతో ఆందోళన..

వాతావరణంలో ఒక్కసారిగా మార్పులు చోటు చేసుకోవడంతో ప్రతి ఒక్కరూ అనారోగ్యం బారిన పడే అవకాశం ఉందని, చిన్న పిల్లల ఆస్పత్రులు, జనరల్ ఫిజిషియన్ ఆస్పత్రుల్లో జనం కిక్కిరిసిపోతున్నారు. దోమలు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉన్నందున దోమతెరలు లాంటివి వాడాలని, వైద్యుల సలహాలు, సూచనలు పాటించాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

# ప్రభుత్వాన్ని కూల్చే దమ్ముందా

- ఎవడైనా పడగొడతామంటే చీరి చింతకు కడతాం
- పడగొడతామన్న వారిని పండబెట్టి తొక్కుతాం
- పడగొడతామన్న వారి పళ్లు రాలగొడతాం
- అలాంటి వాళ్లను ఊళ్లో యేపచెట్టుకు కట్టి కోదండం ఎక్కిస్తాం
- అలాంటి ఆలోచన వచ్చినోళ్లను ఊర్ల నుంచి తరిమి కొట్టాలి
- ఇంద్రవెల్లి సభ వేదికగా బిఆర్ఎస్ నేతలపై రేవంత్ నిప్పులు
- ఇచ్చిన హామీల మేరకు అమలుకు కట్టుబడి ఉన్నాం
- త్వరలోనే 500 కే గ్యాస్..ప్రియాంక చేతుల మీదుగా ప్రారంభం
- పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌నే గెలిపించాలని పిలుపు



ఇంద్రవెల్లి,ఫిబ్రవరి2( (అక్షరం న్యూస్):

తమ ప్రభుత్వం రెండుమూడు నెలల్లో కూలిపోతుందని.. పగడొడతామ న్నోళ్లను యాపచెట్టుకు కట్టి ఏలాడదీస్తామని, ప్రభుత్వాన్ని పడగొడతామన్న వారిపై సిఎం రేవంత్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. పండబెట్టి తొక్కుతామని ఇంద్రవెల్లి తెలంగాణ పునర్నిర్మాణ సభలో హెచ్చరించారు. ఆరు నెలలే ప్రభుత్వం ఉంటుందంటున్న బీఆర్ఎస్ నేతలపై తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు. మూడు నెలలకో, ఆరు నెలలకో కేసీఆర్ సీఎం అవుతారని ఎవడైనా అంటే పళ్లు రాలగొడతామని హెచ్చరించారు. ఆ ఇంటి మీద పిట్టే ఈ ఇంటి మీద వాలితే కాల్చి పడేస్తామని బీఆర్ఎస్ జంపింగ్ జిలానీలను ఉద్దేశించి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఇంద్రవెల్లి సభలో బీఆర్ఎస్ పార్టీపై సీఎం రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. మూడు, ఆరు నెలల్లో ప్రభుత్వం పడిపోతుందంటూ ప్రచారం చేస్తున్నారని.. అలాంటి వాళ్లను ఊర్లలో వేప చెట్టుకు కట్టి కోదండం వేసి కొట్టాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టాలనే ఆలోచన వచ్చినోళ్లను గ్రామాల్లో తరిమి తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. ఇది ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం.. ప్రజలు ఆశీర్వదించిన ప్రభుత్వం అని.. ప్రభుత్వాన్ని పడగొడతాం అంటూ ఎవరైనా మాట్లాడితే పళ్లు రాలకొట్టండని పిలుపునిచ్చారు. తెలంగాణలో త్వరలో పార్లమెంట్ ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ ఎన్నికల్లో సత్తా చాటి.. ప్రజలు తమవైపే ఉన్నారని చాటుకోవడానికి బీఆర్ఎస్ భగీరథ ప్రయత్నాలు చేస్తోంది. ఇక కాంగ్రెస్ మాత్రం.. 'అసెంబ్లీ మాదే.. పార్లమెంట్ కూడా మాదే..' అని నిరూపించుకోవడానికి వ్యూహ రచన చేస్తోంది. ఇందులో భాగంగా.. ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి నుంచి కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికల శంఖారావం మోగించింది. పార్లమెంట్ నియోజకవర్గాల పర్యటనలో తొలి సభ ఇంద్రవెల్లి నుంచే రేవంత్ ప్రారంభించారు. పోరుగడ్డ ఆదిలాబాద్ నుంచి ప్రచార హోరు మొదలు పెట్టారు. ఇంద్రవెల్లి నుంచే పార్లమెంట్ ఎన్నికల శంఖారావాన్ని సిఎం రేవంత్ పూరించారు. ఈ సభావేదికగా.. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు ప్రకటనలు చేసారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ మాట్లాడుతూ ..మూడు నెలల్లో భారాస అధినేత కేసీఆర్ సీఎం అవుతారని కొందరు అంటున్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టే దమ్ము ఎవరికీ లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అన్ని వర్గాలను నట్టేట ముంచిన కేసీఆర్‌కు ముఖ్యమంత్రి పదవి కాదు కదా.. మంత్రి పదవి కూడా రాదన్నారు. ఆదిలాబాద్ జిల్లా నుంచి లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి కాంగ్రెస్ పార్టీ శ్రీకారం చుట్టింది. శుక్రవారం ఇంద్రవెల్లిలో ఏర్పాటు చేసిన 'తెలంగాణ పునర్నిర్మాణ సభ'లో రేవంత్‌రెడ్డి పాల్గొని సమర శంఖం పూరించారు. 'ఇంద్రవెల్లి మట్టికి గొప్పదనం ఉంది. ఇక్కడ వేసే ప్రతి అడుగులో పోరాట పటిమ ఉంది. చరిత్ర పుటలో పౌరుషం గురించి చర్చించాలంటే రాంజీగోండ్ గురించి ప్రస్తావించాలి. ఆయన పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకున్నాం. అమరవీరుల స్తూపం సాక్షిగా కేసీఆర్ పాలనను అంతం చేశాం. ఆదిలాబాద్ జిల్లాను దత్తత తీసుకుంటాం. గూడేలకు రోడ్లు, నాగోబా ఆలయ అభివృద్ధి పనులను ప్రారంభించాం. ఆదివాసీ ప్రాంతాన్ని అభివృద్ధి వైపు నడిపించే బాధ్యత తీసుకుంటామని అన్నారు. 1981లో కాంగ్రెస్ వాళ్లే ఇంద్రవెల్లిలో అడవి బిడ్డలను పొట్టనపెట్టుకున్నారని కొందరు విమర్శించారు. ఇంద్రవెల్లి దారుణంపై నేను ఆనాడే క్షమాపణ చెప్పాం. సీమాంధ్ర పాలకుల హయాంలో ఆ తప్పు జరిగింది. అప్పుడు జరిగిన తప్పులు సరిచేసేందుకే సోనియా తెలంగాణ ఇచ్చారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణను విధ్వంస రాష్ట్రంగా మార్చారు. భారాస ప్రభుత్వం రూ.7లక్షల కోట్లు అప్పు తెచ్చింది. కేసీఆర్ కుటుంబం కోసమే రాష్ట్రం వచ్చిందా? పదేళ్లలో ఏనాడైనా ఇంద్రవెల్లి అడవిబిడ్డల గురించి ఆలోచించారా? సమస్యల పరిష్కారం కోసం ప్రజాగాయకుడు గద్దర్ ప్రగతి భవన్‌కు వెళ్తే గేటు బయట నిలబెట్టారు. కేసీఆర్‌కు గద్దర్ ఉసురు తగిలింది. కోటి ఎకరాలకు నీళ్లిస్తామని చెప్పి రూ.వేలకోట్లు దోచుకున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు కాలేదు.. అప్పుడే భారాస నేతలు శాపనార్థాలు పెడుతున్నారు. కేసీఆర్ పదేళ్లలో ఏమీ చేయలేదు.. మేము 2 నెలల్లో ఎలా చేయగలం? 15 రోజుల్లో 15 వేల కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేసే బాధ్యత మంత్రివర్గం తీసుకుం టుందని హామీ ఇస్తున్నా. త్వరలో రూ.500 గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రియాంక గాంధీ ప్రారంభిస్తారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్నీ అమలు చేస్తాం. రాష్ట్రంలో 2లక్షల పోస్టులు భర్తీ చేసే బాధ్యత మాది. ఇప్పటికే 7వేల ఉద్యోగాలు ఇచ్చాం. తెలంగాణ ఎవరి చేతుల్లో భద్రంగా ఉంటుందో, ఎవరు అభివృద్ధి పథంలో నడిపిస్తారో ప్రజలు ఆలోచించాలి. ఈ దేశంలో ఉన్నది రెండే కూటములు.. ఒకటి ఎన్డీఏ, రెండోది ఇండియా కూటమి. భారాస ఎంపీలు గెలిస్తే మోదీ దగ్గర తాకట్టుపెట్టి కేసీఆర్ గులాంగిరి చేస్తారు. రాహుల్ గాంధీ ప్రధాని కావాలంటే ఆదిలాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరాలి' అని రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు.లక్ష కోట్ల దోపిడీతో.. గాలికి కొట్టుకుపోయే కాళేశ్వరం ప్రాజెక్ట్ కాదని.. ఇది ప్రజా ప్రభుత్వం అని.. ప్రజల కోసం పని చేస్తున్న ప్రభుత్వం అన్నారు.. ప్రభుత్వం కూలిపోతుందని భ్రమల్లో, కలలో కేసీఆర్ ఉన్నారని.. కేసీఆర్ ఖాందాన్ మొత్తం వచ్చినా.. పండబెట్టి కొడతాం అంటూ హెచ్చరించారు. కేసీఆర్ మళ్లీ సీఎం అవుతారని.. ఎవడైనా చెప్పాడంటే మూతి పళ్లు రాలకొడతాం అంటూ వార్నింగ్ ఇచ్చారు రేవంత్ రెడ్డి. కేసీఆర్ అక్రమ సంపాదనతో.. తన ఫాంహౌస్ కు సీఎం అవుతాడేమో కానీ.. కేసీఆర్ ఈ జన్మలో ఇక ముఖ్యమంత్రి కాడని.. కనీసం మంత్రి కూడా కాదన్నారాయన. ప్రజలకు కేసీఆర్ చేసిన పాపాలకు అనుభవించాల్సిందే అని.. అన్ని వర్గాలను నిట్టనిలువునా మోసం చేసి.. మళ్లీ సిగ్గు లేకుండా పదవి కావాలని కోరుకోవటం ఏంటని ప్రశ్నించారు. తెలంగాణలో ఎంపీలను ఢిల్లీలోని మోదీకి తాకట్టు పెట్టాడంటూ చురకలు అంటించారు. కాంగ్రెస్ పార్టీ గాలి కూడా కేసీఆర్ ను తాకదన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోతుందంటూ బీఆర్ఎస్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలపై తీవ్రంగా మండిపడిన రేవంత్ రెడ్డి.. అదే స్థాయిలో రెచ్చిపోయి వార్నింగ్ ఇచ్చారు.దేశంలో రెండే రెండు కూటములు ఉంటాయని.. ఒకటి మోదీ కూటమి అని, మరొకటి ఇండియా కూటమి అని రేవంత్ వ్యాఖ్యానించారు. కానీ తమ కూటమిలోకి మాత్రం కేసీఆర్‌ను రానివ్వమని తేల్చి చెప్పారు. బీజేపీకి గానీ, బీఆర్ఎస్ గానీ 6 నుంచి 7 ఎంపీ సీట్లు వస్తే రాష్ట్రాన్ని మళ్లీ మోడీకి అమ్ముకుంటారని రేవంత్ జోస్యం చెప్పారు. మోదీ ఎవరి ఖాతాలోనైనా 15 లక్షలు వేశారా అని రేవంత్ ప్రశ్నించారు.గత ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టినా వెనక్కు తగ్గలేదన్నారు. అడవి బిడ్డల ప్రాంతాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తామని చెప్పారు. ఇక్కడి నుంచే కేసీఆర్ ప్రభుత్వాన్ని దించేస్తామని సమర శంఖారావాన్ని పూరించామని చెప్పారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ కొందరి చేతుల్లో బందీ అయిందన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ఆదివాసీల బిడ్డలను ఆదుకుంటామని తెలిపారు. ఆదివాసీలను ఆదుకునేందుకు గత ప్రభుత్వం ప్రయత్నించింది లేదన్నారు. తన కుటుంబానికి ఉద్యోగాలు తప్ప అమరవీరులను, ఈ రాష్ట్ర యువతను కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పట్టించుకోలేదన్నారు.ఈ తెలంగాణ రాష్ట్రం ఎవరి చేతుల్లో భద్రంగా ఉంటుందో ఇప్పటికైనా ఆలోచించమని రేవంత్ రెడ్డి కోరారు. పదిహేను రోజుల్లో పదిహేను వేల కానిస్టేబుల్ పోస్టులను భర్తీ చేస్తామని చెప్పారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడు వేల స్టాఫ్ నర్స్ పోస్టులను భర్తీ చేశామని చెప్పారు. ఆదిలాబాద్‌ను దత్తత తీసుకుని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు.

## ఆర్కే నాయుడు ద 100




హైదరాబాద్,ఫిబ్రవరి2((అక్షరం న్యూస్):

మొగలిరేకులు సీరియల్‌లో ఆర్కే నాయుడుగా బుల్లితెర ప్రేక్షకులకు అలరించిన టాలీవుడ్ నటుడు ఆర్కే సాగర్. 'సిద్దార్థ' అనే సినిమాతో హీరోగా ఎంట్రీ ఇచ్చి, ప్రభాస్ 'మిస్టర్ ఫర్‌ఫెక్ట్', 'షాదీ ముబారక్ సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. ఇక చాలా గ్యాప్ తర్వాత ఆర్కే సాగర్ నటిస్తున్న తాజా చిత్రం 'ద 100' . ఈ సినిమాకు రాఘవ్ ఓంకార్ శశిధర్ దర్శకత్వం వహిస్తున్నాడు. గతంలో దర్శకుడు రాఘవ్ ఓంకార్ డైరెక్ట్ చేసిన ఇండిపెండెంట్ ఫిలిమ్స్ కు చాల అంతర్జాతీయ అవార్డ్స్ వచ్చాయి. ఈ నేపథ్యంలో 'ద 100' సినిమాతో దర్శకుడిగా వెండితెరకు పరిచయం అవుతున్నారు. తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ ఫస్ట్ లుక్ విడుదల చేశారు. ఇక ఈ పోస్టర్ చూస్తుంటే సాగర్ పోలీస్ ఆఫీసర్‌గా కనిపించబోతున్నాడు. ఈ సినిమాపై దర్శకుడు రాఘవ్ ఓంకార్ మాట్లాడుతూ.. ఈ చిత్రంలో సాగర్ విక్రాంత అనే ఐపిఎస్ అధికారి పాత్రలో కనిపించబోతున్నట్లు తెలిపాడు. ఇక 'ద 100' చిత్రంలో తన పాత్ర కోసం ఆర్కే సాగర్ ఫిట్నెస్ మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు ఈ పోస్టర్ చూస్తే అర్థం అవుతుంది. టైటిల్ పోస్టర్ లో పంచింగ్ హ్యాండ్ ని గమనిస్తే.. ఇది ఒక ఇంట్రెస్టింగ్ కాన్సెప్ట్ తో మంచి యాక్షన్ ఎంతటైనర్ గా రాబోతుందని అర్థమవుతుంది. విక్రాంత్ ఐపిఎస్ పాత్రలో ఆర్కే సాగర్ ఇంప్రెస్ చేయనున్నాడు, ఇదొక ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్ అలాగే కమర్షియల్ ఎలిమెంట్స్ ఉండబోతున్నాయని, ఇంట్రెస్టింగ్ స్క్రీన్ ప్లే తో ఈ సినిమా ఉంటుందని ఈ చిత్రం నిర్మాతలు తెలిపాడు. ఈ సినిమాకు శ్యామ్ కె నాయుడు సినిమాటోగ్రఫీ అందిస్తుండగా.. అర్జున్ రెడ్డి, యానిమల్ ఫేమ్ హర్షవర్ధన్ రామేశ్వర్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నాడు. షూటింగ్ పూర్తి చేసుకుని ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్స్ పనుల్లో బిజీగా ఉన్న ఈ చిత్రం త్వరలోనే విడుదల తేదీని ప్రకటించనుంది.

## తమిళంలో అడుగు పెట్టిన నీహారిక

హైదరాబాద్,ఫిబ్రవరి2((అక్షరం న్యూస్):

మెగా ఫ్యామిలీ నుంచి హీరోయిన్ గా వచ్చిన ఒకే ఒక్క నటి నిహారిక కొణిదెల. ఇటీవలే నిహారిక తన భర్త చైతన్యతో విడాకులు తీసుకుంది. విడాకుల తర్వాత నిహారికా చాలా యాక్టవ్ అయ్యింది. సోషల్ మీడియాలో ఈ అమ్మడు రెగ్యులర్ ఫోటోలు షేర్ చేస్తూ.. అభిమానులకు టచ్ లోనే ఉంటుంది. అయితే హీరోయిన్ గా నిహారిక ఎక్కువ సినిమాల్లో నటించలేదు. ఆమె తిరిగి సినిమాల్లో హీరోయిన్ గా నటించాలని మెగా ఫ్యాన్స్ ఎప్పటినుంచో కోరుకుంటున్నారు. ఎట్టకేలకు ఇప్పుడు నిహారిక సినిమాల్లోకి రీ ఎంట్రీ ఇస్తుంది. దాదాపు ఐదేళ్ల తర్వాత నిహారిక సినిమాలో నటించనుంది. నిహారిక 2016లో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. 'ఒక మనసు' సినిమాతో హీరోయిన్ గా మారింది నిహారిక. ఈ సినిమాలో నాగ శౌర్య హీరోగా నటించాడు. అయితే ఈ సినిమా ఆశించిన స్థాయిలో విజయం సాధించలేకపోయింది. ఆతర్వాత ఒకటి రెండు సినిమాల్లో నటించింది. మెల్లగా సినిమాలకు దూరమైన ఈ చిన్నది యూట్యూబ్ వీడియోలు చేస్తూ బిజీ అయ్యింది. ఆ తర్వాత నిర్మాణరంగం వైపు అడుగులేసింది.ఇన్నాళ్లకు మళ్లీ నటనతో ఆకట్టుకోవడానికి రెడీ అవుతుంది నిహారిక.తమిళంలో నిహారిక కొత్త సినిమా రెడీ అవుతోంది. ఈ చిత్రానికి 'మద్రాస్కరణ్' అనే టైటిల్ ను ఖరారు చేశారు. మలయాళ నటుడు షేన్ నిగమ్‌తో కలిసి నిహారిక స్క్రీన్‌ను పంచుకుంటుంది. షేన్‌కి ఇదే తొలి తమిళ సినిమా. నిహారికకు ఇది రెండో తమిళ చిత్రం. గతంలో నిహారిక 'ఒరు నల్ల బల్ పాతు సోల్రన్' అనే తమిళ సినిమాలో నటించింది. తాజాగా ఈ సినిమా నుంచి నిహారిక పోస్టర్ ను రిలీజ్ చేశారు.

# నటి పూనమ్ పాండే హఠాన్మరణం

### గర్భాశయ క్యాన్సర్‌తో మరణించినట్లు వెల్లడి

హైదరాబాద్,ఫిబ్రవరి2((అక్షరం న్యూస్):

బాలీవుడ్ మోడల్, హీరోయిన్ పూనమ్‌పాండే శుక్రవారం హఠాన్మరణం చెందారు. కొన్నాళ్లుగా గర్భాశయ క్యాన్సర్‌తో బాధపడుతున్న ఆమె ఉదయం తుది శ్వాస విడిచారు. ఈ విషయాన్ని ఆమె సిబ్బంది సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. పూనమ్ మరణించే సమయానికి క్యాన్సర్ ఫైనల్ స్టేజ్‌లో ఉందని, ఉత్తర ప్రదేశ‌లోని తన స్వగృహంలోనే ఆమె కన్ను మూసిందని మేనేజర్ పారుల్ వెల్లడించారు. ఇంటర్ చదువుతుండగా మోడలింగ్‌లోకి వచ్చిన పూనమ్ నషా చిత్రంతో బాలీవుడ్‌కి హీరోయినగా ఎంట్రీ ఇచ్చింది. అర్ధ నగ్న ఫొటోలతో కుర్రకారుకి నిద్ర లేకుండా చేసేది. అందాల ప్రదర్శనే ఆమెను అనేక వివాదాల్లోకి లాగింది. విమర్శలకు గురి చేసింది. హీరోయినగా కంటే ఆమె వివాదాలతోనే ఎక్కువ పాపులారిటీ సంపాదించింది. గర్భాశయ క్యాన్సర్‌తో పూనమ్ మృతి చెందిందనట్లు పూనమ్ పాండే రియల్ అనే ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పోస్ట్ చేశారు. ఈ పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వార్త విన్న పూనమ్ అభిమానులు షాక్‌కు గురవుతున్నారు. 'ఈ ఉదయం మాకు చాలా కఠినమైనది. గర్భాశయ క్యాన్సర్‌తో పూనమ్ పాండే మరణించారని తెలియజేయడానికి చాలా బాధపడుతున్నాను. ఈ దుఃఖ సమయంలో ఆమెను గుర్తుచేసుకోవాల్సి ఉంది' అని ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పేర్కొన్నారు. కాన్పూర్‌లో జన్మించిన పూనమ్ పాండే మోడల్‌గా కెరీర్ ప్రారంభించింది. తొలుత ఓ షార్ట్ ఫిల్మ్‌లో నటించి 2013లో 'నషాతో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టి తొలి చిత్రంతోనే హాట్‌బ్యూటీగా గుర్తింపు తెచ్చుకుంది. హిందీతోపాటు కన్నడ, తెలుగు, బోజ్‌పురి భాషల్లో నటించింది. తెలుగులో మాలిని అండ్ కో చిత్రంలో నటించింది. ఆమె నటించిన చివరి చిత్రం ద జర్నీ ఆఫ్ కర్మ. అయితే సినిమాల కన్నా ఆమె వివాదస్పద వ్యాఖ్యలతోనే ఫేమస్ అయింది. సెమీ న్యూడ్ ఫొటోలతో సోషల్ మీడియాను హీటెక్కించేది. అయోధ్యలో రామ్‌లల్లా ప్రాణ ప్రతిష్ఠ రోజున జై శ్రీరామ్ అంటూ ఇనస్టాగ్రామ్‌లో పోస్ట్ చేసింది పూనమ్. ఇంటిపై హనుమాన జెండా ఎగురవేసింది. తులసి మొక్క ముందు దీపారాధన చేసిన ఫొటోలను షేర్ చేసింది. అయితే ఆ ఫోటోలో ఆమె కనిపించలేదు. ఆ తదుపరి మూడు రోజుల క్రితం ఓ క్రూజ్ షిప్‌లో తన సిబ్బందితో ప్రయాణిస్తున్న వీడియో షేర్ చేసింది. ఆ వీడియోలో చాలా ఆరోగ్యంగా ఉన్నట్లు కనిపించింది. 2011 వరల్డ్ కప్ సమయంలో ఇండియా గెలిస్తే నగ్న ప్రదర్శన చేస్తానని ఓ వీడియో ద్వారా తెలిపి జనాలకు షాక్ ఇచ్చింది పూనమ్. బీసీసీఐ అందుకు అంగీకరించకపోవడంతో పాటు ఆమెపై మండిపడటంతో వెనకడుగు వేసింది. 2020లో సామ్ బాంబేని పెళ్లి చేసుకుంది. కొన్ని రోజులకే ఇద్దరి మధ్య వివాదాలు తలెత్తాయి. శారీరక, మానసిక వేధింపులకు గురి చేస్తున్నాడని ఓ సందర్భంలో ఆరోపించింది. హనీమూన్ కోసం గోవా వెళ్లిన సందర్భంలో ఇద్దరి మధ్య మరోసారి గొడవ జరగడంతో గోవా పోలీసులకు ఫిర్యాదు చేసింది. తనపై దాడికి దిగాడని ఫిర్యాదులో పేర్కొంది. తర్వాత ఆమె సామ్‌కు విడాకులిచ్చింది. అప్పటి నుంచి పూనమ్ ఒంటరిగానే ఉంటోంది. 2014లో తన వ్యక్తిగత వెబ్‌సైట్‌లో అసభ్యకర వీడియోలు పోస్ట్ చేసినందుకు గానూ అనేక విమర్శలు ఎదుర్కొంది. 2019లో పూనమ్ బోల్డ్ కంటెంట్, హాట్ ఫొటోలు, వీడియోలతో ఓ యాప్ డెవలప్ చేయించింది. దానిని లాంచ్ చేయడానికి ప్రయత్నించగా అది పాలసీలకు వ్యతిరేకంగా ఉందని గూగుల్ ప్లే స్టోర్‌లో తిరస్కరించింది. ఆ యాప్‌ను కొంతకాలం తన పర్సనల్ వెబ్‌సైట్‌లో ఉంచింది. తర్వాత ఆ సైట్ నుంచి కూడా ఆ కంటెంట్‌ను తొలగించారు. లాక్ డౌన్ సమయంలో కొవిడ్ నిబంధనలను ఉల్లంఘించినందుకు ముంబై పోలీసులు ఆమెను అరెస్ట్ చేశారు. కరోనా- లాక్ డౌన్ లో వీధుల్లో తిరగడానికి అనుమతి లేని సమయంలో నిబంధనలు లెక్క చేయకుండా భర్తతో కలిసి వీధుల్లో విహరిస్తుండగా పోలీసులు ఆమెను అరెస్ట్ చేశారు. అంతేకాదు సోషల్ మీడియా నుంచి కూడా ఆమెకు విమర్శలు ఎదురయ్యాయి.



## చిరంజీవికి చిన్ని కృష్ణ క్షమాపణలు

హైదరాబాద్,ఫిబ్రవరి2((అక్షరం న్యూస్):

టాలీవుడ్ ప్రముఖ సినీ రచయిత చిన్నికృష్ణ.. పద్మవిభూషణ్ మెగాస్టార్ చిరంజీవికి క్షమాపణలు చెప్పారు. 'ఇంద్ర'లాంటి బ్లాక్‌బస్టర్ హిట్ ఇచ్చినా తనను చిరంజీవి ఇంటికి పిలిచి భోజనం కూడా పెట్టలేదని అప్పట్లో చిన్నికృష్ణ సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. అంతే కాకుండా చిరంజీవిని దుర్భాషలాడుతూ మాట్లాడారు. అయితే తాజాగా ఈ వ్యాఖ్యలపై చిరంజీవికి క్షమాపణలు చెబుతూ ఎమోషనల్ వీడియో విడుదల చేశాడు. చిరంజీవికి పద్మవిభూషణ్ వచ్చిందని తెలిసి చాలా సంతోషించా. ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపాను. ఈ భూమ్మీద పుట్టిన అందరూ అనను కానీ కొందరు తప్పులు చేస్తారు. తప్పులు మాట్లాడతారు అన్నది నగ్నసత్యం. నా మీద నమ్మకంతో నన్ను పిలిచి ఇంద్ర సినిమా ఇచ్చిన చిరంజీవిగారిని నాకు బ్యాడ్ టైమ్ నడుస్తున్న సమయంలో పేర్లు చెప్పను కానీ కొందరి ప్రభావం వల్ల అన్నయ్యపై పలు వ్యాఖ్యలు చేశాను. నోటికొచ్చినట్లు మాట్లాడాను. ఇష్యూ జరిగినప్పటి నుంచి ఇప్పటిదాకా చిరంజీవిగారికి ఎదుటపడలేదు. ఆయనకు పద్మ విభూషణ్ వచ్చిందని విష్ చేయడానికి ఇంటికివెళితే ఆయన నన్ను రిసీవ్ చేసుకున్న విధానం, నా భార్యబిడ్డలు, వారి బాగోగులు గురించి అడిగిన తీరు చూసి నాలో నేనే బాధ పడ్డాను. 'ఇలాంటి వ్యక్తినా నా నోటితో తప్పుగా మాట్లాడాను' అని నా తప్పు తెలుసుకుని క్షమించమని అన్నయ్యను అడిగాను. ఎంతో ఆప్యాయంగా మాట్లాడారు. అన్నయ్య మనసారా మాట్లాడటమే కాకుండా 'కలిసి పని చేద్దాం.. మంచి కథ చూడు' అన్నారు. ఈసారి మీతో చేయబోయే సినిమా దేశమంతా గుర్తుంచుకునేలా ఉంటుంది అన్నయ్య. అంత గొప్ప కథ రాస్తాను. అంటూ అన్నయ్యకు తెలిపాను. మళ్లీ జన్మంటూ ఉంటే ఆయనకు సోదరుడిగా పుట్టాలని కోరుకుంటున్నాను అంటూ చిన్నికృష్ణ చెప్పుకొచ్చాడు



# బలగం తరవాత మరో గ్రామీణ నేపథ్యం

### ప్రజలకు దగ్గరగా అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్

హైదరాబాద్,ఫిబ్రవరి2((అక్షరం న్యూస్):

యువ నటుడు సుహాస్ ఇంతకు ముందు 'కలర్ ఫోటో' సినిమాతో వచ్చీరాగానే జాతీయ అవార్డు గెలుచుకుంది. తరువాత 'రైటర్ పద్మభూషణ్' అనే సినిమాలో కూడా కథానాయకుడిగా చేసాడు, ఆ సినిమాకి మిశ్రమ స్పందన వచ్చింది, కానీ నిర్మాతకి డబ్బులు వచ్చాయి అన్నారు. ఇప్పుడు అదే సుహాస్ 'అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్' అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఇంతకు ముందు అతని రెండు సినిమాలకి ఇద్దరు కొత్త దర్శకులు పరిచయం అయితే, ఈ సినిమాతో దుష్యంత్ అనే ఇంకో దర్శకుడు పరిచయం అయ్యాడు. ఈ సినిమాకి గీత ఆర్ట్స్ లాంటి పెద్ద సంస్థ వెనకాల నిలుచుంది. ధీరజ్ మొగిలినేని ఈ సినిమాకి నిర్మాత. ప్రముఖ నిర్మాత గీత ఆర్ట్స్ బన్నీ వాస్, దర్శక నిర్మాత వెంకటేష్ మహాలు ఈ సినిమాకి సమర్పకులుగా వున్నారు. ఈ సినిమా కథా నేపథ్యం దర్శకుడు దుశ్యంత్ తన స్వీయ అనుభవాలు, అలాగే తన ఊర్లో జరిగిన కొన్ని నిజ సంఘటనల ఆధారంగా తీశానని విడుదలకి ముందు చెప్పారు. నటి శరణ్య ఇందులో ఇంకో ప్రధాన పాత్ర పోషించింది. ఈ కథ ఒక పీరియడ్ డ్రామా అంటే 2007 ప్రాంతంలో అంబాజిపేట అనే గ్రామంలో జరిగినది. ఆ ఊర్లో పెద్ద మనిషిగా వున్న వెంకట్ (నితిన్ ప్రసన్న), అదే వూర్లో చాలామందికి అప్పులు ఇచ్చి వడ్డీలు వసూలు చేసుకుంటూ ఉంటాడు. ఆలా వూర్లో చాలామందిని తన గుప్పిట్లో పెట్టుకుంటాడు. అతని దగ్గర డబ్బులు తీసుకున్న ఆ ఊరి గ్రామస్థులు కొందరు అతను అసలు డబ్బులు ఎప్పుడు కట్టమంటాడా అని అతనికి భయపడుతూ బతుకుతూ ఉంటారు. అదే గ్రామంలో మల్లి (సుహాస్) తన కులవృత్తిని చేసుకుంటూనే మ్యారేజి బ్యాండులో పని చేస్తుంటాడు. అతను అక్క పద్మ (శరణ్య) కవలలు, పద్మ చదువుకున్నది, అందుకని అదే ఊర్లో వున్న స్కూల్ లో ఉపాధ్యాయురాలిగా పని చేస్తుంటుంది. పద్మకు వుద్యోగం ఇప్పించింది వెంకట్ అని, అతనికి పద్మకి మధ్య ఏదో సంబంధం ఉందని ఊరంతా పుకార్లు నడుస్తుంటాయి. ఇదిలా ఉండగా మల్లి, వెంకట్ చెల్లి లక్ష్మి (శివానీ) ని ప్రేమిస్తాడు, ఆమెకి కూడా మల్లి అంటే ఇష్టం. మల్లి, పద్మ ల పుట్టినరోజు నాడు ఒక సంఘటన జరుగుతుంది, అది ఇంకో సంఘటనకి దారితీస్తుంది. ఇక ఇక్కడ నుండి కథ మొదలవుతుంది. ఆరోజు ఏమైంది, డబ్బు, పరపతి, అధికులం అనుకున్న వెంకట్ ఏమి చేసాడు, అతను చేసిన పనికి మల్లి, పద్మలు ఎలా ప్రతిస్పందించారు, లక్ష్మి, మల్లిల ప్రేమ సఫలం అయిందా, చివరకి ఈ సంఘటనలు అన్నీ ఎటు దారితీసాయి అనేది సినిమా కథ. ఈమధ్య కాలంలో 'బలగం' తరువాత సహజసిద్ధమైన కథతో, సన్నివేశాలతో, తెరమీద నటులు కాకుండా ఆయా పాత్రలు మాత్రమే కనపడే సినిమా ఏదైనా వచ్చింది అంటే అది ఈ 'అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్' మాత్రమే అని చెప్పొచ్చు. దర్శకుడు దుష్యంత్ ఒక చిన్న సంఘటన ఆధారంగా రాసుకున్న కథ వెండితెర మీద అంతే సహజంగా చూపించడంలో సఫలం అయ్యాడు. ఈ సినిమాతో పరిశ్రమకి ఇంకో కొత్త యువ దర్శకుడు పరిచయం అయ్యాడు అనే చెప్పాలి. సమాజంలో

అధికులం, డబ్బు, పరపతి, అహంకారంతో విర్రవీగే ఊరి పెద్దమనిషిగా చెలామణి అయ్యే అతనిని బయపడి బతుకుతున్న ఆ ఊరి ప్రజలు, ఓపిక నశించిపోయి ఎదురుతిరిగే కొంతమంది యువకులు, ఇలాంటి కథలు ఎన్నో గ్రామాల్లో జరిగాయి. విన్నాం కూడా. ఈ 'అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్' కథ కూడా అటువంటిదే, కొత్తదేమీ కాదు, కానీ దర్శకుడు ఈ కథని చాలా సహజంగా కొత్తగా చూపించాడు. ఇది ఒక ప్రేమ కథ అనుకుంటే పొరపాటే, ఒక యువతి తన ఆత్మభిమానం కోసం పోరాటం చేసే కథ. దర్శకుడు ప్రతీ సన్నివేశాన్నీ ఎక్కడ నాన్చకుండా చాలా చక్కగా సహజంగా చూపించాడు. ముఖ్యంగా రెండో సగంలో భావోద్వేగాలు చాలా ఎక్కువగా ఉంటాయి, ప్రేక్షకుల హృదయాల్ని కట్టి పడేస్తాయి. ఇక ఈ సినిమాకి సంగీతం ఇచ్చిన శేఖర్ చంద్ర చాలా అద్భుతమైన నేపథ్య సంగీతం సమకూర్చాడు అనే చెప్పాలి. కొన్ని సన్నివేశాలకి ప్రేక్షకులు చప్పట్లు కొట్టారంటే దానికి ఒక ప్రధాన కారణం శేఖర్ చంద్ర ఇచ్చిన సంగీతం అనే చెప్పాలి. పాటలు, నేపథ్య సంగీతం రెండూ బాగుంటాయి. అలాగే ఛాయాగ్రహణం ఈ సినిమా కథకి అనుగుణంగా ఉంటుంది, ఆ వూరు, ప్రజలు, సన్నివేశాలు సహజంగా కనపడటానికి ఛాయాగ్రహణం ఎంతో ఉపయోగపడింది. పద్మకి రాసిన మాటలు హత్తుకుంటాయి, ఆలోచింపచేస్తాయి. గ్రామీణ వాతావరణంలో వచ్చిన సినిమాలు వున్నా, ఒక మహిళా పాత్రని ఇంత బలంగా చూపించడం ఈమధ్య కాలంలో ఈ సినిమాలోనే చూపించాడు దర్శకుడు. పతాక సన్నివేశాలు కూడా వైవిధ్యంగా ఉంటాయి, ఒకరికొకరు చంపుకోవటం కాదు పరిష్కారం, మనం చంపితే హంతకుడు అంటారు అనే మాటతో బాగా చూపించాడు. 'అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్' సినిమా ఎంతో సహజ సిద్ధంగా, ఎక్కడో ఇలా జరిగే ఉంటుంది అని అనుకునే సంఘటనలతో రాసిన కథ. దర్శకుడు దుష్యంత్ కి పూర్తి మార్కులు, అలాగే నటీనటులు అందరూ ఎంతో సహజంగా నటిస్తూ, ప్రతి సన్నివేశాన్ని ఆకట్టుకునేట్టు చేశారు. ముఖ్యంగా శరణ్య పాత్రకి ఈలలు చెప్పట్లు, సుహాస్ మరో అద్భుతమైన పాత్ర పోషించాడు. మన చుట్టుపక్కల జరిగే సంఘటనలతో మన తెలుగు కథని, భావోద్వేగమైన సన్నివేశాలతో ఎలా ప్రేక్షకుల మెప్పు పొందాలో చూపించిన సినిమా ఇది.



## మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల ఇన్ఫోసిస్ కంపెనీ సందర్శన




**పెద్దపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 2 అక్షరం న్యూస్:** తెలంగాణ అకాడమీ స్కిల్ అండ్ నాలెడ్జ్ వారి ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల యొక్క విద్యార్థులు ఇన్ఫోసిస్ కంపెనీ ఆహ్వానం మేరకు సందర్శించారు. ఇందులో భాగంగా విద్యార్థులు తమ యొక్క సందేహాలను కంపెనీ యొక్క అనుభవజ్ఞులైన ఉద్యోగులచే నివృత్తి చేసుకోవడం జరిగింది. కళాశాల చైర్మన్ ఎడవెల్లి నవీన్ గారు మాట్లాడుతూ ఇన్ఫోసిస్ కంపెనీ మరియు టాస్క్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. కళాశాల డైరెక్టర్ ఏ నవత గారు మాట్లాడుతూ విద్యార్థులు ఇటువంటి ఇండస్ట్రీ సందర్శనల వలన తమ యొక్క నైపుణ్యాన్ని మెరుగుపరచుకోవడం జరుగుతుందని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.శ్రీనివాస్ గారు మాట్లాడుతూ తమ విద్యార్థులు ప్రతి సంవత్సరం వివిధ రంగాలకు సంబంధించిన కంపెనీలను సందర్శించుతూ తమ యొక్క ప్రాక్టికల్ అవగాహనను పెంపొందించుకుంటున్నారని తెలియజేశారు. ఇందులో భాగంగా అకౌంట్స్ అధికారి పి. పవన్ కుమార్, ప్లేస్మెంట్ ఆఫీసర్ కె .వెంకటేశ్వర్లు మరియు విభాగపు అధిపతులు బూర్ల శ్రీనివాస్, ఆడిచర్ల రమేష్, వంశి రాజ్, నికిత మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## బానోత్ రాజేష్ నాయక్ స్మారకార్థం మనో చైతన్య వికలాంగులకు అన్నదానం



గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 2/అక్షరం న్యూస్:
మాస్ తిరుపతి మేన అల్లుడు స్వర్గీయ బానవోత్ రాజేశ్ నాయక్ జయంతి సంధర్భంగా మనో చైతన్య వికలాంగుల పాటశాలలో పిల్లలకు అన్న దానం కార్య క్రమం చేశారు. కార్య క్రమానికి ముఖ్య అతిథిగా నాగార్జున అభిమాన సంఘాల ఐక్య వేదిక జిల్లా చైర్మెన్ గుండేటి రాజేశ్ పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమంలో తల్లీ తండ్రులు పర్యా. కవిత, మిత్రులు మెతుకు అవినాష్, నగవత్ శంకర్ నాయక్, తిరుపతి నాయక్, డి కృష్ణ కుమార్ పాల్గొన్నారు

## పద్మశ్రీ అవార్డు గ్రహీతగడ్డం సమ్మయ్యను సన్మానించిన కళాకారులు



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం) న్యూస్ ఫిబ్రవరి 2:** కేంద్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్న జనగామ జిల్లా దేవరుప్పుల మండలం అప్పిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ చిందు యక్షగాన కళాకారులు గడ్డం సమ్మయ్యను కళాకారులు శుక్రవారం శాలువాలతో సత్కరించి జ్ఞాపకను అందజేశారు. మండలంలోని కొమల్ల గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమ చిత్రకారుకుజనగామ జిల్లా ఆర్టిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు గజవెల్లి విజయకుమార్ ,తెలంగాణ ఉద్యమ కళాకారులు నవరస కలామండలి అధ్యక్షులు గజవెల్లి శివాజీ మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించడంఈ సందర్భంగా శివాజీ,విజయకుమార్ మాట్లాడుతూఅట్టడుగు స్థాయి నుండి పద్మశ్రీ అవార్డు వరకు ఆయన ఎదిగిన తీరు నేటి తరానికి ఆదర్శమని,ప్రాచీన కలకు ఈ అవార్డు ద్వారా జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడంగడ్డం సమ్మన్న అభినందనీయులని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గజవెల్లి ప్రతాప్,చింటు,కనకయ్య,రాజేష్ ,హిమగిరి ,మురళి కృష్ణ,సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం...



**ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 2 (అక్షరంన్యూస్):** తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన ఇస్నపల్లి పెద్దకృష్ణ (31 ) (ప్రసన్నకుమార్) ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. తల్లాడవైపు నుండి తన స్వగ్రామం అన్నారుగూడెం గ్రామానికి ఆటోలో వస్తుండగా అన్నారుగూడెం గ్రామ సమీపంలోని కాలువకట్ట వద్ద ప్రధాన రహదారిలో ఆటో ఒక్కసారిగా పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో పెద్దకృష్ణ తలకు తీవ్ర గాయాలు కావడంతోపాటు రక్తస్రావం జరిగింది. వెంటనే హుటాహుటీనా 108 ద్వారా ఖమ్మం ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆటోలో ఉన్న భార్యకు స్వల్ప గాయాలు అయ్యాయి. మృతునికి ఇద్దరు చిన్నపిల్లలు పాప, బాబు ఉన్నారు. పెద్దకృష్ణ తండ్రి నరసింహారావు ఫిర్యాదు మేరకు తల్లాడ ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తల్లాడ నూతన ఎస్సై కొండల్ రావును సన్మానించిన ఎంపీటీసీ చల్లా తిరుమలదేవి దంపతులు



**ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 2 (అక్షరంన్యూస్):** తల్లాడ పోలీస్ స్టేషన్ లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన బి. కొండల్ రావును తల్లాడ ఎంపీటీసీ-2 చల్లా తిరుమలదేవి, నాయకులు చల్లా నాగులు దంపతులు శుక్రవారం సన్మానించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఎస్సైను వారు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాలు, పూలమాలలతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా వారు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మండల నాయకులు మర్రి శీను ఉన్నారు.

## ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే ఆదికి కృతజ్ఞతలు తెలిపిన

# మున్నూరు కాపు సంఘ సభ్యులు

**- మున్నూరు కాపు సత్రం 11వ వార్షికోత్సవ వేడుకలకు మున్నూరు కాపు సంఘ సభ్యులను ఆహ్వానించిన కొండ దేవన్న.**
**- మున్నూరు కాపు కార్పొరేషన్ కు హామీ ఇచ్చిన బీసీ శాఖమంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్-వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్.**




**రాజన్న సిరిసిల్ల/ వేములవాడ, ఫిబ్రవరి - 02 (అక్షరం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ఎక్కువజానాభ కల్గియున్న మున్నూరుకాపులు ఇట్టి సామాజిక వర్గానికి మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని గత ప్రభుత్వంలో పది సంవత్సరాలుగా పోరాటం చేయడం జరిగింది కాని నేటివరకు కార్పొరేషన్ ను ఏర్పాటు చేయలేకపోయారు కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని చెప్పిన సందర్భంగా మున్నూరుకాపు రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య. ఆధ్వర్యంలో అన్ని జిల్లాల అధ్యక్షులతో కలిసి ఆది శ్రీనివాస్ వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ని మరియు బీసీ శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ వార్లను కలిసి కార్పొరేషన్ గురించి అడుగగ వెంటనే స్పందించి తప్పకుండా కార్పొరేషన్ ఏర్పాటు చేస్తాము అని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా మంత్రి కి మా వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ప్రభుత్వ విప్ కి వేములవాడ పట్టణ మున్నూరుకాపు సంఘం తరుపున కులబాందవుల తరుపున ప్రత్యేక హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేయనైనది. అదే విధంగా వేములవాడ పట్టణంలో గత పది సంవత్సరాలనుండి నడిపిస్తున్న మున్నూరుకాపు నిత్యాన్నాసత్రం 11వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా సత్రం ట్రస్ట్ సభ్యులు 11వ వార్షికోత్సవ వేడుకలను తేదీ 4/2/2024 ఆదివారం రోజున ఉదయం 10 గంటలకు ఘణంగా నిర్వహిస్తున్నారు ఇట్టి వార్షికోత్సవ వేడుకల్లో కుల బాంధవులందరు అధిక సంఖ్యలో రావలసిందిగా అని తెలియజేయనైనది ఇట్టి కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు బింగి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కోయినేని బాలయ్య, ఉప్పుల దేవరాజు, వరి లక్ష్మీనారాయణ, నామాల శేఖర్ , సార శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# 6న బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ సన్నాహక సమావేశం

**- మాజీ ఎమ్మెల్యే బీ.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్.**




**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 2/అక్షరం న్యూస్:** ఈనెల 6న ఉదయం 11 గంటలకు ఎన్టిపిసిలోని లక్ష్మీ నరసింహ గార్డెన్స్ లో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ స్థాయి పార్లమెంట్ సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నట్లు పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తెలిపారు. గోదావరిఖని చౌరస్తా సమీపంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కేసీఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గం లో పార్లమెంట్ సన్నాహక సమావేశాలునిర్వహించడం జరుగుతోందని,అందులో భాగంగా రామగుండం నియోజకవర్గస్థాయి పార్లమెంట్ సన్నాహక సమావేశం ఈనెల 6న ఎన్టీపీసీలోని లక్ష్మీ నరసింహ గార్డెన్స్ లో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి రాష్ట్ర మాజీ మంత్రులు వేముల ప్రశాంత్ రెడ్డి, కొప్పుల ఈశ్వర్ ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. నియోజకవర్గంలోని గ్రామ, పట్టణ,డివిజన్ల అధ్యక్షులు,అధికారప్రతినిధులు,మాజీ సర్పంచులు, కార్పొరేటర్లు, ఎంపిటిసిలు,జడ్పీటిసి,మహిళా, మైనారిటీ,విద్యార్థి,యువజన విభాగం నాయకులు కార్యకర్తలను అధిక సంఖ్యలో తరలించి,సమావేశం విజయవంతానికి కృషి చేయాలని కోరారు. బాధ్యతలలో భాగస్వామ్యం కోసం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించనున్నామన్నారు. అలాగే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గత పదేళ్ల పాలనలో రాష్ట్రం గణనీయమైన అభివృద్ధిని సాధించిందన్నారు. తన అయిదేళ్ల పదవీ కాలంలో డిఎంఎఫ్టి,పల్లె ప్రగతి,పట్టణ ప్రగతి,సిఎం ప్లాన్ గ్రాంట్ నిధులతో రామగుండం నియోజక వర్గాన్ని అభివృద్ధికి చిరునామాగా మార్చానన్నారు.

తన హయాంలో ప్రారంభించిన రోడ్లు,భవనాలను మళ్ళీ ప్రారంభించడం సరికాదని,పురోగతిలో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ కు సూచించారు. తమ హయాంలో అభివృద్ధి ఏమీ జరగలేదని ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో బీ.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మూల విజయా రెడ్డి,బిఆర్ఎస్ కార్పొరేటర్లు పెంట రాజేష్, శ్రీనివాస్, నాయకులు గోపు ఐలయ్య యాదవ్,మెతుకు దేవరాజ్,అచ్చె వేణు,నారాయణదాసు మారుతి, బొడ్డుపల్లి శ్రీనివాస్,జాహెద్ పాషా,మొగిలి,చల్ల రవీందర్ రెడ్డి,మొహిద్ సన్నీ,నిట్టూరి రాజు,శ్రావణ్, స్వప్న,జడ్సన్ రాజు,తోకల రమేష్,గఫూర్ తదితరులు పాల్గొన్నారు.

# డిపిఓకు సమ్మె నోటీసు ఇచ్చిన జిపి కార్మికులు

**పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 02 అక్షరం న్యూస్:**

తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా నాయకత్వం ఫిబ్రవరి 16న సమ్మెలో పాల్గొంటామని ఈరోజు జిల్లా పంచాయతీ అధికారికి సమ్మె నోటీసు ఇచ్చారు ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలకు ప్రతిఘటనగా ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సమ్మె చేయాలని ఉద్యోగ కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని ఈ సమ్మెలో గ్రామపంచాయతీ కార్మికులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు జిల్లాలోని వివిధ గ్రామాలలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు 3/4 నెలల నుండి పెండింగులో ఉన్నాయని అదేవిధంగా గత సంవత్సరం జరిగిన సమ్మె కాలపు వేతనాన్ని కూడా ఇప్పటివరకు చెల్లించకుండా పెండింగ్లో పెట్టారని బకాయి వేతనాలు సమ్మె కాలపు వేతనాలను కార్మికులకు చెల్లించే విధంగా జిల్లా అధికార యంత్రాంగం తగు చర్యలు తీసుకోవాలని తద్వారా పేద కార్మికులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు అదేవిధంగా కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తన ఎన్నికల ప్రణాళికలో తాము అధికారంలోకి వస్తే గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం చెల్లిస్తామని హామీ ఇచ్చారని ఆ హామీని నిలబెట్టుకునే విధంగా రాష్ట్ర



ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని కార్మికుల వేతనాలతో పాటు మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి కాజా సిఐటియు జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి వివిధ మండలాల నాయకులు అశోక్, నరేష్ అంబాల లక్ష్మణ్ ఇరుగు రాళ్ల లచ్చయ్య కవ్వంపల్లి దేవేందర్ శ్రీనివాస్ ముస్తఫా పరశురాములు రాజయ్య చంద్రయ్య ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 16న మంథని మున్సిపాలిటీ అవిశ్వాసంపై ప్రత్యేక సమావేశం

**- ఉత్తర్వులు జారీ చేసిన పెద్దపల్లి జిల్లా కలెక్టర్ శ్రీ ముజమ్మిల్ ఖాన్**
**- సమావేశం ప్రిసైడింగ్ అధికారిగా మంథని ఆర్.డి.ఓ నియామకం**

**పెద్దపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 2 అక్షరం న్యూస్:** మంథని మున్సిపల్ చైర్మన్ పుట్ట శైలజ, వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్ లపై గురువారం మెజారిటీ కౌన్సిలర్లు ఇచ్చిన అవిశ్వాసం నోటీసుపై ఈనెల 16 శుక్రవారం ఉదయం11 గంటలకు సమావేశం ఏర్పాటు చేస్తున్నట్టు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజమిల్ ఖాన్ చేశారు. అందుకు గాను మంథని రెవెన్యూ డివిజనల్ అధికారిని ప్రిసైడింగ్ అధికారిగా నియమించినట్టు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ శ్రీ ముజమ్మిల్ ఖాన్ ప్రొసీడింగ్ జారీచేశారు. ఈ మేరకు మంథని మున్సిపల్ పాలక వర్గానికి నోటీసులు అందించే విధంగా మంథని మున్సిపల్ కమిషనర్ జి. మల్లికార్జున స్వామికి జిల్లా అధికారులు సమావేశం నోటీసు ప్రతులు అందించారు.. అదే రోజు అవిశ్వాస తీర్మానంపై బలపరీక్ష ఓటింగ్ నిర్వహించనున్నారు. ఈ మేరకు అధికార యంత్రం అవసరమైన ఏర్పాట్లను ప్రారంభించారు. కాగా, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ భార్య మంథని మున్సిపల్ చైర్మన్ పై సొంత బి.ఆర్. ఎస్. పార్టీ వారు 7గురు కాంగ్రెస్ పార్టీలో చేరి,విశ్వాసం కోల్పోయిన చైర్మన్ పై అవిశ్వాసం పెట్టడం...మున్సిపల్ చట్టం ప్రకారం వెనువెంటనే 15 రోజుల వాయిదాలో ప్రత్యేక సమావేశం పై నోటీసులు జారీ కావడం పెద్దపల్లి జిల్లాలో సంచలనం సృష్టిస్తోండగా...ఈ వార్త జిల్లా వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది...!!లి ఏదిఏమైనా ఓవైపు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన గట్టు దంపతుల హత్య జరిగిన ఫిబ్రవరి17-కు ఒకరోజు ముందుగానే జంట హత్యలపై పలు ఆరోపణలు ఎదుర్కొన్న పుట్ట దంపతులలో ఒకరైన మంథని మున్సిపల్ చైర్మన్ పుట్ట శైలజపై పెట్టిన అవిశ్వాసంపై ఫిబ్రవరి16న ప్రత్యేక సమావేశం జరుగనుండగా... మరోవైపు ఫిబ్రవరి16 శుక్రవారం "రథ సప్తమి" రోజునే మంథని 'మున్సిపల్ రథం' దిగే పరిస్థితి పుట్ట శైలజ కు



PROCEEDINGS OF THE DISTRICT COLLECTOR, PEDDAPALLI
Present: Muzammil Khan, I.A.S.,
Procs.No. C7/1664/2023 Dated: 01.02.2024

Sub:- Telangana Municipalities Act, 2019 - Manthani Municipal Council - Motion of No Confidence filed by the members of Municipal Council against Smt. Putta Shailaja, Chairperson, Municipal Council, Manthani - Form II notice issued - Appointment of Revenue Divisional Officer, Manthani as Presiding Officer - Orders- Issued.

Read:- 1. Telangana Municipalities Act 2019 (Act No. 11 of 2019).
2. Form-I notice of no confidence motion given by Smt. Gunda Vijayalaxmi and other (09) Councilors of Municipal Council, Manthani, dt. 01.02.2024.
3. Lr.No. G1/189/2024, Dt. 01.02.2024 from the Commissioner, Manthani Municipality.

ORDER:

[illegible]

3. Therefore, for consideration of the said motion of no confidence against the Chairperson, Manthani Municipal Council, the Revenue Divisional Officer, Manthani is hereby appointed as Presiding Officer to conduct the meeting on 16.02.2024 at 11.00 AM at the office of the Municipal Council, Manthani as per the procedure laid down in the Act and report compliance to the undersigned as per The Andhra Pradesh Municipalities (Motion of No Confidence in Chairperson / Vice Chairperson) Rules, 2008 issued vide G.O.Ms. No. 835, MA & UD (Elec.II) Dept., dated: 01.12.2008.

District Collector,
Peddapalli

To
The Revenue Divisional Officer, Manthani
The Commissioner, Manthani Municipality.
Copy to:
All the Councilors / Members of Municipal Council, Manthani (Through the Commissioner, Manthani Municipality)
CC to Collector/Additional Collector (LB).



రావడం మాత్రం చేసుకున్న కర్మ ఫలితం అని పలువురు చెప్పుకోవడం కొసమెరుపు.

# కరపత్రాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ గౌతమ్...

**ఖమ్మం /తల్లాడ ఫిబ్రవరి 2 (అక్షరంన్యూస్ ):** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ నెల 15, 16 తేదీల్లో అప్లికేషన్స్ ఆఫ్ స్టాటిటిక్స్ అండ్ మాథమేటిక్స్ పై చేపట్టే సెమినార్ కు సంబంధించి కరపత్రాన్ని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ శుక్రవారం నూతన కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ ఆర్సీఓ ప్రత్యూష, చైర్మన్ డా. బి. ఝాన్సీ రాణి, సెమినార్ డైరెక్టర్ కె. కల్పన, కన్వీనర్ డా. జె. మంజుల తదితరులు పాల్గొన్నారు.



## మార్చ్ 31 వరకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ దరఖాస్తు గడువు పొడిగింపు

**- జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి ఎం. నాగైలేశ్వర్**

**పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి -02 అక్షరం న్యూస్:** 2023-24 విద్యా సంవత్సరంలో పోస్ట్ మెట్రిక్ (రెన్యువల్/ఫ్రెష్) స్కాలర్షిప్ ల దరఖాస్తు గడువు మార్చ్ 31 వరకు పొడిగించడం జరిగిందని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి ఎం. నాగైలేశ్వర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలో చదువుతున్న అర్హులైన ఎస్సీ విద్యార్థిని, విద్యార్థులు, కళాశాలల ప్రిన్సిపాల్స్ తమ కళాశాలల్లోనీ ఎస్సి విద్యార్థిని, విద్యార్థులు అందరూ స్కాలర్షిప్ లు పొందుటకు వీలుగా విద్యార్థుల యొక్క వివరాలను వారి దరఖాస్తులలో సరిగా పరిశీలించి, http://telanganaepass.cgg.gov.in ఈ ఆన్లైన్ వెబ్ సైట్ లో పొందుపరచాలని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి ఎం. నాగైలేశ్వర్ ఆ ప్రకటనలో కోరారు.

## డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగం ఫలితమే రిజర్వేషన్ అమలు...

**- జావ్వాజి నాగరాజు**



**ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 2 (అక్షరంన్యూస్):** వైరా మండలం తాటిపూడి గ్రామంలో గురువారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మాజీ పంచాయతీ పాలకవర్గ సభ్యులను కొంతమందిని మరియు ప్రత్యేక అధికారి పవన్ ను హెల్త్ సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నా యువజన కాంగ్రెస్ నాయకులు జావ్వాజి నాగరాజు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచినా అతి పెద్ద రాజ్యాంగం మన భారత రాజ్యాంగం అని, ఆ రాజ్యాంగం ప్రతిఫలమే నేడు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజాప్రతినిధులనుగా ఎన్నుకుంటున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాజీ వార్డు సభ్యులకు సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి పవన్,కొష్టాల మాజీ సర్పంచ్ జయరాజు ,తాతా నిర్మల,పలువురు వార్డు సభ్యులు మరియు జావా వెంకటేశ్వర్లు ,జవాజి కృష్ణయ్య, పెద్ద ఎంకులు ,పాపగంటి వెంకటేశ్వర్లు, పగిడిపల్లి బాబురావు ,ఏపూరి శ్రీనివాసరావు ,నారపోగు సైదులు, పిడాయల వినోద్ ,చంద్రయ్య, పీడియాల కృష్ణ ,చిత్తూరు కృష్ణ ,బండి సత్యం, నాగయ్య, రాంబాబు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌ను ఘనంగా సన్మానించిన పాత్రికేయులు




**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఫిబ్రవరి 02 అక్షరం న్యూస్:** రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు ను శుక్రవారం రామగిరి పాత్రికేయులు ఘనంగా సన్మానించారు. ఐదేళ్ల కాలంలో సర్పంచ్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు బుర్ర తిరుపతి, పొన్నం శ్రీనివాస్, చిందం రమేష్, ఊట్ల తిరుపతి రెడ్డి, సూత్రం శ్రీధర్, చింతం కిరణ్, చిలుక సురేష్, పోలు మధుకర్,ఎకు. రవీందర్, సిద్దం ప్రదీప్, దాసరి భరత్ తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం రైల్వే స్టేషన్ మేనేజర్‌కు సమ్మె నోటీసు



**జ్యోతి నగర్ ఫిబ్రవరి 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** కేంద్రం లోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక,ప్రజా, రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16 న జరిగే అఖిల భారత సమ్మెలో రామగుండం రైల్వే కాంట్రాక్టు కార్మికులు పాల్గొంటారని సీఐటీయూ అనుబంధ తెలంగాణ రైల్వే కాంట్రాక్ట్, క్యాజువల్ వర్కర్స్ యూనియన్ అధ్వర్యంలో ఈ రోజు రామగుండం స్టేషన్ మేనేజర్ కు సమ్మె నోటీసు జారీ చేశారు.ఈసందర్భంగా సీఐటీయూ జిల్లా కోశాధికారి ఎం రామాచారి మాట్లడుతూ ,కేంద్రం లోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జాతీయ స్థాయిలో కార్మిక,రైతు,వ్యవసాయ కార్మిక ,ఉద్యోగ. సంఘాలు ఫిబ్రవరి 16 న అఖిల భారత సార్వత్రిక సమ్మె,,గ్రామీణ బందు కు పిలుపు నిచ్చాయి,కనీస వేతనం రూ 26000/ ,నిర్ణయించాలి,కార్మికులను కట్టు బానిసలుగా మార్చే 4లేబర్ కోడ్ లు రద్దు చేయాలని,,తెలంగాణ ప్రభుత్వం పెండింగ్ %+.ా% లు సవరించి 22 %+%.0 ను వెంటనే విడుదల చేయాలని,పెరిగే నిత్యావసర ధరలను అదుపు చేయాలి,కనీస వేతనం చెల్లించాలి,తది తర డిమాండ్లతో జరిగే దేశ వ్యాప్త సమ్మెలో రామగుండం రైల్వే కాంట్రాక్ట్ కార్మికులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నాముఈకార్యక్రమంలోసీఐటీయూ జిల్లా కోశాధికారి ఎం రామాచారి, రైల్వే కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బొంకూరి మహేష్ పాల్గొన్నారు.

## గవర్నర్‌కు శుభలేఖను అందజేసిన పొంగులేటి దంపతులు..

**ఖమ్మం/తల్లాడ ఫిబ్రవరి 2 (అక్షరంన్యూస్) హైదరాబాద్ :** గవర్నర్ తమిళిసై ని రాజ్ భవన్లోని ఆమె నివాసంలో కలిసి తన తమ్ముడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి కుమారుడు లోహిత్ రెడ్డి వివాహానికి తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, మాధురి దంపతులు ఆహ్వానించారు. వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాలని కోరారు.










# బచ్చన్ అకాడమిక్ హైట్స్ స్కూల్లో పిల్లల భవిష్యత్తుకు భరోసా కరువు

- నిర్మాణం పూర్తికాని భవనాల్లో విద్య బోధన.
- పిల్లల ప్రాణాలతో చెలగాటమాడుతున్న యాజమాన్యం.
- చోద్యం చూస్తున్న విద్యాశాఖ అధికారులు.
- డివైఎఫ్ఐ.



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 2/అక్షరం న్యూస్:** నిర్మాణం పూర్తి గాని భవనాల్లో తరగతులునిర్వహిస్తూ విద్యార్థుల భవిష్యత్తుతో ప్రాణాలతో చెలగాటమాడు తున్న బచ్చన్ అకాడమిక్ హైట్స్ స్కూల్ యాజమాన్యం పై వెంటనే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య (డివైఎఫ్ఐ) ఆధ్వర్యంలో మండల విద్యా వనరుల (సీసీఓ) క్రాంతి కుమార్ కి శుక్రవారం ఫిర్యాదు చేయడం జరిగిందని జిల్లా అధ్యక్షులు కొంటు సాగర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో విద్యను కేవలం ఒక వ్యాపారంగా ఎంచుకొని విచ్చల విడిగా ఎటువంటి పూర్తి స్థాయిలో అనుమతులు పొందకుండా ఇక్కడి తల్లిదండ్రులను మాయమాటల తో మెప్పించి వారి పిల్లల భవిష్యత్తుతో జీవితాలతో చెలగాటం ఆటలాడుతున్నారని వారు తెలిపారు. ఎన్టిపిసి కృష్ణ నగర్ లోని బచ్చన్ అకాడమిక్ హైట్స్ స్కూల్ యాజమాన్యం ఒక అడ్రస్ పేరుతో అనుమతులు తీసుకొని ఇదే ప్రాంతంలో %ం.చీూ : 5-6-ఎతీ0016 +%ం2 నెంబర్ గల భవనంలోమల్క్యాపురంలో సింధూర కాలేజ్ పక్కన గల నూతనంగా నిర్మాణం అవుతున్న భవనంలో పాఠాలు బోధించడాన్ని వారు తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.ఒక విద్యా సంస్థ ప్రారంభించాలంటే పూర్తి స్థాయిలో ఎంఈఓ నుండి అన్ని అనుమతులు పొందిన తర్వాతనే పాఠశాల బోర్డులు ఏర్పాటు చేసి ప్రారంభించాలి. కానీ ఇక్కడ పాఠశాల భవన నిర్మాణం (మల్కపుర్) లో పూర్తికాక ముందే గ్రౌండ్ ఫ్లోర్లో పాఠాలు చెబుతుండగానే మొదటి అంతస్తులో భవన నిర్మాణ పనులు ఏదేచ్చగా కొనసాగుతుండడం మండల విద్యాశాఖ అధికారుల తీరుపై తీవ్ర అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని వారన్నారు.హంగులు ఆర్భాటాలతో విద్యార్థుల తల్లిదండ్రులను మోసపూరిత మాటలతో మాయ చేస్తున్న ఇటువంటి కార్పొరేట్ పాఠశాలలపై వెంటనే తగు చర్యలు తీసుకొని వాటి అనుమతులు రద్దు చేయాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేని పక్షంలో స్కూలు యాజమాన్యంపై అదే విధంగా సంబంధిత అధికారులపై ఉన్నత స్థాయి అధికారులకు ఫిర్యాదు చేస్తామని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు.

# కంటిన్యూస్ మైనర్‌ల పనితీరుపై వీడియో కాన్ఫరెన్స్





**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 2/అక్షరం న్యూస్:** సింగరేణి చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరామ్,డైరెక్టర్ (ఈ,ఎం) డి.సత్యనారాయణ రావు,డైరెక్టర్ (ఆపరేషన్స్ అండ్ పా)ఎన్.వి.కే శ్రీనివాస్, డైరెక్టర్ (ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్) జి.వెంకటేశ్వర రెడ్డి అన్ని ఏరియాల జియం లతో కంటిన్యూస్ మైనర్ల ద్వారా బొగ్గు ఉత్పత్తి, యంత్రాల పని తీరు,లక్ష్యాల సాధనకు చేపట్ట వలసిన ప్రణాళికల గూర్చి శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కంటిన్యూస్ మైనర్ ల ద్వారా నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాల సాధనకు చేపట్ట వలసిన ప్రణాళికలు,కంటిన్యూస్ మైనర్ యంత్రాల పనితీరు,బొగ్గు కటింగ్ సమయం లో చేపట్ట వలసిన రక్షణ చర్యలు తదితర విషయాల గురించిచర్చించారు భూగర్భ గనులలో కంటిన్యూస్ మైనర్ ద్వారా బొగ్గు ఉత్పత్తి కీలకమని వాటిని సాధ్యమైనంత మేర పూర్తి స్థాయిలో వినియోగించు కోవాలని తెలిపారు. ఆర్ జి1ఏరియా జియం చింతల శ్రీనివాస్ మాట్లాడుతూ జి.డి.కే 11 ఇంక్లైన్ లో ఎప్పటికప్పుడు కంటిన్యూస్ మైనర్ల ద్వారా బొగ్గు కటింగ్ పరిశీలిస్తున్నామని, అన్ని రకాల రక్షణ సూత్రాలను పాటిస్తూ కంటిన్యూస్ మైనర్ ల ద్వారా బొగ్గు కటింగ్ చేయటం జరుగుతుందని జిఎం తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్ జి 1 ఏరియా జియం చింతల శ్రీనివాస్,ఏజెంట్ 11 గ్రూప్ చిలక శ్రీనివాస్, జాయి మైనింగ్ సర్వీసెస్ ప్రాజెక్ట్ అధికారి శుక్లా, జెంకో ప్రాజెక్ట్ అధికారి రాకేశ్ పాల్గొన్నారు.

# ప్రభుత్వం మారినట్టు ఆ ప్రిన్సిపాల్‌కు తెలియదా..?






**- లేక తెలిసిన నన్నేం చేస్తారులే అనే నమ్మకమా...?**

**మహబూబాబాద్/కేసముద్రం/ఫిబ్రవరి 2/అక్షరం న్యూస్:** రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పాటైనా.. ఓ ప్రిన్సిపాల్.. పాత ప్రభుత్వాన్నే తలుచుకుంటూ భజన చేస్తుంది.అంతేకాదు.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం బ్యానర్లనే.. విద్యార్థులకు.. ముఖ్యమంత్రి,మంత్రి వీరే అన్నట్టుగా.. ఫ్లెక్సీలను సైతం ఏర్పాటు చేసింది. అదేంటి.. ఓ ప్రిన్సిపాల్ అయి ఉండి.. ఇలా చేయడం ఏంటి అనుకుంటున్నారా.. అవును నిజమనే చెప్పాలి.. ఆ ప్రిన్సిపాల్ చెప్పిందే.. వేదం.. ఆ ప్రిన్సిపాల్ బోధించిందే పాఠం.. కొత్తవాళ్లు ఏది చెప్పినా వినదు అనే ఆరోపణలున్నాయి.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినా.. కావాలనే ఓ కళాశాల కార్యక్రమంలో గత ప్రభుత్వం యొక్క ముఖ్యమంత్రి, మంత్రి ఫోటో ఏర్పాటు చేసిన ఘటన.. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రంలోని గిరిజన బాలికల గురుకుల కళాశాలలో శుక్రవారం నాడు చోటు చేసుకుంది.కేసముద్రం గిరిజన బాలికల గురుకుల కళాశాలలో క్లోసింగ్ సెర్మనీ కింద.. వాయిస్ ఫోర్ గర్ల్స్ కార్యక్రమాన్ని విద్యార్థుల మధ్య ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం అంతా.. గురుకులంలోని ప్రిన్సిపాల్ చేతుల మీదగా కొనసాగింది.విద్యార్థులుకు సంబంధించిన ప్రోగ్రామ్‌లో విచిత్ర ఘటన చోటు చేసుకుంది.ఇదే ప్రోగ్రామ్‌కి సంబంధించిన కార్యక్రమంలోని బ్యానర్‌లో.. వాయిస్ ఫోర్ గర్ల్స్.. అంటూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలోని ముఖ్యమంత్రి కేసీఆర్..ను.. ప్రస్తుత సీఎంగా,గత గిరిజన మంత్రి సత్యవతిరాథోడ్‌ను.. ప్రస్తుత మంత్రిగా తెలియజేస్తూ.. బ్యానర్ ఏర్పాటు చేసింది.దీంతో.. ఇప్పుడు.. ఈ ఘటన.. మండలంలో చర్చనీయాంశంగా మారింది.గురుకులంలో ఉండే ప్రిన్సిపాల్ కు కూడా రాష్ట్ర ప్రస్తుత ముఖ్యమంత్రి ఎవరు అనేది తెలియదా అంటూ.. పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.విద్యా బుద్ధులు చెప్పాల్సిన అధ్యాపకులే.. ఇంత వెనుకబడి ఉన్నారా అంటూ ముక్కున వేలు వేసుకుని పక్కున నవ్వుతున్నారు.ఇక కాంగ్రెస్ నేతలు.. మాత్రం.. ప్రిన్సిపాల్ తీరుపై గుర్రుగా ఉన్నారు.గురుకులం ప్రిన్సిపాల్‌కు కేసీఆర్ మీద అభిమానం ఉంటే.. ప్రభుత్వ కార్యక్రమంలో.. ఇలా చేస్తారా అని నిలదీస్తున్నారు.ఈ ఘటనపై జిల్లా,రాష్ట్ర స్థాయి విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేస్తామని చెప్తున్నారు.మరి ప్రిన్సిపాల్ పై ఎలాంటి చర్యలు ఉండబోతున్నాయో వేచి చూడాల్సిందే మరి...

## మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి..

**- ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్**

**ఖమ్మం/ వైరా ఫిబ్రవరి 2 (అక్షరంన్యూస్):** ఈ నెల 3 న ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో జరుగుతున్న ఇల్లందు క్రాస్ రోడ్డు వద్ద జరిగే మెగా జాబ్ మేళను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. గురువారం వైరా రాందాస్ నాయక్ మాట్లాడుతూ ఈ జాబ్ మేళా లో 65 కంపెనీ నుంచి 5000 లకు పైగా ఉద్యోగాలకు జరుగుతున్నాయని, 18 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల లోపు ప్రతి ఒక్క నిరుద్యోగ యువతీ ,యువకులు సద్వినియోగం చేసుకొని, వారి ఉద్యోగ కలలను నిజం చేసుకోడానికి మంచి వేదిక అని వారు పేర్కొన్నారు. ఉదయం 10 గంటల నుంచి ఈ జాబ్ మేళా జరుగుతుందని, పదోతరగతి, ఇంటర్, ఫార్మసీ, Mba,Msc,post graduates,diploma, hotel management, Bpharmacy ,Mpharmacy,డిగ్రీ, ఎంటెక్ ఇతర పై చదువులు చదివిన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ తెలిపారు..



# కాంగ్రెస్ పార్టీ నాయకుల వ్యాఖ్యలను ఖండించిన మున్సిపల్ చైర్ పర్సన్



**రాజన్న సిరిసిల్ల/ స్టాపర్/ ఫిబ్రవరి -2(అక్షరం న్యూస్):** పురపాలక సంఘం అధ్యక్షురాలు జిందం కళా చక్రపాణి ఆధ్వర్యంలో ప్రెస్ మిట్ ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసిన వ్యాఖ్యలను ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..నిన్నటి రోజు కొంతమంది కాంగ్రెస్ నాయకులు పనిగట్టుకుని సిరిసిల్ల పురపాలక సంఘ పాలకవర్గంపై బురదజల్లే ప్రయత్నంలో భాగంగా నిరాధారమైన ఆరోపణలు చేయడం జరిగింది అన్నారు..ఈ ఆరోపణలు చేసిన వారు గతంలో పురపాలక సంఘ పాలకవర్గ సభ్యులుగా ప్రజలకు సేవలు అందించిన వారే కావడం పురపాలక సంఘ సేవల పట్ల అవగాహన లేకుండా మాట్లాడడం చాలా బాధాకరమని అన్నారు..

గత ప్రభుత్వ హయాంలో కార్మిక క్షేత్రమైన సిరిసిల్లను అభివృద్ధి చేసే క్రమంలో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడం లక్ష్యంగా దాదాపు 40 కోట్ల రూపాయలను , కొత్తచెరువు వద్ద కాలువ నిర్మాణం కోసం 15 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగిందన్నారు.

అందులో భాగంగా పట్టణ అభివృద్ధి కోసం విలీన గ్రామాలను పట్టణాలను కలుపుతూ లింక్ రోడ్లను ఏర్పాటు చేయడం కోసం వివిధ జంక్షన్ లను అభివృద్ధి పరచడం కోసం ప్రజలకు అత్యవసరమగు మౌలిక సదుపాయాలను కల్పించాలని ఉద్దేశంతో 18-7-2023 రోజున 40 కోట్ల రూపాయల ప్రత్యేక నిధులను సిరిసిల్ల పురపాలక సంఘం కు కేటాయిస్తూ తెలంగాణ ప్రభుత్వం తరఫున జీవోను విడుదల చేయడం జరిగిందన్నారు. అనంతరం 25వ తేదీ నాటికి మున్సిపల్ కార్యాలయానికి అట్టి జీవో కాపీ రాగా ఎక్కడ కూడా అశ్రద్ధ చేయకుండా ప్రజలకు ఉపయోగపడేలా నిధులు దుర్వినియోగం కాకుండా ఆయా వార్డు కౌన్సిలర్లతో అధికారులతో ప్రత్యేకంగా సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలకు చేయవలసిన అత్యవసర పనులుగా 254 పనులను గుర్తించి తదుపరి చర్యగా అట్టి పనులను చేపట్టుటకోసం అధికారిక ఆమోదం కొరకు జిల్లా కలెక్టర్ కు ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. ప్రజల అత్యవసరం దృష్ట్యా తేదీ 5-9-2023 రోజున ఇట్టి అభివృద్ధి పనులు నిర్వహించుటకు కలెక్టర్ ఆమోదం తెలిపారని అన్నారు. అనంతరం తదుపరి టెండర్ ప్రక్రియ కొనసాగించడం కొరకై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సాంకేతిక అనుమతుల కోరుతూ హైదరాబాదులోని ఇంజనీరింగ్ విభాగ అధికారులకు పంపించడం జరిగిందన్నారు.

25వ తేదీ నాటికి అధికారుల నుండి సాంకేతిక పరమైన అనుమతులు రాగ పనుల్లో ఎక్కడ కూడా అలసత్వం వహించకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా అదే రోజు అనగా 25-9-2023వ రోజు 40 కోట్ల రూపాయలకు సంబంధించిన అభివృద్ధి పనుల కోసం టెండర్లను పిలవడం జరిగిందన్నారు..

ఇట్టి టెండర్ ప్రక్రియ పూర్తి చేసి టెండర్లు ఓపెన్ చేసి అభివృద్ధి పనులను ప్రారంభించేలోపే ఊహించని విధంగా ఎలక్షన్ కోడ్ రావడం వల్ల పనులు ప్రారంభించకపోయామే తప్ప ఇందులో మేము చేసిన అలసత్వం ఎక్కడుందన్నారు..

మున్సిపల్ ఆదాయం దాదాపు 87 లక్షల పైన ఒక్కో నెలకు ఉంటే ఖర్చు అనేది ఒక్కో నెల 1 కోటి 30 లక్షల వరకు ఉంటుంది ఆదాయం కంటే ఖర్చు ఒక్కొక్కసారి ఎక్కువవుతుంది అయినప్పటికీ ఆదాయ వనరులను సృష్టించుకుని పురపాలక సంఘ అభివృద్ధికి పాటుపడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడం కోసం కృషి చేస్తూనే ఉంటున్నామని అన్నారు.నిజంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు సిరిసిల్ల అభివృద్ధి నీ కోరుకున్నట్లయితే గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరై ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిలిపివేయబడిన దాదాపు 55 కోట్ల అభివృద్ధి పనులకు అనుమతి తీసుకురావాలని మరిన్ని ప్రత్యేక నిధులు తీసుకువచ్చి గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కంటే ఎక్కువ అభివృద్ధి పనులు జరిగేలా గత బిఆర్ఎస్ ప్రభుత్వంతో అభివృద్ధిలో పోటీ పడాలి తప్ప అనవసరమైన విమర్శలను చేస్తూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం పైన బిఆర్ఎస్ నాయకుల పైన బురద జల్లేల చూస్తూ ప్రజల్లో గుర్తింపు పొందాలని చూస్తే ప్రజలు ఎవ్వరు ఆ విమర్శలను నమ్మరని అన్నారు. ప్రజా సంక్షేమం కోరి ప్రజలు సంతోషించేలా బిఆర్ఎస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో శాసనసభ్యులు కేటీఆర్ ఎన్నో అభివృద్ధి పనులు చేశాం తప్ప ఏనాడు అభివృద్ధిని అడ్డుకునేలా ప్రజలను ఇబ్బంది పెట్టేలా చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, కౌన్సిలర్ సభ్యులు దార్నం అరుణ లక్ష్మీనారాయణ , ఆడపు సౌజన్య మహేందర్, భూక్య రెడ్డి నాయక్ , లింగంపల్లి సత్యనారాయణ కోఆప్షన్ సభ్యులు ఎండీ మునీర్ పాల్గొన్నారు.

# గోదావరిఖని సదాశయ ఫౌండేషన్ అధ్యక్షురాలిగా అన్నపూర్ణ

- ప్రధాన కార్యదర్శిగా బొల్ల చంద్రశేఖర్.
- కొత్త కార్యవర్గాన్ని ప్రకటించిన జాతీయ ప్రతినిధులు.




**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 2/అక్షరం న్యూస్:** సదాశయ ఫౌండేషన్ సేవలను మరింత విస్తృత పర్చడానికి గోదావరిఖని పట్టణానికి కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గోదావరిఖని శారదానగర్ లో శుక్రవారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి సీహెచ్.లింగమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా గోదావరిఖని సదాశయ ఫౌండేషన్ నూతన కమిటీని జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి ప్రకటించారు. సదాశయ అధ్యక్షురాలిగా యోగ ట్రెయినర్ అన్నపూర్ణ, ప్రధాన కార్యదర్శిగా ఎల్ఐసీ ఏజెంట్ బొల్ల చంద్రశేఖర్, గౌరవ అధ్యక్షురాలిగా ప్రధానోపాధ్యాయురాలు సూర్యదేవర జ్యోతి, సంయుక్త కార్యదర్శిగా ఉపాధ్యాయులు టి.రాములు, ఉపాధ్యక్షురాలిగా ఏఎస్సై శారద, కార్యనిర్వాహక ఉపాధ్యాయురాలు శశికళతోపాటు అర్ఎంపీ సత్యం, లక్ష్మీనారాయణ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి మాట్లాడుతూ... ప్రజల్లో మూఢనమ్మకాలు, అపోహలు వీడి నేత్ర, అవయవ, శరీర దానం చేయటానికి అవగాహన కల్పించేలా కొత్త కార్యవర్గం కృషి చేయాలని సూచించారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా సుమాజ హితం కోసం పాటుపడుతున్న సుదాశయ ఫౌండేషన్ సంస్థకు ప్రభుత్వ సంస్థల ఉన్నతాధికారులు, రాజకీయ, స్వచ్ఛంద సంఘాల ప్రతినిధులు అండగా నిలిచి, కంటి చూపులేని వారికి వెలుగులు ప్రసాదించేలా చేయూతనందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ ముఖ్య సలహాదారులు చంద్రమౌళి, జిల్లా అధ్యక్షుడు రాజమౌళి, రాష్ట్ర ప్రతినిధి కే.ఎస్.వాసుతోపాటు నారాయణ సుందర్, దూడెం వాణి తదితరులు పాల్గొన్నారు.

# 60 రోజులు 140 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తే లక్ష్యం




- రోజుకు 2.3 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి,రవాణా చేయాలి.
- దేశ ఇంధన అవసరాల కోసం 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి,రవాణా చేయాలి.
- ఏరియా జీఎంలకు సంస్థ చైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ దిశా నిర్దేశం.

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 2/అక్షరం న్యూస్:** దేశ,రాష్ట్ర ఇంధన అవసరాలను తీర్చేందుకు వీలుగా ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న 70మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని ఎట్టి పరిస్థితుల్లోనూ సాధించాల్సిందేనని, దీని కోసం అందరూ సమష్టిగా, ప్రణాళికాబద్ధంగా ముందుకుసాగాలని సంస్థ చైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బొగ్గు ఉత్పత్తి పురోగతి, నూతన ప్రాజెక్టులపై నిర్వహించిన సమీక్షా సమావేశం లో ఆయన మాట్లాడారు.రానున్న వేసవిలో విద్యుత్ డిమాండ్ గరిష్టంగా ఉంటుందని,ఈ నేపథ్యంలో థర్మల్ విద్యుత్ కేంద్రాలు నిరాటంకంగా విద్యుత్ ఉత్పత్తి చేయడానికి వీలుగా సింగరేణితో ఒప్పందం ఉన్న అన్ని థర్మల్ కేంద్రాలకు తగినంతగా బొగ్గు రవాణా చేయాలని స్పష్టం చేశారు.ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న 70 మిలియన్ టన్నుల లక్ష్యాన్ని చేరుకోవడానికి మిగిలిన రెండు నెలల కాలం లో ఇంకా 140 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాల్సిన అవసరం ఉందన్నారు. రోజుకు కనీసం 2.3 లక్షల టన్నులకు తగ్గకుండా బొగ్గు ఉత్పత్తి చేస్తే నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చున్నారు.

ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు బొగ్గు ఉత్పత్తి, రవాణా ఆశాజనంగా ఉందని పేర్కొన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి 10 నెలల కాలంలో 56.7 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని లక్ష్యంగా నిర్దేశించుకోగా 56.3 మిలియన్ టన్నులను సాధించగలిగామని,గత ఏడాది ఇదే సమయానికి సాధించిన ఉత్పత్తి లక్ష్యంపై 4 శాతం వృద్ధిని నమోదు చేసినట్లు తెలిపారు.అలాగే 56.7 మిలియన్ టన్నుల బొగ్గు రవాణాను లక్ష్యంగా నిర్దేశించుకోగా 57.23 మిలియన్ టన్నులను రవాణా చేశామని గత ఏడాది తో పోల్చితే బొగ్గు రవాణా విషయంలో 6 శాతం వృద్ధి నమోదైందని వెల్లడించారు.ఈ ఏడాది ఇప్పటి వరకు 344 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించామని,గత ఏడాది తో పోల్చితే 4 శాతం అధికమన్నారు.అయితే ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలిన 60 రోజుల్లో నిర్దేశిత లక్ష్యాలను సాధించడానికి వీలుగా రోజుకు 15.6 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ను తొలగించాలని, తద్వారా బొగ్గు ఉత్పత్తి పెరిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. ముఖ్యంగా భూపాలపల్లి,మందమర్రి, శ్రీరాంపూర్ ఏరియాల్లో ఉత్పత్తి పెంపుదలకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయా ఏరియాల జీఎంలను ఆదేశించారు.ఓవర్ బర్డెన్ తొలగింపు కాంట్రాక్టర్లు నిర్దేశిత సంఖ్యలో యంత్రాలను అందుబాటులో ఉంచేలా చూడాలని ఆదేశించారు.వారి పనితీరుపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించాలన్నారు.

అలాగే నూతన ప్రాజెక్టులపై సమీక్ష నిర్వహిస్తూ ఈ ఆర్థిక సంవత్సరంలో చేపట్టాలనుకున్న ఒడిశా లోని నైనీ కోల్ బ్లాక్,కొత్తగూడెం ఏరియాలోని వీకే కోల్ మైన్, బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి ఓసీ,ఇల్లందు ఏరియా లోని జేకే ఓసీ గని ప్రారంభానికి కావాల్సిన అటవీ, పర్యావరణ అనుమతులపై ప్రత్యేక దృష్టిసారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.మొత్తం 19.80 మిలియన్ టన్నుల సామర్థ్యం ఉన్న ఈప్రాజెక్టు లను వీలైనంత త్వరగా ప్రారంభించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.అలాగే వచ్చే ఆర్థిక సంవత్సరం లో ప్రారంభించుకోవాల్సిన రామగుండం-3 ఏరియా లోని ఆర్జీ కోల్ మైన్,బెల్లంపల్లి ఏరియాలోని ఎంవీకే ఓసీకి సంబంధించి అనుమతుల కోసం ప్రయత్నాలను ముమ్మరం చేయాలన్నారు.సమీక్షా సమావేశంలోసంస్థ డైరెక్టర్లు డి.సత్యనారాయణరావు (ఈ అండ్ ఎం), ఎన్.వి.కె.శ్రీనివాస్ (ఆపరేషన్స్), జి.వెంకటేశ్వరరెడ్డి (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్), ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(కోల్ మూమెంట్) జె.అల్విన్, జీఎం(కో ఆర్డినేషన్) ఎం.సురేశ్,జీం(సీపీపీ) జక్కం రమేశ్,

జీఎం (మార్కెటింగ్) జి.దేవేందర్,అన్ని ఏరియాల జీఎంలు,కార్పొరేట్ జీఎంలు పాల్గొన్నారు.




## యస్.బి.ఐ.టి.లో ఎఫ్ట్రానిక్స్ కంపెనీ ప్రాంగణ నియామకాలు..



**ఖమ్మం/తల్లాడ ఫిబ్రవరి 2 (అక్షరంన్యూస్):** ప్రతి విద్యార్థికి ఉద్యోగ సాధనే లక్ష్యం కావాలని దీని కోసం క్రమ శిక్షణతో కూడిన జీవితాన్ని అలవర్చుకోవాలని యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ సూచించారు. శుక్రవారం కళాశాలలో ఎఫ్ ట్రానిక్స్ కంపెనీ వారు విద్యార్థులకు ప్లేస్మెంట్ డ్రైవ్ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కృష్ణ అతిథిగా హాజరై డ్రైవ్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకొని దాని సాధన కోసం కష్టపడితే ఏదైనా సాధ్యం అవుతుంది అన్నారు. యాజమాన్యం నిర్వహించే ఇటువంటి డ్రైవ్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా"జి. ధాత్రి మాట్లాడుతూ ఎఫ్ ట్రానిక్స్ వంటి ప్రతిష్టాత్మకమైన కంపెనీలలో ప్లేస్మెంట్ రావడం గొప్ప విషయమన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని డ్రైవ్ సందర్భంగా జరిగే ప్రతి పరీక్షలో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఎఫ్ఎట్రానిక్స్ కంపెనీ హెచ్. ఆర్. పి. మాధవి మాట్లాడుతూ తమ కంపెనీకి దేశ వ్యాప్తంగా 130కి పైగా సర్వీసు సెంటర్లు ఉన్నాయని తెలిపారు. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు గల రైల్వే సిగ్నలింగ్ మొత్తం తమ పర్యవేక్షణలోనే జరుగుతుందన్నారు. కంపెనీని 1985లో ప్రారంభించడం జరిగిందని తెలిపారు. అదే విధంగా తమ కంపెనీ ఐ.ఒ.టి. సర్వీసు కూడా కలిగిఉందని వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ డా" జి. రాజ్కుమార్ మాట్లాడుతూ ఎఫ్ ట్రానిక్స్ కంపెనీ సాఫ్ట్వేర్ ఇంజనీర్, ఎంబెడెడ్ ఇంజనీర్ ఉద్యోగాల కోసం సి.యస్.సి, ఈ.సి.ఈ. ఈ.ఈ.ఈ., బ్రాంచ్ ల విద్యార్థులకు నిర్వహించిన ఈ డ్రైవ్ లో మొత్తం 224 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. వీరిలో మొదటి రౌండ్ ఆన్లైన్ ఎగ్జామింగ్లో జరుగగా ఇందులో అర్హత సాధించినవారు మంగళగిరిలో ఉన్న కంపెనీలో తదుపరి పరీక్ష వ్రాయవలసి ఉంటుందని వివరించారు. ప్రతిష్టాత్మకమైన ఈ కంపెనీ డ్రైవ్ను తమ కళాశాలలో నిర్వహించడం గర్వకారణం అన్నారు. తుది పరీక్షలో ఎంపికైనవారికి సంవత్సరానికి 5.3 లక్షల రూపాయలు వేతనం గా లభిస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా" కె. అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా" ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా" జె. రవీంద్రబాబు, డా" యస్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అందరి సహకారంతోనే అభివృద్ధి..

- తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ




**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఫిబ్రవరి 02 అక్షరం న్యూస్:** రామగిరి మండలం రత్నాపూర్ గ్రామాభివృద్ధి అందరి సహకారంతోనే జరిగిందని సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు అన్నారు. శుక్రవారం గ్రామపంచాయతీ ఆవరణలో సెక్రటరీ పెండ్లి రమ్య, ఎంపీటీసీ ధర్మల రాజసంపత్ - శ్యామల అధ్వర్యంలో పాలకవర్గమును సన్మానించారు. ఐదు సంవత్సరాల కాలంలో గ్రామ అభివృద్ధిలో పాలకవర్గం పూర్తిగా చొరవ చూపిందని ఎంపీటీసీ సంపత్ అన్నారు. సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు, ఉప సర్పంచ్ దుబ్బాక సత్య రెడ్డి, వార్డ్ సభ్యులు కొవ్వురి సురేష్, ఉడుత శంకర్, బొంగురాల రవి, కుంట సదాలక్ష్మి, గెల్లు చామంతి కృష్ణ, ఉనుకొండ మధుకర్ రావు, వేగోళపు మల్లయ్య గౌడ్ లను ఘనంగా సన్మానించారు. ఎం.ఎల్.హెచ్.పి కర్రవుల నవ్య, ఏ.ఎన్.ఎం లు మన్నాల రాణి, ఆశ వర్కర్లు పంజా శాంత, గడ్డం సునీత, కారోబార్ కొండపర్తి శ్రీనివాస్, తెరాస అధ్యక్షులు భాద్రపు ప్రశాంత్ రావు, సందవెన కుమార్, బోగే సతీష్, ముక్కెర సతీష్, పెంచాల అభిలాష్, సిరిపురం రమేష్, డాంక రాజ్ కుమార్, ఓరం అనిల్ వర్మ, కందే భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 16 న దేశవ్యాప్త సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయండి

- సిఐటియు



**జ్యోతి నగర్ రెండు పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** ఈనెల16న జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మె మరియు గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలని శుక్రవారం ఎన్టీపిసి రామగుండం ఏరియాలోని ఇన్సూరెన్స్ కంపెనీ లైనా ఎల్ఐసి, యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ, నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీలలోను, మరియు ఎస్బిఐ, బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంక్, హెచ్డిఎఫ్సి, యాక్సిస్ బ్యాంక్, ఐసిఐసిఐ బ్యాంక్ లలో కరపత్రాలు పంపిణీ చేశారు.సమ్మెకు సహకరించవలసిందిగా ఉద్యోగులను కోరారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ బిక్షపతి ప్రసంగిస్తూ కేంద్రంలోని బిజెపి కార్పొరేట్ మతోన్మాద విధానాలను వ్యతిరేకిస్తూ, ప్రతిఘటన పూనుకోవాలని, మోడీ ప్రభుత్వ వైఫల్యాలపై ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, వాటాల విక్రయం ఆపివేయాలని, అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతనం రూ26,000, కనీస పెన్షన్ రూ10,000 ఉండాలని, నాలుగు లేబర్ కోడ్లను, విద్యుత్ సవరణ బిల్లు 2022ను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల్లో కాంట్రాక్టు విధానం రద్దు చేయాలని, ఖాళీలను పర్మనెంట్ ఉద్యోగులతో నింపాలి, వ్యవసాయ ఉత్పత్తులకు స్వామినాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారం మద్దతు ధరను ప్రకటించాలి. పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ ధరలపై కేంద్రం ఎక్సైజ్ సుంకాలను తగ్గించాలనే డిమాండ్ల సాధనకై జరుగుతున్న దేశవ్యాప్త సమ్మె మరియు గ్రామీణ భారత్ బంద్ లో పాల్గొని జయప్రదం చేయాలని ఉద్యోగులకు పిలుపునివ్వడం జరిగింది. ఎన్ టి పి సి రామగుండం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ క్యాంపెయిన్ లో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ బిక్షపతి, సిఐటియు ఎన్టిపిసి రామగుండం ఏరియా కన్వీనర్ గీట్ల లక్ష్మారెడ్డి, శ్రీనివాస్,పురుషోత్తం మరియు ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు కామ్రేడ్ శివప్రసాద్ మరియు రవికాంత్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మట్టా రాగమయిని కలిసిన నాయకులు బండి బాలశౌరి..

**ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 2 (అక్షరంన్యూస్):** సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ ను తల్లాడ మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి బాలశౌరి కలిశారు. శుక్రవారం సత్తుపల్లి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట శ్రీనివాసరావు ఉన్నారు.



## గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలి

- కోమల్ల మాజీ ఉపసర్పంచ్ మేకల మురళి



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఫిబ్రవరి 02:** అధికారులు అంకితభావంతో పనిచేస్తు గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని మాజీ ఉప సర్పంచ్ మేకల మురళి, వార్డు సభ్యులు మంకెన్న అన్నపురెడ్డి అన్నారు. మండలంలోని కోమాల్లలో నూతనంగా పంచాయితి కార్యదర్శిగా త్రివేణి, స్పెషల్ ఆఫీసర్ గా రమ్య పదవి బాధ్యతలను శుక్రవారం స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయితి కార్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారిని శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. అదే విధంగా పంచాయితి పాలక వర్గంపదవి కాలం ముగియడంతో పంచాయితి సిబ్బందికి స్థానిక నాయకులు శాలువాలు కప్పి సన్మానించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ గ్రా మాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు అధికారులు కృషి చేయాలని దీనికి గ్రామస్తుల సహాకారం ఉంటుందని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు సుల్తాన్ నర్సింహ్మారెడ్డి, బండి యాదగిరిగౌడ్, తాటికొండ వెం కటేష్ యాదవ్, వేల్పుగొండ నర్సింహులు, మేకల మురళి, అన్నపురెడ్డి, నీల సంపత్, పేరబోయిన రాజు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పరీక్ష సమయంలో విద్యార్థులకు ఆత్మవిశ్వాసం చాలా ముఖ్యం...

- డిఈఓ రామారావు...



**మహబూబాబాద్/కేసముద్రం/ఫిబ్రవరి 2/అక్షరం న్యూస్:** కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామంలోని ప్రభుత్వోన్నత పాఠశాలను శుక్రవారం నాడు మహబూబాబాద్ డీఈవో పి.రామారావు సందర్శించారు.ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.. వార్షిక పరీక్షల సమయంలో విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ఉండడం ఎంతో ముఖ్యమన్నారు.ప్రతిక్షణం సమయాన్ని సద్వినియోగం చేసుకుని చదవాలని పేర్కొన్నారు. తల్లిదండ్రుల గొప్పదనాన్ని వివరిస్తూ వారి ఆశయాలను నెరవేర్చి జీవితంలో ఎదగాలని హితవు పలికారు.దీంతోపాటుగా,ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పరీక్షల్లో భయపడకుండా రాయాలన్నారు.తక్కువ గ్రేడ్ వచ్చిన విద్యార్థులు తమ గ్రేడును మెరుగుపరుచుకోవాలని సూచించారు.ప్రత్యేక తరగతుల నిర్వాణ గురించి ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం విజయ సుశీల,సదయ్య,ఆర్ రవీందర్,కోటేశ్వర్లు,ఆర్ ఏకాంబరం,ఏ సంపత్ రెడ్డి,ఎం కృష్ణమోహన్,ఎండి. మహబూబ్ అలీ,బి దూరేష్,కొప్పుల శంకర్ పాల్గొన్నారు...

## నేడు ఖమ్మంకు ఎంపీ నామ నాగేశ్వరరావు రాక..

- దిశ ఖమ్మం జిల్లా కమిటీ సమావేశంలో పాల్గొననున్న ఎంపీ నామ



**ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 2 (అక్షరంన్యూస్):** బి.ఆర్.ఎస్ లోక్ సభాపక్ష నాయకులు , ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శనివారం నుంచి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విస్తృతంగా పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొంటారని ఎంపీ క్యాంప్ కార్యాలయం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది.ఈ సందర్భంగా ఉదయం కొత్తగూడెం లో జరిగే బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొని, పార్లమెంట్ ఎన్నికలకు సన్నద్ధం చేస్తారు. కార్యకర్తలకు దిశా నిర్దేశం చేస్తారు.

**ఖమ్మం జిల్లా దిశ కమిటీ సమావేశానికి ఎంపీ నామ ..**

శనివారం జరిగే ఖమ్మం జిల్లా దిశ కమిటీ సమావేశంలో కమిటీ చైర్మన్ ఎంపీ నామ నాగేశ్వరరావు పాల్గొని, వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాలు అమలు తీరుపై శాఖల వారీగా సమీక్షిస్తారు. మధ్యాహ్నం 3 గంటలకు వివిపాలెం సమీపంలోని ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగే ఈ సమావేశానికి నామినేటెడ్ సభ్యులు, ఎంపీపీ లు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు ఆయా శాఖలకు సంబంధించిన సమగ్ర వివరాలతో సకాలంలో సమావేశానికి హాజరు కావాలని నామ నాగేశ్వరరావు కోరారు.

## రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా రహదారి భద్రతా ప్రతిజ్ఞ...!

- రహదారి భద్రత ప్రతీ ఒక్కరి బాధ్యత -వేములవాడ రూరల్ ఎస్ ఐ మారుతీ.



**రాజన్న సిరిసిల్ల/ వేములవాడ, ఫిబ్రవరి - 02 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండల పరిధిలో 35 వ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా జిల్లా ఎస్ పి అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు మర్రిపల్లి కస్తూరి భా బాలికల కళాశాల లో విద్యార్థినుల తో రహదారి భద్రతా ప్రతిజ్ఞ చేయించటం జరిగింది అని వేములవాడ రూరల్ ఎస్ ఐ మారుతీతెలిపారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మారుతీ మాట్లాడుతూ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా ప్రజలకు ముఖ్యం గా వాహన దారులకు ట్రాఫిక్ అవగాహన, రోడ్డు భద్రత కి సంబందించిన పలు విషయాల గురించి అవగాహన కల్పిస్తునాం అని,ప్రతీ పాఠశాల లో కమ్యూనిటీ ప్రోగ్రామ్ నిర్వహిస్తూ ట్రాఫిక్ నియమాల గురించి విద్యార్థుల కు అవగాహన కల్పిస్తున్నాం అని,ప్రతీ ద్వి చక్ర వాహన దారుడు విధిగా హెల్మెట్ ధరించాలి అని,మోటార్ వాహన దారులు సీట్ బెల్ట్ ధరించాలి అని, లైసెన్స్ లేకుండా వాహనం నడపకూడదు అని, ప్రతీ ఒక్క వాహనదారుడు తమ కోసం తమ కుటుంబం కోసం రహదారి భద్రత పాటిస్తూ సురక్షితం గా గమ్యం చేరుకోవాలి అని తెలిపారు.

# జిపి పైప్ లైన్ సొంతానికి వాడకం..!






- ప్రభుత్వ పైప్ లైన్ తన పొలంలోకి..
- ప్రశ్నిస్తే గ్రామ పంచాయతీ పైప్ లైన్ ధ్వంసం

**హనుమకొండ/భీమదేవరపల్లి/ఫిబ్రవరి 2 (అక్షరం న్యూస్):** నన్ను అడిగే ధైర్యం ఎవరికి లేదనే ధీమాతో ఆ బిఆర్ఎస్ నాయకుని అరాచకాలకు అంతే లేకుండా పోయింది. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్లనర్సింగపూర్ గ్రామానికి చెందిన గడల రాజయ్య అనే బిఆర్ఎస్ నాయకుడు గ్రామ పంచాయతీ మంచి నీటి పైప్ లైన్ తన సొంత పొలానికి మళ్లించడమే కాకుండా అడిగితే దౌర్జన్యం చేస్తున్నాడని గ్రామస్తులు ఆరోపించారు. రోడ్డు పక్కనే గ్రామ కంఠంలో బోరు వేసినప్పుడు పలువురు గ్రామస్తులు అడ్డుచెప్పిన పట్టించుకోలేదు. అతని బోరు పక్కనే ఉన్న ప్రభుత్వ బోరుబావి నుండి గ్రామ అవసరాలకు నీళ్ల ట్యాంక్ వెళ్లాల్సిన పైపులైన్ కత్తిరించి తన సొంత పొలానికి మళ్లించాడు. స్థానికులు ప్రశ్నిస్తే పంచాయతీ పైప్ లైన్ ధ్వంసం చేసిన పరిస్థితి తలెత్తింది. ప్రభుత్వ సొమ్మును అక్రమంగా వాడుకోవడమే కాకుండా ధ్వంసం చేసిన బిఆర్ఎస్ నాయకుడు రాజయ్య అరాచకాలు అడ్డుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. గ్రామంలో ఉన్న గ్రామ పంచాయతీ ఆస్తులు కాపాడాలని గతంలో తీర్మాణం చేయగా దానిపై పట్టింపు కరువైందని వాపోతున్నారు. గత ఎమ్మెల్యేకు కుడి భుజంగా ఉన్న గడల రాజయ్య అబాది భూమిలో బోరు వేయడమే కాకుండా గ్రామానికి చెందిన పైప్ లైన్ తన సొంత పొలంలోకి మళ్ళించాడని గ్రామస్తుడు సంగ ఐలయ్య ఆరోపించారు. అడిగితే నువ్వేవరు, నీకేం అవసరమని దాబాయిస్తున్నాడని తెలిపారు. నాయకుడని చెప్పుకుని ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్న వారిపై అధికారులు క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై గ్రామ పంచాయతీ కార్యదర్శి ని వివరణ కోరగా తమ దృష్టికి వచ్చిందని, పైప్ లైన్ ను తొలగించి తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ప్రాజెక్టుల అప్పగింతతో తెలంగాణకు తీవ్ర నష్టం..

- తెలంగాణ హక్కులకు విఘాతం కలిగితే సహించేది లేదు..
- ప్రాజెక్టుల అప్పగింతను అడ్డుకుంటాం..
- కేంద్రం పునరాలోచించాలి...
- ప్రాజెక్టులపై పార్లమెంట్ లో లేవనెత్తుతాం..
- తెలంగాణ ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ... కేంద్ర జలశక్తి మంత్రి షెకావత్‌ను బీఆర్ఎస్ పార్లమెంటరీ నేతకే కేశవరావు, లోక్ సభా పక్ష నేత నామ నాగేశ్వరరావు నేతృత్వంలో కలిసి లేఖ అందజేసిన బీఆర్ ఎస్ పార్టీ ఎంపీల బృందం..



**ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 2 (అక్షరంన్యూస్):** న్యూఢిల్లీ, కృష్ణా నదిపై ఉన్న రెండు కీలక ప్రాజెక్టులు శ్రీశైలం, నాగార్జునసాగర్ లను కాంగ్రెస్ ప్రభుత్వం కేఆర్ఎంబీకి అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ ఎంపీలు శుక్రవారం తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. శుక్రవారం ఢిల్లీలో కేంద్ర జలశక్తిశాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ ను పార్టీ పార్లమెంటరీ నేత కే. కేశవరావు, లోక్ సభా పక్ష నేత నామ నాగేశ్వరరావు నేతృత్వంలో ఎంపీల బృందం కలిసింది. ఈ సందర్భంగా తమకున్న అభ్యంతరాలను తెలియజేస్తూ కేంద్ర మంత్రి కి లేఖను అందజేశారు. తెలంగాణా లోని ప్రాజెక్టులను కేఆర్ఎంబీ కి అప్పగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో తెలంగాణ ప్రజల హక్కులకు , తెలంగాణా రాష్ట్రానికి తీవ్ర నష్టం జరుగుతుందని, రాష్ట్ర రైతాంగానికి కూడా తీవ్ర నష్టం జరుగుతుందని తెలిపారు.ఈ విషయమై పార్లమెంట్ లో చర్చకు లెవనెత్తుతామని చెప్పారు. వెంటనే దీనిని ఉపసంహరించుకోవాలని కేంద్ర మంత్రి ని కోరారు. కృష్ణా ట్రైబ్యునల్లో విచారణ పూర్తయ్యేవరకు ఇరు రాష్ట్రాలకు 50:50 పద్ధతిలో నీటి కేటాయింపులు ఉండేలా చూడాలని షెకావత్ ను కోరినట్లు ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు మీడియాకు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేందుకు పెద్ద ఎత్తున పోరాడుతామని చెప్పారు. జనవరి 27న కేంద్ర జలశక్తి శాఖ ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో తెలంగాణా ప్రాజక్టులను కృష్ణా వాటర్ మేనేజ్మెంట్ బోర్డు కు అప్పగించాలని తీసుకున్న నిర్ణయం తెలంగాణ ప్రజలకు అమోదయోగ్యం కాదని నామ పేర్కొన్నారు. కొన్ని న్యాయబద్ద హక్కులు కోసం పట్టుబడుతున్న తెలంగాణా ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ నిర్ణయం తెలంగాణా ప్రజల అభిప్రాయాలకు విరుద్ధంగా ఉందని అన్నారు. ప్రాజెక్టులను కేఆర్ఎంబీ కి అప్పగించడానికి ఆపరేషనల్ ప్రోటోకాల్ ఖరారు చేయాలని, నీటి వాటాలు తేల్చాలని ఇప్పటికే తెలంగాణ కేంద్రానికి లేఖ రాసిందని గుర్తు చేశారు.విద్యుత్ ప్రాజక్టులను భౌగోళిక పద్ధతులు ద్వారా నియంత్రించాలని తెలంగాణా పట్టుబట్టిందని చెప్పారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు 264 టీఎంసీలు నీటిని సరఫరా చేసేందుకు శ్రీశైలం ప్రాజెక్టు మంజూరు చేయడం జరిగిందని, ట్రిబ్యునల్ అవార్డు ప్రకారం 830 అడుగులని పేర్కొన్నారు. దీని నుంచి సీడబ్యూసీ ఆమోదించిన 34 టీఎంసీ మాత్రమే బయటి బేసిన్ కు మళ్లింపులకు పరిమితమై ఉండేలా కట్టడి చేయాలని కేంద్ర మంత్రి కి ఇచ్చిన లేఖలో పేర్కొన్నట్లు నామ చెప్పారు. తాగునీటికి వినియోగిస్తున్న జలాలను 20 శాతంగానే పరిగణలోకి తీసుకోవాలని అన్నారు.క్యారీ ఓవర్ స్టొరేజీ కి అవకాశం ఇవ్వాలని, తెలంగాణా కు కేటాయించిన నీటిని అదే సంవత్సరం కాకుండా తదుపరి సంవత్సరం లో వాడుకునే అవకాశం ఉండాలని కేంద్ర మంత్రి ని కోరినట్లు తెలిపారు. సీడబ్యూసీ అనుమతి లేని పక్షంలో బయటి బేసిన్ కు జలాలు తరలించే ప్రాజెక్టులకు ఎట్టి పరిస్థితుల్లోను అనుమతులు ఇవ్వకూడదని కేంద్ర మంత్రి ని కోరినట్లు చెప్పారు. తెలంగాణ షరతులన్నింటికి ఒప్పుకుంటేనే , ఆపరేషన్ ప్రోటోకాల్ పూర్తి అయితేనే ప్రాజెక్టులను అప్పగించాలని తెలంగాణా భావిస్తుందని బోర్డు సమావేశంలో స్పష్టం చేయడం జరిగిందని తెలిపారు. ఎన్ఎస్పీ డ్యామ్ పై సీఆర్పీఎఫ్ బలగాలు అవసరం లేదని కేంద్ర మంత్రి కి అందజేసిన లేఖలో పేర్కొన్నట్లు నామ వివరించారు. ఏపీఆర్ ఏ సెక్షన్ 87 ప్రకారం జల వివాదాల ట్రిబ్యునల్ ఇచ్చిన అవార్డులకు సంబంధించి భారత ప్రభుత్వం నోటిఫై చేసిన ప్రాజెక్టులపై కే ఆర్ ఎంబీ అధికార పరిధిని కలిగి ఉంటుందని, ఇంకా తెలుగు రాష్ట్రాల మధ్య వాటాల విభజన జరగలేదని , షరతులకు లోబడి ప్రాజెక్టులను అప్పగించాలని తెలంగాణా భావిస్తుందని అన్నారు. తాము లేవనెత్తిన అంశాలను తీవ్రంగా పరిగణలోకి తీసుకుని, ఆలోచించాలని కేంద్ర మంత్రి కి స్పష్టం చేశామని కేశవరావు, నామ నాగేశ్వరరావు తెలిపారు.కేంద్ర మంత్రి ని కలిసిన బీఆర్ ఎస్ పార్టీ బృందంలో పార్టీ ఎంపీ లు జి. రంజిత్ రెడ్డి, బి. వెంకటేష్ నేత, బీ. లింగయ్య యాదవ్, ఆర్. సురేష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# పీఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సాహిస్తున్నాం...





- ఇప్పటికే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వాలీబాల్, క్రికెట్ కిట్లను అందించాం..
- పీఎస్ఆర్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో తుంబూరు దయాకర్ రెడ్డి

**ఖమ్మం/తల్లాడ ఫిబ్రవరి 2 (అక్షరంన్యూస్):** ఖమ్మం రూరల్ :గ్రామీణ క్రీడాకారుల్లోని ప్రతిభ వెలికితీసేందుకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా క్రీడాకారులను ప్రోత్సాహించడం జరుగుతుందని, ఇప్పటికే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లోని గ్రామీణ క్రీడాకారులకు వాలీబాల్, క్రికెట్ కిట్లను అందించడం జరిగిందని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని కరుణగిరిలో పీఎస్ఆర్ యూత్ నాయకుడు ఏనుగు మహేష్ ఆధ్వర్యంలో పీఎస్ఆర్ క్రికెట్ టోర్నమెంట్ పేరిట పాలేరు నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను దయాకర్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ క్రీడాలపై మక్కువ, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మీద అభిమానంతో క్రీడలను ప్రోత్సాహించాలనే సద్దుదేశ్యంతో పోటీలకు శ్రీకారం చుట్టిన ఏనుగు మహేష్ ను ప్రత్యేకంగా అభినందించారు.

పీఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా భవిష్యత్తులోనూ క్రీడాకారులకు మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. మంత్రి పొంగులేటి కూడా తనవంతు క్రీడాకారులకు సహాయ సహకారాలను అందిస్తారని తెలిపారు. పోటీలో పాల్గొన్న క్రీడాకారులందరూ క్రీడాస్ఫూర్తి చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీ వై ఎస్ ఓ తుంబూరు సునీల్ రెడ్డి, ప్రముఖ చిన్నపిల్లల వైద్యులు కూరపాటి ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్టు కలువల శ్రీనివాస్‌కు విశిష్ట ప్రతిభ అవార్డు

- 4న జరిగే సెమినార్లో అవార్డు ప్రధానంతో సత్కారం

**మంచిర్యాలబ్యూరో/రామకృష్ణాపూర్,ఫిబ్రవరి2,(అక్షరం):** సమాజ శ్రేయస్సుతోపాటు స్నేహంగా అందరి మంచి కోరుతూ గత 25 సంవత్సరాలుగా జర్నలిస్టు వృత్తిలో అందరి మన్నలను పొందుతూ విశేషమైన సేవలందిస్తున్న సీనియర్ జర్నలిస్టు క్యాతనపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కలువల శ్రీనివాస్ విశిష్ట ప్రతిభ అవార్డుకు ఎంపికైనట్లు శుక్రవారం జూనియర్ చాంబర్ ఆఫ్ ఇంటర్నేషనల్( జె సి ఐ) సంస్థ చాప్టర్ జిల్లా అధ్యక్షులు ఆరుముళ్ళ రాజు తెలిపారు.1996లో జర్నలిస్టు వృత్తి లో నిస్వార్థంగా అడుగుపెట్టిన కలువల శ్రీనివాస్ సీనియర్ జర్నలిస్టు తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కూడా ఆయన కలం ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లేలా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పార్లమెంటులో బిల్లు పెట్టాలని ఏడతెరిపి లేకుండా వార్త కథనాలు ఎప్పటికప్పటికీ సమాచారంను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లిన రోజులు అనేకంగా ఉన్నాయని గుర్తు చేశారు.అంతేకాకుండా ఆయన క్యాతనపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా కొనసాగుతున్నట్లు తెలిపారు.అలాగే జర్నలిస్టు వృత్తిలో చాలామంది జర్నలిస్టులకు తోడునీడగా ఉండి ఒక మార్గం చూపించి ఆదర్శంగా నిలిచినట్లు పేర్కొన్నారు.అదేవిధంగా జర్నలిస్టు వృత్తి సేవలతో పాటు శ్రీనివాస్ చేస్తున్న గొప్ప సాంఘిక సేవలను కూడా గౌరవంగా తాము గుర్తించి అవార్డుకు ఎంపిక చేసినట్లు ప్రకటించారు.ఈనెల 4న మంచిర్యాల జిల్లా కేంద్రంలో జరిగే సెమినార్లో కలువల శ్రీనివాస్ కు అవార్డును బహుమతిగా ప్రధానం చేయడంతో పాటు సన్మానించడం జరుగుతుందని తెలిపారు.అదేవిధంగా ఇంకా గత సంవత్సరంలో అనేక రంగాలలో గొప్ప గొప్ప సేవలు అందించిన ఇంకా చాలామంది సాంఘిక సేవకులను వివిధ డిపార్ట్మెంటులో పనిచేస్తున్న ఉద్యోగులను సంబంధిత అవార్డులకు ఎంపిక చేసినట్లు ఆయన వివరించారు.అయితే వాళ్ల యొక్క ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్నా పెద్ద ఎత్తున సెమినార్ కు ముఖ్యఅతిథిగా మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల సాగర్ రావు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు తెలిపారు.అలాగే అతిథులుగా పుర ప్రముఖులు కూడా పాల్గొంటున్నట్లు తెలిపారు దాంతో వాళ్ళ చేతుల మీదుగా అవార్డులను ప్రధానం చేస్తామని స్పష్టం చేశారు.కాగా ప్రతి ఏడాది మాదిరిగానే ఈ దఫా కూడా నూతన సంవత్సరంలో నిర్వహించబోయే సెమినార్ ప్రోగ్రాం కార్యక్రమానికి అందరు కూడా సకాలంలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో జెసిఐ మంచిర్యాల అధ్యక్షులు వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

